R.No.M 3152.
LICENCE NO. 4.

Estd. 1930

జమీన్ రైతు

ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు: నెల్లూరు గోపాలకృష్ణారెడ్డి, ఎం. ఏ. యల్ యల్. బి., ఎఫ్. ఆర్. ఇ. ఎస్.

సంపుటం 18 సంచిక 23 | శుక్రవారం - 6-6-47 - నెల్లూరు. | వెల 0-2-0

ఇక గవర్నర్లపాలనకు స్వస్తి

ఆగస్టు 15 వ తేదినాటికి ఇప్పటి గవర్నరులందరు తమ పదవులనుంచి తప్పుకొనను న్నారని నమ్మకంగా తెలుస్తున్నది.

ఇండియాకు అధినివేశ ప్రతిపత్తినిచ్చి, ఆ మేరకు దానికి రాజ్యాధికారాన్ని వెంటనే అప్పగించనున్నామని లార్డ్ మౌంట్‌బాటెన్ సూచించివున్నాడు. ఈ సూచనను అమలుజర పడానికి 1935 నాటి ఇండియా చట్టాన్ని వెంటనే సవరించవలసి వుంటుంది.

ఇండియాలో ఏర్పడే రెండు అధినివేశ రాజ్యాలకు అధికారం అప్పగించడంతో బ్రిటిష్ రాజుకు గల "ఇండియా చక్రవర్తి" అనే బిరుదు దానంతట అదే రద్దు కాగలదట

"ఆహారవిషయమున రాజకీయప్రసక్తి వుండరాదు."

బొంబాయిలో వీరేశలింగంగారి వర్ధంతి.

స్థానిక ఆంధ్రయువజన సంఘం భారతప్రజానాట్యమండలి తెలుగుశాఖవారు, బొంబాయిలో మే 27 వ తేదీని రాఘుబహదూర్ కందుకూరి వీరేశలింగంగారి వర్ధంతి చాలా వైభవంగా జరిపారు. ఈ వర్ధంతికి 500 మందికి పైగా ఆంధ్రులు విచ్చేశారు. బొంబాయి ఆంధ్ర యువజనసంఘం తరఫున, ప్రధానకార్యదర్శి శ్రీ మారిరెడ్డి ఉమాపతిరావుగారు, భారతప్రజానాట్యమండలి తెలుగుశాఖ తరఫున కార్యదర్శి శ్రీ ఆర్. మునిలాలుసింగుగారు శ్రీ కందుకూరి వీరేశలింగంగారి చిత్రపటానికి పూలమాలలు వేశారు.

ఈసమావేశ సందర్భమునుగురించి బొంబాయి ఆంధ్రయువజనసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మారిరెడ్డి ఉమాపతిగారుమాట్లాడుచు, శ్రీ వీరేశలింగంగారి వర్ధంతి బొంబాయిలో 25 సంవత్సరముల క్రితంవరకూ బొంబాయి ఆంధ్రాక్లబ్బువారు చేశారని తర్వాత యిదే ప్రథమమని తెలియజేశారు.

అధ్యక్షులు శ్రీ నల్లాన్‌చక్రవర్తుల నరసింహాచార్యులుగారు. రా. బ. కందుకూరి వీరేశలింగం పంతులుగారి జీవిత చరిత్రను, వారి సంస్కరణలను గురించి చక్కగా ఉపన్యసించారు, తర్వాత బొంబాయి ఆంధ్రయువజనసంఘ వాల్మీకిశాఖ తరఫున శ్రీ గోపాలాచార్యులుగారు, భారతప్రజానాట్యమండలి తెలుగుశాఖ తరఫున శ్రీ శర్మగారు శ్రీ వీరేశలింగంగారి గొప్పతనాన్నిగూర్చి క్లుప్తంగా చెప్పారు.

భారతప్రజా నాట్యమండలి తెలుగుశాఖవారు, శ్రీ వీరేశలింగంగారిమీదను తెలుగుజాన్నత్యముమీదను పాటలుపాడి సభికులను ఆనందింపచేశారు. తర్వాత బొంబాయి ఆంధ్రయువజన వాల్మీకిశాఖవారు శ్రీ వీరేశలింగంగారిచే రచింపబడిన "వినోదతరంగిణి" అను ప్రహసనమును ప్రదర్శించి చాలమెప్పుబడిశారు.

చి. సౌ. వాడపల్లి లలిత, వాడపల్లి లీల, చి. లాలా వెంకటేశ్వర్లుగారలు ప్రార్థన గీతాలను పాడిరి. ఈసమావేశమును విజయవంతంచేయుటాకి తోడ్పడినవారినందరిని బొంబాయి ఆంధ్ర యువజనసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. ఆపారావుగారు పదియు సంఘముల తరఫున అభివందనాలర్పించారు.

—మా ప్రత్యేక విలేఖరి.

శ్రీ కస్తూరిదేవి విద్యాలయం

—(o)—

19-6-47 గురువారం తెరువబడును.

పై విద్యాలయం 19 తేది తెరువబడును

హాస్టలుగూడ 19 తేదినే తెరువబడును. హాస్టలులోచేరగోరు విద్యార్థినులు జూన్ 16 తేదిలోపల కార్యదర్శిగారి పేర దరఖాస్తులు పంపుకోవలెను. ఈ సంవత్సరం హాస్టలులో 60, 60 మందికిమాత్రమే అవకాశముండును. కావున ముందుగానే తెలుపవలెను.

కొత్తగాచేరు విద్యార్థినుల ప్రవేశతేది, మోటారు వాన్ ఏర్పాట్లు మున్నగు వివరములు వచ్చేవారం తెలుపబడును.

లండన్‌లో ఆచార్యరంగాజీ వాణి



"భారతదేశము ఆర్థికముగా ఏకఖండముగా నుండును, ముస్లిమ్ లీగువారు కోరుచున్నట్లు అది విభజింపబడదు" అని ఆచార్య రంగాగారు 31 తేది లండనులో పత్రికా ప్రతినిధులసభలో ప్రసంగించుచు చెప్పిరి.

హేగ్‌లో వ్యవసాయ ఉత్పత్తిదార్ల అంతర్జాతీయ సమితి సభలో పాల్గొని ఆచార్యరంగాగారు యిటీవల లండను చేరిరి. భారతదేశ ఆహారసమస్య విషమముగా నుండుటచేత ఆర్థికముగా భారతదేశము ఏకముగానుండు టత్యవసరమని, అట్లు ఏకముగా నుండునని తాను విశ్వసించుచున్నానని ఆచార్యుడు చెప్పుచు యిట్లనెను. "రంగుమత విచక్షణలేకుండా ప్రపంచమునందలి అన్ని జాతులవారికి ఆహారము లభ్యమగునట్లు చేయవలసి యున్నది. ఆహారవిషయమున రాజకీయ ప్రసక్తి యుండరాదు. ఈనాడు జర్మనీ ఆర్థికముగా ఏకమైయున్నయెడల అనేక లక్షల పౌండ్ల ఆహారపదార్థములను మిగల్చి వేయగల్గెడిది. ఐరోపా ఆర్థికముగాఏకముగావుండగలిగినయెడల ప్రపంచములో నేర్పడియున్న ఆహార కొరత సులభముగాపరిష్కారముకాగలిగెడిది. ఆర్థిక విషయములలో వివిధ జాతులవారికి ఐక్యము లేక పోవుటచేత ఇటీవల లండన్‌లో జరిగిన ప్రపంచ గోధుమ సభ విఫలమైనది. గోధుమ యెంత ముఖ్యమో బియ్యముగూడ అంత ముఖ్యమే అయ్యుండ గోధుమవిషయమై తెనరా పట్టుబడెను. ప్రపంచములో బియ్యపు ఉత్పత్తి గోధుమ ఉత్పత్తికంటె యెక్కువగానున్నది. గోధుమలను తినువారికంటె బియ్యము తినువారి సంఖ్య యెక్కువగానున్నది హేగ్‌లో జరిగిన సభ ఈ విషయమును తెనదాకు చర్చతెప్పగలిగెనని చెప్పుటకు సంతసించుచున్నాను. వ్యవసాయ ఉత్పత్తిదార్ల అంతర్జాతీయ సమితిలో కర్షకులకు ప్రాతినిధ్యముండెను. ధరల స్థిరత్వముగూర్చి, ప్రపంచ ఆహారోత్పత్తి, ప్రపంచ ప్రజలందరికి సమముగా పంచుటనుగూర్చి సభవారు చర్చించిరి.

"ప్రపంచమంతటను కర్షకుల జీవితప్రమాణము యిప్పటికంటె హెచ్చుగానుండవలసిన అవశ్యకతను సభవారు కర్షక సంస్థలకును, వివిధదేశ ప్రభుత్వములకును మనముచెక్కినట్లుతెలిపిరి. కర్షకుల పౌరబాధ్యతలను, ఆర్థిక బాధ్యతలనుగూడా తెలుపవలెనని సభవారు నిర్ణయించిరి. వ్యవసాయ కూలీలకును రయితులకును యిప్పటికంటె యెక్కువ సమరసభావముండవలెను. ఇట్టి సమరసభావము భారతదేశములో యెక్కువ ముఖ్యము. ఎందువల్ల ననగా, భారతదేశములో వ్యవసాయ కూలీలు బహుస్వల్పకూలికై చాలా కష్టపడుచున్నారు. డచ్చి, డేనిష్ కర్షకులనుండియు, ప్రభుత్వసహాయముతోను ఐచ్ఛికముగాను వారు నిర్వహించుచున్న సంస్థల నుండియు భారత కర్షకులు నేర్చుకొనవలసిన దెంతేనికలదు. ఆ దేశములలో వ్యవసాయ పద్ధతుల యందు చాలా అభివృద్ధి కానవచ్చును. ఆదేశములందలి పొలములను యంత్రములతో సాగుచేయుచున్నారు. ఖర్చులు తగ్గించుటకు అందరు కలిసి పనిచేయుచున్నారు. చిన్నచిన్న ఖండములను ఏకముచేయుటకు రయితులు అనుకూలముగానున్నారు వ్యవసాయ విద్య నేర్పుటకు ప్రాథమిక, మధ్యమ, ఉన్నతపాఠశాలలుకలవు. ఈ పాఠశాల విద్యాయోగ్యతాపత్రములు విద్యార్థులకును, వారి తల్లిదండ్రులకును గర్వకారణమగుచున్నవి" అని రంగాగారు చెప్పిరి.

శ్రీ రంగాగారు ప్యారిస్‌లో జరిగే నాయకుల సమావేశమునకు హాజరై యీ నెల మధ్యలో ఢిల్లీ చేరుకుంటారట.

రివిన్యూమంత్రి కళా వెంకట్రావుగారి నెల్లూరుప్రోగ్రాం.

సా॥ 6-0 లకు నెల్లూరు (రహదారిబంగళాలో)

7-6-47

ఉ॥ 7-0 లకు నెల్లూరు

ఉ॥ 7-30 లకు పేయాదులో కాఫీ

ఉ॥ 8-0 లకు పాపిరెడ్డిపాళెం— ఆజాద్ హింద్ ఫౌజు సేవాదళ శిక్షణ శిబిర ప్రారంభోత్సవం.

(మధ్యాహ్నం భోజనం)

సా॥ 3-0 లకు తోటపల్లిగూడూరులో టీ.

సా॥ 4-30 లకు నెల్లూరు.

సా॥ 4-30 to 6-0 నెల్లూరులో యింటర్వ్యూస్.

సా॥ 6-30 లకు జమీన్‌రైతులో టీ.

సా॥ 7-0 బహిరంగసభ.

కృష్ణా సంగమేశ్వరము ప్రాజెక్టు

సంగమేశ్వరంనుండి నల్లమలకొండలకు పశ్చిమమునగల కుందు యేటిగుండా కృష్ణనీటిని, 1926 నాటి యిరిగేషన్ కమిటీవారి స్కీముప్రకారము, పెన్నానదిలో కలిపిన యెడల కర్నూలు, నెల్లూరు, కడప జిల్లాల భూములకు కొద్దిగా మాత్రమే కృష్ణనీరు పారుదలయగును యింకా చిత్తూరు, ఉత్తర ఆర్కాటు, దక్షిణ ఆర్కాటు జిల్లాలలోను మదరాసు పూండిరిజర్వాయరుకుకూడ నీరుపారుదలకావచ్చును. కాని కర్నూలు, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో కర్నూలు జిల్లాలో కంభం, మార్కాపురం తాలూకా భాగములకును, నెల్లూరుజిల్లాలో కనిగిరి, కందుకూరు, దర్శి, పొదిలె వగైరా భాగములకును, గుంటూరుజిల్లాలో యేకొంత భాగమునకుకూడా నీరు పారుదలచేయుటకు యవకాశములేదు.

గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల భాగములకు నీరుపారుదలచేయుటకు సంగమేశ్వరం ప్రదేశమునుండి నల్లమల కొండలమధ్యగా తూర్పు వైపునకు కాలువ త్రవ్వవలసియేయున్నది. చిరకాలమునుండి ప్రజలు తలచుచున్నట్లు సంగమేశ్వరంనుండి, నల్లమలకొండల మధ్యగా చిన్నమంతనాల యను ప్రదేశమునకు సామాన్యముగా నదవంక పెద్ద దోరణాలవైపు తిగలేటి లోనికిని. రెండవవంక కంభంచెరువు వైపున గుండ్లకమ్మ. ముని మొదలగు నదులలోనికిని కాలువద్వారా నీరు పారించవలయును. యీవిధముగా తూర్పు సముద్ర తీరమువరకును, గుంటూరుజిల్లాలో పూర్తిగాను నీరుపారుదలచేయుచు గుంటూరునకు త్రాగునీటి వసతి కూడగలుగగలదని వూహింపబడుచున్నది.

ఇప్పటివరకు ప్రభుత్వమువారి ఆలోచనలోనున్న సంగమేశ్వరం, సోమేశ్వరం స్కీములవలన పై గుంటూరు, నెల్లూరు కర్నూలు భాగములకు యేమాత్రముపకరింపదు. ప్రాంతీయ కాననసభ్యులు స్కీమును పరిశీలన చేయించుటకును పై ప్రాంతములకు కూడ వుపకరించునటుల ప్రాజెక్టుపని చేయబడునట్లును జాగ్రతపడవలసియున్నారు. కాని నదిదాపుగవున్న పై ప్రదేశములకు వుపకరించునది లేనిచో యెరుగక సంతోషపడుట నిరుపయోగము.

మా. వెం. కృష్ణమూర్తి.

నేతాజీ ఆమ్లా హేరాయిల్

శీతల పరిమళమును కలిగివుండును.
వనమూలికలచే తయారు కాబడినదని గ్యారంటీ యివ్వబడినది
శిరోజములను వృద్ధిచేసే నల్లపరచుటలో సాటిలేనిది.
రెండవమారు వాడుటకు మిమ్ములను నిర్బంధించి నా నష్ట మే నా
పోస్టేజి ప్రత్యేకము: ★ వెల శీసా 1కి 1-8-0
శ్రీ కృష్ణా సోపువర్క్సు (రిజిష్టర్డు) బెజవాడ.

కామినియా నూనె (రిజిష్టర్డు)



శిరోజములకు మెదడుకు అద్భుత మైన శాస్త్రోక్తమగు తలనూనె.

♣

వెంట్రుకల రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ దేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

శాస్త్రీయమైన భృంగామలకతైలం



కల్పాశ్రమము :: నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 16, పుగళియపిళ్లెవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందుల షాపులలోను దొరకును.

ఆంధ్ర దంత వైద్యాలయము - ట్రంకురోడ్డు, నెల్లూరు.

బంగారు దంతము పండ్లు కట్టబడును. దంతచికిత్స చేయబడును.



పండ్లనుండి, చీము, నెత్తురు చెడ్డవాసన వెలువడునటులైన చికిత్సచేయబడును. పిప్పిపండ్లను లాగివేయక, బాధ నివారణచేసి మందులచే నింపబడును.

సలహాయిచ్చుకాలం:— ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు.

డాక్టర్ కె. మోహనరావు, దంతవైద్యులు.

కుష్టు ★ బొల్లి

వగయిరా మేహమర్మలు, పెగ, సవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.

కె. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు).

గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా. (వయా) తణుకు.

సుధాచంద్రిక.

"అన్ని శగంలు అద్భుతముగ తగ్గించును"

అన్నిచోట్ల దొరకును

క్షీరసముద్రం ఫార్మసీ.

దానవాయపేట :: రాజమండ్రి.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

దివాకర స్టోర్సు

ట్రంకురోడ్డు. : : నెల్లూరు.

లోకాభిరామాయణం

— ముంచి జగన్నాథం

వంగదేశ విభజన కావాలా? వద్దా?

బెంగాల్ విభజన కావలెనా? అక్కరలేదా? రాష్ట్రవిభజన దేశవిభజనకు దారితీయగలదు గనక అది వద్దు, ఇదివద్దు అని తర్కించుచున్నారు కొందరు. దేశాన్ని విభజించినా, బంగాళం విభజించవద్దని వరార్థసాధకులు కొందరు. ఇంకా వివరీతంగా కొందరు వాదనచేస్తూవున్నారు. ఇంతలో మౌంట్ బాటెన్ 'క్విట్ ఇండియా' దూత తిరిగి రానేవచ్చారు. బంగాళం ఆయనతో ఏమంటుంది?

మే 10 న శరత్‌బాబును ఆహ్వానించి, మే 17, 18 తేదీలలో ఉత్తరబంగాళపు జిల్లావానులంతా జల్పగురీ నగరంలో సభచేసి బంగాళాన్ని చీల్చి, జాతీయ బంగాళాన్ని అఖిలభారత ప్రభుత్వంలో కల్పవలెనంటని తీర్మానించారు. సభకు శరత్‌బాబు వెళ్లలేదుగాని సభ జయప్రదమగుగాక అని ఆశీస్సులు పంపినారు. భావి బంగాళాన్నిగూర్చిన అతిముఖ్యమైన చర్యలలో తాను పాల్గొంటున్నందువల్ల సభకు రాలేనని శరత్‌బాబు వ్రాసినారు.

స్వతంత్రబాంగ్లా జిందాబాద్:

స్వతంత్రబాంగ్లా జిందాబాద్‌లో సంయుక్త నియోజకవర్గాలు, ఎన్నికలలో తమ సంఘానికి చెందిన వారివోట్లు ఎవరికి అధికంగావస్తే వారు ఎన్నికలయినట్లు ప్రకటించడం, శాసనసభ్యుని మాదింట రెండువంతులు స్థిరపరచినప్రకారం అఖిలభారతంతో ఇతర రాజ్యాలతో సంబంధాలు కల్పించుకోవడం మొదలైన నవరణలు అంగీకారమైతే, స్వతంత్రబాంగ్లా రాజ్యానికి శరత్‌బాబు అంగీకరించవచ్చునవే అంటున్నారు. ఆయనకు సుహ్రావర్దీకి సంభాషణలు నడుస్తున్నవి. గాంధీజీ ఆయనకు మూతవేసిన కవరు పంపినారట కూడా. అది చింపి చదువుకుంటే 'వెర్రివాడా! స్వతంత్ర బాంగ్లా బాగానై! పూరుకో!' అని వుందా?

స్వతంత్రబాంగ్లా జిందాబాద్ అయితే దామోదర్ ప్రాజెక్టు (రామపాదసాగరం వంటిది) కు బీహార్ అంగీకారం, కేంద్రప్రభుత్వ సహాయం అంతర్థానం నిశ్చయంగా కాగలవని మే 25 న్యూఢిల్లీవార్త.

కొందరు ధూర్త బాంగ్లా మానవులు 'స్వతంత్ర బాంగ్లాకు' 'సోషలిజం' కల్పినారు. 'సోషలిస్టు స్వతంత్రబాంగ్లా జిందాబాద్' అన్నారు. ఇది బాగానే వుంది అని శరత్‌బాబు యిక బంగాళావాదాన్ని పునర్విచారించినట్లున్నారు.

సోషలిస్టు శివనాథబెనర్జీ యం. యల్. ఏ లెక్క ప్రకారం స్వతంత్రబాంగ్లాలో నగం చర్చిల్‌కంపెనీకి నగం సుహ్రావర్దీకంపెనీకి విభాగం అవుతుంది.

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులైన డాక్టర్ ప్రఫుల్ల ఘోష్‌బాబును అడిగారు. 'ఏమయ్యా, పంజాబ్ రాష్ట్రాన్ని స్వతంత్రంచేసే కాంగ్రెస్‌వీరులు, ఏక బంగాళానికి ఒప్పుకోరేమి?'

ఆయన సమాధానం: "పరిహద్దున ఏ ళా సు లు అత్యధికసంఖ్యగల మెజారిటీ. బంగాళంలో హిందూ ముస్లింజనాభా తారతమ్యం కొద్దిపాటిది. ముస్లిం మెజారిటీ స్వల్పం. తూర్పుబంగాళం హిందువులు పశ్చిమబంగాళం హిందువులతో కలిసివచ్చి, విడిపోయి, అఖిలభారత రాష్ట్రంలో చేరకపోతే, స సాధించు చాలాకాలంవరకు అల్లకల్లోలం చేస్తుంది."

బంగాళం జాతీయభాగ విభజన:

కలకత్తా మేయరుగాపుండిన ఆనందిలాల్ అధ్యక్షతన హిందూ, బౌద్ధ, ఆర్య, సిక్, జైన తదితర పక్షముల ప్రతినిధులుహాజరైన బ్రహ్మాండమైన కలకత్తా పౌరసభలో మే 25 తేదిన ఆదివారం ఆర్య సమాజ భవనంలో బంగాళం జాతీయభాగం విడిపోయి, అఖిలభారత ప్రభుత్వంలో కలియవలెనని తీర్మానించారు. ఫార్వర్డ్‌బ్లాక్ కిష్టులు ఆదేవిధంగా తీర్మానించారు.

సాంఘిక విద్వేషం యింకా చల్లారలేదుగనుక, కొన్నాళ్లపాటు మళ్లీ శాంతిగలిగేవరకు మార్కెట్లు మూతవేయాలని అనుకున్నారుగాని, ఆ నిశ్చయాన్ని అమలుజరపలేదు.

దేశంలో మూడుస్థానాలా?

హిందూస్తాన్ - పాకిస్తాన్ అయింది. ఇక రాజస్తాన్. ఇందులో మళ్ళీ హిందూస్తాన్ పాకిస్తాన్ నానాశంగాలు. కొన్నిసంస్థానాలు పరిషత్తులో చేరినవి. ఇతర సంస్థానాలుగూడా చేరాలని నాయకుల ప్రార్థన.

కాశ్మీరానికి రాష్ట్రపతి సందేశం:

రాష్ట్రపతి కృపలానీ కాశ్మీరంవెళ్ళారు. 'కాశ్మీరం విడిచి రాజా వెళ్ళే' వివాదంతప్ప, భయపడకండి. కాశ్మీరసింహం అబ్దుల్లాపిడుదల అవుతారు. బాధ్యతాయుత ప్రభుత్వం లభించకావాలె, ప్రజలు కాంగ్రెస్ ఒకటే. కాశ్మీరాధిపతికూడా కేవలం కరకు సిపాయి కాడుగనక, న్యాయమైన ఆందోళనద్వారా కృషిచేయమని రాష్ట్రపతి కృపలానీ హెచ్చరించారు.

సంస్థానాలు ఇండియాప్రభుత్వంలో చేరాలి:

కాంగ్రెస్ — ప్రజలు ఒకటేగనక, అఖిలభారత ప్రభుత్వంలో చేరవలసిందని సంస్థానాధిపతులకు కాంగ్రెస్‌కార్యదర్శి హెచ్చరికచేశారు.

పంజాబ్, బెంగాల్, అస్సాం అంతా పాకిస్తానులో కలియడానికి కాంగ్రెసుఒప్పుకోదు. ఆ పద్ధతిమీద కాంగ్రెసు రీసు పరిష్కారం కదరదు.

సరిహద్దులో రీసుమంటలు:

ముస్లింలీగువారు సరిహద్దురాష్ట్రంలో రైళ్ల బ్రద్దలు కొడుతున్నారు. ఇంతవరకు చిరకార్యదీక్ష బ్రిటిష్‌ప్రభుత్వంపై చూపిస్తే బాగావుండేవి. బ్రిటిష్ గవర్నర్ లాలో చేరో. సాటిదేశస్థుల ప్రభుత్వంమీద ఈ దండయాత్ర హాస్యాస్పదం.

అక్బర్ హైదరీమాట:

అస్సాంలో ముస్లింలీగ్ ప్రేరేపణ అన్యాయంగా, అక్రమంగా ఇతరులభూములమీద, పేద సాద బీదలిక్కి వారి భూమిమీద చైరాయించేపద్ధతిని సహించనని గవర్నర్ సర్ అక్బర్ హైదరీ గట్టిగా చెప్పినారు.

ఇది విజయనగర ప్లాట్‌వారి సంగ్రహిత "హిందూస్తాన్ స్టాండర్డు" వరప్రసాదము.

నాగేటికర్రు దొరకడంలేదు మమ్మెట్లా సేద్యం చెయ్యమంటారు?

గత 4, 5 సంవత్సరాలుగా కర్రులు నల్లయిరగ్గినా పాతవాటిని అతుకేసుకుంటూ రైతులు సిగ్గించారు. యిప్పుడుబొత్తిగా కర్రులులేకుండాఏర్పడ్డది. బొత్తిగా నల్లయిలేదు. అడిగితే జవాబుచెప్పే నాథుడేలేడు. యీవిధంగా అయితే యీసంవత్సరం వ్యవసాయమే కుంటుపడుతుంది. కావున ప్రభుత్వంవారు కర్రులు వగైరా వ్యవసాయపనిముట్లను వెంటనే యిప్పించవలసిందిగా కోరుచున్నాను.

—గుజ్జలపూరి వెంకటసుబ్బారాయుడు.

ప్రభుత్వం వుప్పురేటుతగ్గించిందిగాని వర్తకులేమో విపరీతంగా గుంజుతున్నారు.

కంట్రోలు రేటుప్రకారం మణుగు 1కి 0-9-6 లెక్క

కట్ట 1 కి రూ	1—3—0 లు
ప్రస్తుతద్యూటీ	0—4—0
సెస్సు	0—0—3
కూలి, కిరాయివగైరాలు	0—2—6
కుల్లు రు	1—10—0 లు

అమ్మవలసివుండగా ప్రస్తుతం రూ 2—7—0 లు బజారులో అమ్ముతున్నారు. దీనిపై అధికార్లు చర్య తీసుకోవలెను.

డాక్టర్ వెంచల్స్

చర్మరంజన్

(రిజిష్టర్డు)

చర్మరోగములకు

చర్మరంజన్ డిపో నెల్లూరు

పల్లెటూళ్లు

ముదివర్తిపాళెం ఉప్పు

ముత్తుకూరునుండి ముదివర్తిపాళెం చేరేందుకు పెద్దవారికి 0.0.6 లాభంకావాలట! ధర ఎక్కువై పేదలక్కి బాధపడుతున్నారు. ప్రభుత్వం పన్నుభారం తొలగించిందికాని, యీకోపిడిని తొలగించకుంటే దానివుపయోగమేముంది? —రమణయ్య.

కనిగిరి మిడిల్‌స్కూలు

10 రూ॥ జీతంకట్టి పరీక్ష గానుపేరకుమే లేదు ఇంకా కావాల్సింటే అనంతుక్లర్కే అడిగి తెలుసుకోండి. యాంటేరి అందరికి ఒకటేగదా? పేదవిద్యార్థులైతేమాత్రం పరీక్షాపాయడు లేకుండా పరీక్షయ్యేదెట్లా? యిలాంటో విద్యాశాఖాధికార్లు విచారిస్తారా? —పేదవిద్యార్థి.

పిఠాపురంలో ధాన్యసేకరణ

ఆ అధికార్లు షాహుకార్లగారుల్లో మాల్లే ధాన్యం పోలికిపోకుండా, తిండికెత్తి పెట్టుకొన్న ఆపేదంపై దౌర్జన్యంచేస్తున్నారు. యీవిధంగానేనా వీరివి ప్రభుత్వం ధాన్యం సేకరించమనింది? యీ దౌర్జన్యాలు అరికట్టకపోతే పరిస్థితివిషమిస్తుంది. —వ. వి. పార్టీ

కొత్తపట్నం పోస్టుమాస్టరు

యీరోజువచ్చినటాఫులు మరురోజు సాయంత్రం బట్వాడాచేయిస్తారు. ముఖ్యమైన కవర్లను దింపుచున్నారు. పోస్టల్ యిన్స్పెక్టర్ వెంటనే తగినచర్య తీసుకోవలెను. —పురవాసి.

పోలవరంసభ

18 తేది రావ్వం సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగినసభలో అగ్నిప్రమాద బాధితులకు సహాయం చేయమని ప్రభుత్వాన్నికోరుతూ, రాత్రిపాఠశాలను ఏర్పరచుటకు తీర్మానించారు. —యు కాం. సెక్రటరి

చౌటుభీమవరం గ్రంథాలయం

28 తేది ఏకుపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన వార్షికోత్సవసభ జరిగింది. మాలెపాటి వెంకటసుబ్బానాయుడు అధ్యక్షుడుగా, గురునాథశర్మగారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. —మా. వెం. సు

ఆవులమంద వితంతువు

యిక్కడి ఒక వైశ్యవితంతువు ప్రసవించి శిశువును చంపగా, మునసబు బెదిరించి వెయ్యి రూపాయలు లంచంతీసుకొన్నాడని రిపోర్టుకాంకి తేను జరుగుతున్నది. అమునసబు శాశ్వతల్ల దర్శి పేటచ్చేటు చుట్టూ తిరగరమెందుకు? —అపూర్వవారే.

పొన్నలూరు బ్లాక్‌మార్కెట్

కందుకూరుతాలూకా ఆహారకమిటీ మెంబరు రహస్యంగా ధాన్యం హెచ్చుధరకు అమ్ముతుంటే అధికార్లు నట్టుకున్నారు.

కురిచేడు

కురిచేడులో కంపుమీదవున్న పటేయిన్స్పెక్టరు దానంపంతరం బాసీకేసులో లంచంతీసుకొన్నాడని డి. వై. ఎస్. పి. అనుమానించి డైరీమీద వ్రాశారటనే. చర్యతీసుకొనుటకు లంచగొండిచట్టంలో క్లాజు లేదేమో?

దర్శిడి॥ తాసిల్దారు

తాలూకా కమిటీచెప్పేది పెడచెవినబెట్టి చక్కెర సంపకంలేని మిగిలించేదాన్ని ఎక్కడికి పంపుతున్నారో మీరు చెప్పగలరా? —దొంగచక్కెర

• • •

నెల్లూరులోవుండె స్వంతయింటికి హేరాళంగా చక్కెరమూటలు. చేరవించెరు ఎవరో దర్శిఆఫీసరు పంపుతున్నాడటనే యాయన ఎవరండీ? యిది లంచం కాదంటారా? —దర్శివాసి.

కాళహస్తికాంగ్రెస్‌యువకునిమరణం

కాంగ్రెస్‌వాది, ప్రముఖ సంఘసేవకుడు బట్టం శెట్టి రామానుజులు ఆకస్మాత్తుగా 26 తేది మరణించారు. వారిఆత్మకు శాంతిని ప్రసాదించ భగవంతుని ప్రార్థిస్తున్నాము. —ధర్మారావు

కావలి

28 తేది జరిగిన హిందుస్థానీ ప్రేమాభిమానుల సమావేశంలో పట్టణమున హిందూస్థానీ ప్రచారము చేయ తీర్మానించి, నూతనముగా హిందూస్థానీ ప్రేమమండలి స్థాపించి శ్రీ గుర్రం కృష్ణసుబ్బరాయుడుగారి సభ్యత్వమున, దొడ్ల రామచంద్రారెడ్డిగారిని కార్యదర్శిగాగల కార్యవర్గము నెన్నుకొన్నారు. —కార్యదర్శి

జనార్దనపురం రేడియో

ఎవ్వరూ చేటిలేదు, బాగులేదుఅంటూ రేడియోను నత్రంమూలబెట్టివుంటారు. బాగుచేయించి కొంచం రేడియో వినిపించండయ్యా! —రె. వై

ఇందుకూరుపేటసభలు

15 తేది పాఠశాల చతుర్థవార్షికోత్సవంజరిగింది. బడికి నత్రమంగావచ్చె పరీక్షయిన విద్యార్థులకు బహుమతులు, పిల్లలకు తినుబండములు పంచిపెట్టబడ్డవి.

• • •

23 తేది జరిగిన సభలో ప్రాథమికోపాధ్యాయుని జీతం 60 రూపాయలు చేయవలెనని, పాఠశాలలన్నీ ప్రభుత్వమే నిర్వహించవలెనని, వుపాధ్యాయుల బిడ్డలకు వుచితవిద్య నేర్పించవలెనని తీర్మానించిరి —వెంకటసుబ్బయ్య

ఆత్మకూరు ఆత్మహత్య

27 తేది అప్పుతీసి జూదమాడి ఓడిపోయి అప్పులవాళ్ళు అడగతారని గన్నేరుకాయ ప్రయోగించి ఒక శైశ్రీమహవుదు ఆత్మహత్య చేసుకొన్నాడు. —వెంకటేశ్వర్లు.

వెలిగండ్ల యఫ్. ఎస్. ఓ.

గ్రామాలకు గుర్రంకోటా వచ్చినవెంటనే కమిటీ సభ్యులను పీడిస్తున్నారు. యీ పీడన వదిలించను మార్గంలేదా? —ఏ. యస్.

చాకలకొండ బండెలదొడ్డి

ఎర్రశెండలో పశువులు మాడుతున్నాయి. కొంచం నీడ కల్పగజేయండయ్యా.

* * *

మావూరి కోటాగుడ్డ సక్రమంగా పంచారు.

తాళ్ళూరుధాన్యం

తాలూకా సప్లయిఆఫీసరు మావూరికివచ్చి రైతుల సహకారంతో, సామరస్యంగా 200 బస్తాలధాన్యం సేకరించారు. అధికార్లు స్టోరుకు సహాయంచేయడం లేదనిచెప్పకోగా హోల్ సేల్ యిప్పిస్తామని వాగ్దానం చేశారు. అధికార్లు యీవిధంగా ప్రవర్తిస్తేగదా ప్రజాసేవకులనిపించుకొంటారు. అందరు ధాన్యం దుర్వినియోగంచెయ్యకుండా రేషన్‌షాపులకిచ్చి సాయపడ కోర్తాను. —బ్రహ్మారెడ్డి.

బొంతలకోడూరు చేనేతకాంగ్రెస్

22 తేది జరిగిన సమావేశంలో మాదుగుల సోమసుందరంగారి సభ్యత్వముగ, వడగ కౌస్తుభముగారిని కార్యదర్శిగాఎన్నుకొని, నూలులేక చేనేతవారు పనిలేక జీవితంభరగడం కష్టంగావున్నది కాబట్టి జిల్లా నూలు కంట్రోలు అధికార్లు నూలు సప్లయిచేయించాలని తీర్మానించారు. —కార్యదర్శి

దొనకొండ

పత్తకులకేమి గుర్ధరావడం, తాలూకా కమిటీ సభ్యులు శ్రీరాములుగారు లింకుచేసిన గ్రామాలకు మున్నబట్ట తనగ్రామానికిమాత్రమే పంచుకోదం సకాచేసంటారా? —నిర్మాగమాటి

సింగరాయకొండ దేవాలయం

దేవాలయ అర్చకుడైన మద్దిపాటి శేషాచార్యులు దేవస్థానము ఆఫీసరువారివల్ల పొందు బియ్యం వగైరాలకు జవాబుచెప్పకుండా చట్టవిరుద్ధంగా నడపడం. తన అనుచరులను ఆఫీసరుమీదకు దౌర్జన్యానికి పంపడం ఆ దేనుకైనా సహించగలదా? పైఅధికారులు యీ దౌర్జన్యాలను వెంటనే అరికట్టకుంటే పరిస్థితులు విషమిస్తాయి. —గొప్పభక్తుడు

గ్రంథసమీక్ష:

ప్రజాసేవా ప్రణాళిక

చిత్తూరుజిల్లా దిగువమాఘం కేంద్రసేవాసమితిచే తయారుచేయబడ్డప్రణాళిక: దీన్ని ఆంధ్ర రాష్ట్రకాంగ్రెస్‌సంఘం (బెజవాడ) ప్రచురించింది, వెల 0.8.0.

☘

ఏదేశం గొప్పతనమైనా దానిప్రజల స్థితిగతులపై ఆధారపడివుంటుంది. గ్రామమే ప్రాథమికరంగం మన దేశంలో గ్రామప్రజల సౌభాగ్యమ్మనుసరించే దేశసౌభాగ్యం ఆధారపడివుంటుందన్న సంగతి గాంధీ మహాత్ముడు గత 25సంవత్సరాలుగా చాటుతున్నాడు. గ్రామాన్ని స్వయంపోషకంచేయడానికి ఒక నిర్మాణ కార్యక్రమాన్ని సూచించాడు. దాన్ని కాంగ్రెస్‌చేత అంగీకరింపజేసి కాంగ్రెస్ కార్యక్రమాల్లో దానికి ప్రాధాన్యత యిప్పించాడు. కాని దేశంలో ఎక్కడాగూడా పట్టుదలగా, ప్రజాసేవ దృక్పథంతో యీ కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు కనపడదు.

మన దేశంలోవుండే 7 లక్షల గ్రామాలు అవిద్యతో, అజ్ఞానంతో ఆర్థిక సంక్షోభంతో నలిగిపోతున్నవి. అవిద్యవల్ల కలిగేర్పడి గ్రామపురోభివృద్ధికి గ్రామసౌఖ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్నాయి. వీటివల్ల దేశం పురోభివృద్ధి గాంచలేకున్నది.

దీన్ని గుర్తించే ఆంధ్రదేశంలో ప్రథమంగా చిత్తూరుజిల్లాలో ఆ జిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు బాలగోపాలనాయుడుగారి కృషివల్ల ఒక ప్రజాసేవ ప్రణాళిక తయారుచేయబడి 10 గ్రామాలల్లో అమలులో పెట్టబడి మహత్తరమైన ఫలితాలను పొందగలిగింది.

యీ ప్రణాళికలోని ఆశయాలు విశాలంగా, ఆచరణ సాధ్యంగావుంది గ్రామస్వయం పోషకత్వానికి, గ్రామస్వరాజ్యానికి దారితీస్తున్నవి.

ప్రతిగ్రామ సేవాసంఘం 30 సంవత్సరాలకు మించని యువకులుగల అధ్యక్షుడు, కార్యదర్శి అయిదుమంది కార్యవర్గసభ్యులతో కూడి వుంటుంది. యువకులే సంఘంలోవుండుటకు కారణం చూపలేదు. యువకుల నిష్కళంక చరిత్రులుగా, వుత్సాహవంతులుగా, విషయపరిగ్రహణ శక్తి వారిలో ఎక్కువగా వుంటుంది. కాబట్టి వారినే ఏర్పరచాలి. అయితే వారు గ్రామములోని పెద్దల సలహాల, సహకారాలతో పనిచేయాల. గ్రామపార్టీలకు సంబంధముంచుకొనకూడదు. వ్యక్తిదాడులను సోమరిపోతులు అధిక వాంఛపరులు యువకులకు యిందులో స్థానం లేదు. సర్వసమత్వం, గ్రామసౌభాగ్యమే వారి ఆశయమై వుండాలి. గ్రామాలభివృద్ధి చెందాలంటే గ్రామస్థుల హృదయాలలో మార్పురావాలి. ఆలా మార్పుతీసుకొచ్చేభారం సేవాసంఘ సభ్యులైన యువకులమీద వుంటుంది.

వీరి కార్యక్రమం అయిదువిధాలుగా నిర్ణయించబడింది. గ్రామవ్యవస్థీకరణ, వ్యవసాయము, విద్య లలితకళలు, పరిశ్రమలు, ఆరోగ్యం:

వీటి నమలు జరిపేటప్పుడు సేవాసంఘసభ్యులు వారనుసరించుట ద్వారాగ్రామస్థులకు ఆదర్శప్రాయులుగావాలి

గ్రామాలలో ముఖ్యంగా వీరు చేయాల్సినవనులు: సమిష్టివ్యవసాయం అమలులోకితెచ్చుట, ప్రతిగ్రామంలో అప్పులిచ్చే కో-ఆపరేటివ్‌సొసైటి. సేవాదళ నిర్మాణము మొదలగునవి ముఖ్యము.

వీటిననుసరించుటలో తగినంతజాగ్రత్త తీసుకోవాలనిగూడా చెప్పబడింది. కార్యక్రమాన్ని అమలు జరిపేటప్పుడు కొంచం కొంచంగా అమలుజరపాలి. లేకపోతే సాధ్యంగానిపనితలపెట్టి విఫలులైతే సంఘసభ్యులలో నిస్పృహ, నిరాశ బయలుదేరి సంఘం పతనం చెందుతుంది.

పై కార్యక్రమాన్నంతా అమలుపరుస్తూ గ్రామీణుల్లో రాజకీయప్రబోధంచేస్తూ కాంగ్రెస్‌ఒక్కటే బలమైనదన్నని, అదొక్కటే దేశాన్ని దుర్భర దారిద్ర్యమ్మునుండి, పీడమైన బానిసత్వమ్మునుండి, తప్పించి రైతు కూలీ ప్రజారాజ్యస్థాపన చేయగలదని నొక్కి చెప్పాలి.

ఇంతటి మహత్తరమైన, ఆదర్శప్రాయమైన ఆచరణకు సుసాధ్యమైన కార్యక్రమాన్ని అమలు పరచి దిగువమాఘం, పరికంపల్లెకేంద్రాలుగా పది గ్రామాల్లో అనతికాలంలో అద్భుతమైనమార్పులు తెచ్చి, గ్రామాలు సౌభాగ్యంతో వర్ధిల్లేట్లు తయారు చేశారు.

యీ వివరాలన్నిటిని తెల్పుతూ ఆచార్య రంగాగారి పరిచయవాక్యాలతో 32 పేజీలపుస్తకాన్ని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం ప్రచురించింది. అందరు దీన్నితెప్పించి చదివి వాటిని ఆచరణలోపెట్టి గ్రామాలు నిత్యనూత్నసంస్కారములకో పట్టిల్లైట్లు, గ్రామప్రజల జీవనం సుప్రదంచేసేట్లు పాటుబడుతూ, తద్వారా దేశసౌభాగ్యానికి కృషిచేస్తారని ఆశిస్తున్నాను. —నెల్లూరు శ్రీరామమూర్తి.

కొండపి

కలెక్టరు కందుకూరుక్యాంపుతో తాలూకాకాంగ్రెస్ అధ్యక్షుడు తాలూకా ఆహారపరిస్థితినిగురించి తీసుకొనవలసిన చర్యలనుగురించి 27 తేది ఒక మెమోరాండం యిచ్చారు. — —నాగయ్య.

సమావేశాలు

సిద్ధవటంలో వ్యవసాయ, పారిశ్రామిక, పశువుల ప్రదర్శనము 16 నుండి 22 తేది వరకు జరుగును. మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ హాంపూర్య సీతారామరెడ్డిగారు ప్రదర్శనను ప్రారంభిస్తారు.

* * *

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గము 10, 11 తేదులలో చిత్తూరుజిల్లా, దిగువమాఘం గ్రామంలో సమావేశమవుతుంది.

* * *

ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్సు సంఘ వార్షిక సమావేశం ఈ నెల 14, 15 తేదులలో బెజవాడలో జరుగుతుంది.

బీడు కవులు - ఏలం జన్నవాడ

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం తాలూకు, కంకుమపూడి క్షేత్రియంలోని బీడు సుమారు య 850.0 భూమి సకుశైలు మేపుకొనుటకు మాత్రం 1357 ఫసలికి మాత్రం కవులుకు 16—6—47 దిన నెల్లూరులో ట్రస్టీ శ్రీ అయితా రామయ్యశెట్టిగారి అంగడివద్ద దేవస్థానం ట్రస్టీలవల్ల ఏలం జరిగించబడును. సపరు 15 రు 100—0—0లు డిపాజిట్టు చెల్లించవలెను. హెచ్చు పాటదారు పాట తీర్మానం మొత్తములో మూడవవంతు మొత్తంలో డిపాజటు రు 100/పోను కొరవ మొత్తం చెల్లించవలెను.

ఉరుగంటి, వెంకటకృష్ణయ్య.
యగ్జిక్యూటివ్ ఆఫీసరు.

HOUSE FOR SALE

నెల్లూరుటౌను ముత్తరాజువారి వీధిలోని నెం. 356 మిద్దెయిల్లు సుమారు 15 వేల రూపాయలకు విక్రయించ బడును.

70 అంకణముల స్థలములో 33 అంకణముల కట్టుబడి మంచిగాలి, కొళాయి, బావి, వసతులు గలవు.

వివరములకు :-

356 ముత్తరాజువారివీధి,
నెల్లూరు.

భూమ్యంతర్జల ప్రదర్శనము.

బావులను త్రవ్వటమునకు, ఈక్రింది చిరునామాదారుని సలహాపొందవచ్చును. నీటివిలువ, నీటిలోతు, బావులరకము (ఊట, కీపిరు, పాతాళగంగ అను విషయము) తెలుపబడును.

ఫలితము గ్యారంటీ.

నేదురుమల్లి వెంకటకృష్ణారెడ్డి.
నెల్లూరుపల్లె, కోటపోస్టు
సూళ్ళూరుతాలూకా—నెల్లూరుజిల్లా



ఉబ్బసానికి మందు కుదిరింది

ఇన్నాళ్లకి - ఈనాటికి.

పురోహిత్ శ్వాసహారి: దీనిని వ్యాధిలక్షణములు యుండే వారిని యడల గళ్ళవదిలిపోవును. పూపిరి ఆడకుండుట తగ్గిపోవును. అజీర్ణము తొలగును, జీర్ణశక్తి వృద్ధి అగును. బలమువచ్చేకొద్ది పూపిరి తిత్తుల బలపడి పుబ్బసమువ్యాధి మాయమగును.

శ్వాసహారి: (తల్లవర్ణం ప్యాకింగుగలది) పుబ్బసము, కష్టముగా శ్వాసవిడుచుట, పుదయం పూటవుండు దగ్గు, చిరకాలముగా నాటుకొని యుండు రొమ్మువడిశము, వీటిని హరించును.

పురిత్రేషుంతోకూడిన అజీర్ణముకు (యెర్రి ప్యాకింగుగల) శ్వాసహారి కాంపౌండు మిక్కిలి వుపయోగకారిగావుండును.

3.6.12 బొమ్మల డబ్బాలపెల రు 3—6—0. 5—12—0. 10—0—0 లు మాత్రమే. అందరు కెమిస్టులవద్ద దొరకును. తయారుచేయువారు

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,
కొల్హాపూర్.



PUROHIT
SHWAS-HARI
DOCTOR'S REMEDY FOR Asthma

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 లౌ॥ సీసా రు 3—0—0.

ఆరోగ్యసుధ సమస్తసెగ సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.

స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి :: (M.S.M. RY.)

మహాభల్లాతకరసాయనము.

శాస్త్రీయమైనది – ఏలాటి పథ్యములేనిది.

ఈ ఔషధరాజము 18 కుష్ఠువలు, అన్నిపొడలు, తీయదు, మూర్చలు, పర్ది చర్మ వ్యాధులు గ్యారంటీగా నివారించుచున్నది.

40 రోజులమందు క్రయం రూ. 10.
20 రోజులమందు క్రయం రూ. 5. పోస్టేజీ ప్రత్యేకం

యం. రామమూర్తి (ఆయుర్వేదడాక్టరు)
నెం 122. గోపురంవీధి
రంగనాయకులపేట, నెల్లూరు.

నమ్మకమైన
నగలదుకాణం

నమ్మకము, త్వరితగాయచ్చుట, కొత్తరకాలు, బొంగాయిఫేషన్—మేమి కావాలన్న

★

గుండాల వెంకటసుబ్బారెడ్డి&సన్సు
చిన్నబజారు — నెల్లూరు.

జీవమిత్ర సీసా 1-కి రు 1—8—0

బల్పనైన యింద్రియమును గట్టిపర్చి బలము కాంతి దీర్ఘవృద్ధి సంభోగశక్తి యిచ్చును.
యన. వి. శాస్త్రి అండ్ కొ,
ముప్పవరం, పెదిదేపిపోస్టు. (వయా) ఒంగోలు

★ తెలుసుకోండి ★

—సత్యాన్వేషి—

మద్రాసు మాజీమంత్రి శ్రీ వరహగిరి వెంకటగిరిగారిని సింహళంలో భారతప్రతినిధిగా భారత ప్రభుత్వం నియమించింది. గతించిన విషయాలెల్లా న్నా. ఆంధ్రుని నియామకానికి ఆంధ్రదేశమూ, మద్రాసురాష్ట్రంగూడా అభినందనాలను తెలుపుతున్నది.

• • •

"నెహ్రూ పండితుడు భారతీయులకు మకుటంలేని రాజా. ఆయన భారతీయుల క్షేమంకొరకు రాజావలెగాక, ఒక ఉత్తమసేవకునివలె అత్యంతమైన శ్రమకోర్చి పాటుపడుతున్నారు. భారతదేశ సేవద్వారా ప్రపంచాన్ని సేవించాలని ఆయన గాఢవాంఛ. ఆయన అంతర్జాతీయ విఖ్యాతిగలిగిన అసాధారణవ్యక్తి" అని ఒకానొక ప్రార్థనసభలో గాంధీజీ ఉద్ఘాటించారు. గాంధీజీ చెప్పిన ఈ మాటలు వారొక్కరివి గాక భారతప్రజానీకం అంతా పలికించిన పలుకులని తిన్నా అనవి అనుచరులు తెలుసుకొని, వారు నెహ్రూనుద్దేశించి, 'స్వయమారోపిత అంతర్జాతీయవాది' అని అప్పుడప్పుడు అంటున్న మాటలను ఉపసంహరించుకొని ఆ పండితునికి నమోవాకాలర్పించాల్సి వుంటుందేమో.

• • •

నెల్లూరు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పచ్చిదానందం పిళ్లె ఆవరగల విద్యార్థులు యింతకముందు సమ్మెలో పాల్గొన్నారుగదా యను మిషతో కొంతమందికి ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్లనివ్వ నిరాకరిస్తున్నారట అని ఘంటాపథంగా చెప్తుంది.

ట్రాన్స్ఫర్ సర్టిఫికేటులను విద్యార్థులకు తంటాలు పెట్టడం మున్నగు వింతచర్యలను సభ్యప్రపంచం గర్హిస్తున్నది. కోడలు అత్తమీదకోపాన్ని దుత్తమీద చూపినట్లుగా ఈప్రిన్సిపాల్‌చర్యను వెంటనే అరికట్టకుంటే కొంతమంది విద్యార్థులజీవితాలను నాశనము చేసినట్లవుతుందేమోనని కళాశాలకమిటీ తెలుసుకోవాలి.

• • •

కమ్యూనిస్టులతో చేతులు కలుపుతున్నారను కారణంతో మైసూరులో ఇటీవల చాలమంది విద్యార్థులను ప్రభుత్వం అరెస్టుచేయగా, దానికి నిరసనగా నూరుమంది ఉపన్యాసకులు సమ్మెసాగించి వారినివిడిపించ ప్రయత్నిస్తున్నారు. విశ్వవిద్యాలయాలంటే గొప్ప భవనాలు అందులోగల బల్లలు, ఉపన్యాసకులేగాదని అవి ముఖ్యంగా విద్యార్థులతోకూడినవే అని మైసూరు ఉపన్యాసకులు బాగా తెలుసుకున్నారని నావాదన. ఈవాదంలోగల సత్యాన్ని భారతదేశ అధ్యాపకులుగూడా బాగా తెలుసుకోవలసియుంటుంది.

• • •

కొంతమంది పత్రికావిలేఖరులు ఫలానాసభకు మంత్రులొస్తున్నారంటే పరుగెత్తడం, తీరా వారు రాలేదంటే అప్పుడే వెళ్ళిపోవడం మనం చూస్తున్నాము. అసలు ఎంతముఖ్యమైనప్పటికి వీరికి పట్టదు లేంది! ఈ విలేఖరులు, ఆ సభావిషయానికి ముందు ప్రాముఖ్యనివ్వాలని, ఆతర్వాతనే వ్యక్తులహోదాకు స్థానాన్నివ్వాల్సి యుంటుందని గ్రహించాలి.

• • •

ఆచార్య రంగా లండనులో పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, "ఆహారంవిషయంలో రాజకీయాలు ఉండగూడదు. సిద్ధాంతభేదం, రంగుభేదం పాటించకుండా సర్వమానవులకు ఆహారం అందుబాటులో వుండాలని" ఉద్ఘాటించారు. ఈమాటల ప్రాముఖ్యాన్ని యింతకుమునుపే మన ఆహారశాఖ సభ్యుడు రాజేంద్రుడు గుర్తించి పాటించినందులకు మనదేశంలోగల అన్నివర్గాలప్రజలు కృతజ్ఞతాపూర్వక వందనాలను అర్పించారు; అర్పిస్తున్నారు.

• • •

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బి. ఏ. అర్థశాస్త్ర విద్యార్థులు, మద్రాసు విశ్వవిద్యాలయంలోవలె హిందూదేశచరిత్రనుగాక, ఆంగ్లదేశచరిత్రను తప్పక పఠించాలి. ఆంగ్లదేశచరిత్రను పఠించగూడదని నా వాదంగాదు. కాని, ముందు మనదేశచరిత్రను మన విద్యార్థులు చక్కగా తెలుసుకోవాలిగదా! తమ దేశచరిత్రను చక్కగానేర్చుకొనే తమమాతనారాధించు టకుముందే పరాయిదేశచరిత్రను మన విద్యార్థులపై తప్పనిసరిగారుద్దడం గులామీకి చిహ్నమని ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులు గ్రహించాలి.

• • •

"ఉపాధ్యాయులకోరే కోర్కెలన్నింటిని మన్నించవలెనంటే మనరాష్ట్రాన్నే అమ్ముకోవలసివస్తుందని, యిప్పుడు మనకు స్వతంత్రంవచ్చేసిందికాబట్టి వాళ్లు మరిమరి అడగకూడదని, అలాఅడిగితే మన్నించబడవని" మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఒకసభలో చెప్పారు. ఉపాధ్యాయుల దుర్భరస్థితిని బాగుచేయవలసివచ్చినప్పుడు రాష్ట్రాన్నే గాదు, మనం మనల్నే అమ్ముకోవలసివస్తుందేమోనని, తాను తనబృందం మంత్రాంగంలో ప్రవేశించడంతోనే తమకేమైనా స్వాతంత్ర్యం వచ్చిందేమోగాని దేశానికింకా స్వాతంత్ర్యంరాలేదని, అందువల్ల మంత్రాంగం ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చకతప్పదని పేరు బాగా అవగాహన చేసుకోవాలి.

• • •

నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సభలో, నెల్లూరు జిల్లా ముస్లింలీగు ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ, నేరు అటంటాంటు అనేదొకటి సృష్టిలోకివచ్చింది గాబట్టి, గాంధీ మున్నగు అహింసావాదులు 'అహింసలో' చర్య (యాక్షన్)లేదు గాబట్టి దానికి వ్యతిరేకమవలెనన్నారని చెప్పారు. తన ఉపన్యాసానికి ముందే తనది పరిపక్వముకాని మైండని చెప్పకున్నాడుగదా! తిన్నా అనుచరులుగావున, 'అహింసలో' ఎంతో చర్య (యాక్షన్) వుందని యింతకుముందు తెలుసుకోలేకపోయినా యిప్పుడు తెలుసుకోవాలంటాను.

• • •

నెల్లూరుజిల్లాలో పల్లెటూళ్లలో కొంతమంది రెడ్లు తమ నిరంకుశానికి అడ్డులేదేమో అన్నట్లు సన్నజనం ముఖ్యంగా కష్టజీవులపై తమ అధికారాన్ని అనేకవిధాల చలాయిస్తున్నారు. గ్రామ పొలిమేర దాటివస్తే వీరి అసలురంగు బయటబడుతుందిలెండి. అప్పుడు వారు తృణప్రాయులే. సోషలిజం వస్తున్న దినాలుగాబట్టి వీరి దురధికార చలామణికి కొంచెం అడ్డుకట్టలు కట్టుకోవలని వుందని ఈ రెడ్డి వీరులు తెలుసుకొంటే మంచిది.

• • •

"స్వతంత్ర భారతంలో నిజాంరాజ్యంగాని, భోపాల్ నవాబ్‌రాజ్యంగాని వుండదని పంచాయితీ రాజ్యమే ఏర్పడుతుందని" మహాత్ముడు ఒక ఢిల్లీప్రార్థన సభలో చెప్పారు. బాపూజీచెప్పిన యీ మాటలను మనము పెళ్లమూనుకొని చెవ్వులనువిప్పి మనసులో వేసుకొని హృదయపూర్వకంగా ఆమోదించాలి. అంటే స్వతంత్ర భరతఖండంలో గ్రామస్వరాజ్యానికి అగ్రతాంబూలం.

• • •

ఐదుసంవత్సరములలోపల చెన్నరాష్ట్రంలోగల బన్నులన్నింటిని మద్రాసుప్రభుత్వమేకొని, నడుపుతుందని రూఢిగా తెలుస్తుంది. ప్రస్తుతం ఏకొద్దిమంది వ్యక్తులచేతులలోనే బస్సురవాణా వున్నందున ప్రజానీకం ఎన్నోబాధలు పడుచున్నారని, ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగాక యింకా త్వరలో బస్సురవాణాను జాతీయంచేయాలని ప్రతిఒక్కరూ కోరుచున్నారు.

———

కాంగ్రెస్ అధ్యక్షునిసతి సుచేత కృపలానీ యీ నెలాఖరులో ఆంధ్రదేశంలో పర్యటిస్తుందట.

• • •

జూన్ 15 తేదీ వి. యస్. మూర్తి 10 వేలమంది హరిజనులతో తిరుపతి వెంకటేశ్వరుని సేవిస్తారట.

• • •

కలకత్తానగరం సిస్సందేహంగా హిందూబెంగాలులో చేర్చబడుతుందట.

• • •

ఆచార్యరంగాగారు లండనులో 2వేది భారతకార్యదర్శి లార్డు లిస్టోవెల్‌తో సంప్రతించి, ఇండియాకు సమిష్టిగా ఒకే కేంద్రం వుండాలని నొక్కిచెప్పారు.

• • •

అఖిలభారత కాంగ్రెస్‌సంఘ సమావేశం ఢిల్లీలో యీనెల 14, 15 తేదీలలో జరుగుతుందట.

———

సంపాదక లేఖలు:

శ్రీ బత్తిన పెరుమాళ్లనాయుడు

అయ్యా,

మా జిల్లాపెూకాని వారు అసెంబ్లీ సభ్యులైనప్పటినుండి పక్క దఫా ఆయినా దివిజాలు అన్నిమూలలు తిరిగి, ప్రజలయిబ్బందులు విచారించిన పాపానపోలేదు. ఒక్కసారైన మావిషయాలను అసెంబ్లీలో ప్రశ్నించినదిలేదు వారి అలసత్వాన్నిచూచి ప్రజల్లో కాంగ్రెస్‌పై భక్తి సన్నగిలుచున్నది. యీనాడు ప్రతిచోట వంటచెరకు రిండికిగింజలు, గుడ్డలు, వ్యవసాయ పనిముట్లకుతీవ్రకరువుఏర్పడి ప్రజలు నానా యిబ్బందులు పడుతుండే, హృదయంలేని వుద్యోగులు లంచాలతో సహాయంతో ప్రజలబాధించుచుంటే వారుతిరిగి విచారించకపోగా, చెప్పుకున్నా విచారించలేదు. ప్రభుత్వం వారికిచ్చు అలవెన్సు వారి దివిజనులలో తిరుగుటకొరకేగాని యితరానికి కాదుగదా! గనుక దయచేసి యిప్పుడైనా వారిదివిజనులలో సంచరించి, ప్రజల యిబ్బందులేమో గమనించి సహాయపడాల్సివున్నది.

ఇట్లు,
రావిపాటి మహానంద.

వ్యవసాయ పనిముట్ల కరువు

అయ్యా,

కనిగిరితాలూకా పెరిగండ్లఫిర్కాలో రైతులకు జీవనాధారమైన ఒక్క వీటి వసుపాయంకూడా లేదు. రైతులు కేవలం మెట్టభూములమీద, మెట్ట చేలలమీద ఆధారపడియున్నారు. వాటిని దున్ని సాగుచేసికొనుటకు నాగటికర్రలులేవు. ఎద్దులు తోలుటకు జంట్లువున్నవారికి బండిపట్టాలులేవు. దంతె, గుంటకలోలదానికి పలుగులులేవు. ఇవ్విధంగా ఈ పైరువాతసమయములో ప్రతిరైతుకు ఇనుపసామాన్లు కావలసివున్నవి 60 గ్రామాలుకలిగి, 80 వేలమంది రైతులుగల పెరిగండ్లఫిర్కాకు తాలూకా కమిటీవారు ఈదఫా 20 కడ్లమాత్రమే ప్రత్యేకించారు. ప్రతిరైతుగూడా దుక్కిదున్నుకోవలసిన ఈ పైరువాత సమయంలో ఈ 20 కడ్లు ఎట్లు సరిపోతవో తెలియుటలేదు. కనీసం, ప్రతిరైతుకు ఒక్కనాగేటికర్రయినా వుండాలి.

కష్టపడి వ్యవసాయంచేసి అధికపంటలు పండించవలసిన ఈ దిన్యతరుణంలో, ఇలాటి ఇనుపసామాన్లకొరత దేశాన్ని ఇంకా కాటకానికి గురియగునట్లు చేయుచున్నది.

ప్రభుత్వం వెంటనే తగుశ్రద్ధ తీసికొనకపోతే, తర్వాత అనుకొని ప్రయోజనంలేదని, రైతులంత మనవిచేస్తున్నారు.

ఇట్లు,
ధూళిపాళ్ల కృష్ణమూర్తి

సోమవరప్పాడు
హరిజనుల యిక్కట్లు

అయ్యా!

సోమవరప్పాడు హరిజనుల స్వాధీనములో సుమారు సంవత్సరమునుండి ఉన్న జమీందారీ పోలవాని చెర్వు అనే భూమిని శ్రీ జమీందారువారి ఏజంట్లద్వారా స్వాధీనపరచుకుని హరిజనులను నష్టపెట్టుటకుగాను అధికారులవద్ద సె 144 ను ఉత్తర్వులనుపొంది హరిజనులపై అమలుపరచినారు. యీ భూమి విషయంలో జమీందారు ఏజంట్లుచేయుచున్న కుతంత్రములను ఎప్పటికప్పుడు 1946 నుండి ప్రభుత్వంవారికి అధికారులకు యీ హరిజనులు తెలుపుచున్నారు. హరిజనుల రిపోర్టులను ఎవరున్ను యింతవరకు అమలుకు తేలేదు. యీ హరిజనులు అన్నివిధముల బలహీనులు. వారికి ప్రభుత్వం, ప్రజలు అన్నివిధముల సహాయపడి కాపాడుట అవసరము.

కొప్పుల సత్యనారాయణ,
ప. గో. జిల్లా కాంగ్రెస్ లేబరు ఆర్గనైజరు.

———

పంజాబులో పోలీసుశాఖలో మూలంగా 100 కి 94 మంది మహమ్మదీయులుగా వనిచేస్తున్నారు. బరాష్ట్రీ పోలీసుశాఖలో మహమ్మదీయులే అధిక సంఖ్యాకులుగా వున్నారట.

బ్రిటిషుప్రభుత్వ క్రొత్తప్రణాళిక : భారతదేశ విభజన తథ్యం

తక్షణమే అధినివేశ ప్రతిపత్తి ఆతర్వాత నే ఏ నిర్ణయాలైనా

కావాలంటే అఖండభారతదేశం, లేకపోతే హిందూస్థాన్, పాకిస్థాన్‌ల స్థాపనము. దేశవిభజన జరిగితే తప్పనిసరిగా రాష్ట్రాల విభజనకూడ జరిగితీరాలి. ఇది బ్రిటీషుప్రభుత్వం ప్రకటించిన క్రొత్త ప్రణాళిక సారాంశం. దీన్ని అనుసరించడానికి బ్రిటీషుప్రభుత్వం నిశ్చయించింది. ఇండియాకు ఏవిధంగాను తుదిరాజ్యాంగ విధానాన్ని నిర్ణయించదగు ప్రయత్నాన్నిచేసేతలంపు తమకేమీలేదని బ్రిటీష్‌ప్రభుత్వం స్పష్టీకరించ గోరుతున్నది; ఈబాధ్యత భారతీయులదే.

నిర్ణయించవలసిన విషయాలు

ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపాలకు బ్రిటిష్ ప్రభుత్వం అభ్యంతరం కలిగించదలచుకొనలేదు. ఈ ప్రకటన పర్యవసానంగా ముస్లింలీగ్ ప్రతినిధులుగూడ ఆ పరిషత్తుకృషిలో ఇక తమ బాధ్యతను నిర్వర్తించగలరనే బ్రిటిష్ ప్రభుత్వం విశ్వసిస్తున్నది. ఇదేసమయంలో ఈ రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించదగు ఏరాజ్యాంగ విధానమైనా దానిని అంగీకరించడానికి ఇష్టపడని రాష్ట్రాలకు వర్తించదని స్పష్టమవుతున్నది. అటువంటి ప్రాంతాలలోని ప్రజలకు వారి రాజ్యాంగవిధానాన్ని ప్రస్తుత రాజ్యాంగపరిషత్తే నిర్ణయించడమా, లేక ప్రస్తుత రాజ్యాంగపరిషత్తులో పాల్గొనరాదని నిర్ణయించుకొన్న ప్రాంతాల ప్రతినిధులతో క్రొత్తగా ప్రత్యేకంగా ఏర్పాటుకాదగు రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించడమా అనే సమస్యపై ఆ ప్రాంతాల ప్రజలపైరిని గ్రహించాల్సి వుంటుంది.

బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలు

బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల అసెంబ్లీలు (యూరోపియన్ సభ్యులను మినహాయిస్తూ) రెండుభాగాలుగా—ఒకటి ముస్లిం మెజారిటీజిల్లాల ప్రాతినిధ్య భాగంగాను, మరొకటి మిగిలినరాష్ట్రం నాన్‌ముస్లిం ప్రాతినిధ్య భాగంగాను సమావేశం కావలసినదని కోరబడుతవి.

ప్రతి రాష్ట్రీయ అసెంబ్లీకి సంబంధించిన రెండు భాగాల ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రాన్ని విభజించవలెనా, కూడదా అనే సమస్యపై వోటుచేయడానికి వీరికి అధికారం వుంటుంది. ఏ భాగమైనా కొద్ది మెజారిటీతో విభజనకే అనుకూలంగా నిర్ణయించేపక్షంలో, విభజన జరుగును. తదనుగుణమైన ఏర్పాట్లు చెయ్యబడుతవి.

ఈ విభజనసమస్య నిర్ణయం కావడానికిముందు ఆ తర్వాత రెండుభాగాలుగాని ఏకంకావడానికి నిశ్చయించుకొనేపక్షంలో మొత్తంమీద రాష్ట్రం ఏరాజ్యాంగపరిషత్తులో చేరగలదో తెలుసుకోవటం వాంఛనీయం. రెండుభాగాలు సమైక్యంగా వుండడానికే నిర్ణయించుకొనేపక్షాన, మొత్తంరాష్ట్రం ఏరాజ్యాంగ పరిషత్తులో చేరేదీ చర్చించడంకోసం, ఏభాగపు అసెంబ్లీ సభ్యులు కోరినప్పటికీ అసెంబ్లీసభ్యులందరు పాల్గొనగల సమావేశం ఏర్పాటు చెయ్యబడుతుంది.

ఒకవేళ విభజనకే నిశ్చయించుకొనే పక్షంలో అసెంబ్లీలోని రెండు భాగాలకూడా, తాము ప్రాతినిధ్యం వహించే ప్రాంతాల తరఫున ప్రత్యామ్నాయ ప్రతిపాదనలలో దేనిని అనుసరించేది నిర్ణయించవలసివుంటుంది.

విభజన చెయ్యడమా, మానడమా, అనే విషయాన్ని తక్షణమే నిర్ణయించడంకోసం బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల అసెంబ్లీల సభ్యులు రెండుభాగాలుగా, ముస్లిం మెజారిటీ జిల్లాలు ఒక భాగంగానూ మిగిలిన ముస్లిమేతర మెజారిటీ జిల్లాలు ఒక భాగంగానూ సమావేశంజరుపుతారు. వీటిలోఏరాష్ట్రానిగాని విభజనకు నిర్ణయం జరిగినప్పటికీ గవర్నర్‌జనరల్‌చే ఒక సరిహద్దు నిర్ణాయక సంఘం ఏర్పాటు చెయ్యబడుతుంది. ఈ సంఘంలో ఎవరు సభ్యులుగా వుండేదీ, యీ విషయాలను పరిశీలించి నిర్ణయించేది, అవసరమైన వారితో సంప్రదించిన మీదటనే నిర్ణయించబడుతుంది. బెంగాల్ సరిహద్దు నిర్ణాయకసంఘంకూడా ఇవేవర్గాలని ఆదేశించబడుతుంది. సరిహద్దు నిర్ణాయక సంఘానికి సంబంధించిన ఆదేశాల్లో పెట్టబడే షరతు అనుబంధంలో సూచించబడిన తాత్కాలిక సరిహద్దుపై ఉపయోగించబడుతవి.

సింధురాష్ట్రం

సింధు రాష్ట్రీయ అసెంబ్లీ సభ్యులు (యూరోపియన్ సభ్యులు మినహా) ప్రత్యేకంగా సమావేశం జరిపి, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలలో దేనిని అనుసరించేదీ నిర్ణయిస్తారు.

సరిహద్దురాష్ట్రం

సరిహద్దురాష్ట్ర పరిస్థితి అసాధారణమైనది. పంజాబు పూర్తిగాగాని, ఏ భాగమైనాగాని ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తులో చేరకుండా వుండడానికే నిర్ణయించుకొనే పక్షాన, తన పరిస్థితిని పునర్విమర్శ చేసుకొనదగు అవకాశాన్ని ఈ రాష్ట్రానికి కలిగించడం అవసరమని స్పష్టపడుతున్నది. ఇట్టి పరిస్థితిలో ప్రత్యామ్నాయ ప్రతిపాదనలలో దేని ననుసరించగోరేదీ ఎన్నుకొనడం కోసం సరిహద్దురాష్ట్ర అసెంబ్లీ వోటరులకు ఒక రెఫరెండం (ప్రజాభిప్రాయం తెలుసుకొనుటకు) ఏర్పాటుచెయ్య బడుతుంది. రాష్ట్రీయ ప్రభుత్వంతో సంప్రదించినమీదట గవర్నర్ జనరల్ ఆధ్వర్యంలోనే ఈ రెఫరెండం కొనసాగుతుంది.

బ్రిటిష్ బెలూచిస్థాన్

ఈరాష్ట్రానికికూడా దీనినైసర్గిక పరిస్థితిదృష్ట్యా తన పరిస్థితిని పునర్విమర్శించుకొని పై నాలుగవ పేరాలోని ప్రత్యామ్నాయ విధానంలో దేని ననుసరించ గోరేది నిర్ణయించుకొనే అవకాశం యివ్వబడుతుంది. ఈ సందర్భంలో అత్యంత సముచితం కాదగు విధానాన్ని గురించి గవర్నర్ జనరల్ యోచిస్తున్నారు.

అస్సాం.

అస్సాం ప్రధానంగా ముస్లిమేతర రాష్ట్రమే అయినప్పటికీ, బెంగాల్‌కు చేరువగావున్న సిల్హెట్ జిల్లాలోమాత్రం ముస్లిములు అనేకులువున్నారు. బెంగాల్‌ను విభజించేపక్షంలో సిల్హెట్‌ను బెంగాల్‌లోని ముస్లింభాగంలో చేర్చివేయాలనే ప్రతిపాదన కూడా ఒకటివున్నది. కాగా బెంగాల్ విభజనకే నిర్ణయం జరిగేపక్షంలో గవర్నర్ జనరల్ అధ్యక్షాన అస్సాంరాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించిన మీదట సిల్హెట్ అస్సాంరాష్ట్ర భాగంగానే వుండవలెనా లేక క్రొత్తగా తూర్పు బెంగాల్‌రాష్ట్రంతో ఆ రాష్ట్రం సమ్మిళితంచేసేపక్షంలో చేర్చివేయవలెనా అనే విషయాన్ని నిర్ణయించడానికి సిల్హెట్‌లో రెఫరెండం ఏర్పాటు చెయ్యబడుతుంది. రెఫరెండం ఫలితం తూర్పుబెంగాల్‌లో చేర్చుటకే అనుకూలంగావుండే పక్షాన పంజాబ్, బెంగాల్‌లలోవలెనే సిల్హెట్ జిల్లాలో ముస్లిం మెజారిటీ ప్రాంతాలను పరిసర జిల్లాలలో సిల్హెట్‌కు దరిదాపులగల ముస్లిం మెజారిటీ ప్రాంతాలను విభాగించడానికి ఒక సరిహద్దు నిర్ణాయక సంఘం ఏర్పాటు చెయ్యబడుతుంది. ఇవి అప్పుడు తూర్పు బెంగాల్‌లో చేర్చివేయబడునని మిగిలిన అస్సాంరాష్ట్రం ఏపక్షంలోనైనా ప్రస్తుతపురాజ్యాంగ పరిషత్తు కార్యకలాపాలలో పాల్గొంటూనే వుంటుంది.

రాజ్యాంగపరిషత్తులలో ప్రాతినిధ్యం

బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల విభజనకే నిర్ణయం జరిగితే, 1946 మే 16 వ తేదీనాటి అమాత్య ప్రణాళిక సూత్రాన్ని అనుసరించి ప్రతి పదిలక్షలమంది ప్రజలకు ఒక ప్రతినిధి వంతున తమ ప్రతినిధులను ఎన్నుకొనడానికి ఆ రాష్ట్రాలలో క్రొత్తగా ఎన్నికలు జరుపవలసివుంటుంది. సిల్హెట్‌ను తూర్పు బెంగాల్‌లోనే చేర్చడానికి నిశ్చయించే పక్షంలో అక్కడకూడా ఇదేవిధానమున ఎన్నికలు జరుపవలసి వుంటుంది.

తమకు ప్రదత్తమైన మాండేటుకు అనుగుణంగా వేర్వేరు ప్రాంతాల ప్రతినిధులు ప్రస్తుతపు రాజ్యాంగ పరిషత్తులోనైనా చేరతారు. లేదా క్రొత్తరాజ్యాంగ పరిషత్తులోనైనా ఏర్పాటు చేసుకొంటారు.

పరిపాలనా సమస్యలు

విభజనకు నిర్ణయాలు జరిగితే, ఆనిర్ణయాలదృష్ట్యా ప్రభుత్వాధికారపరమైన పర్యవసానాలపై సాధ్యమైనంత త్వరలో ఈ క్రింద ఉదహరించబడిన విధంగా రాయబారాలను ప్రారంభించవలసి వుంటుంది.

(1) ఇప్పుడు కేంద్రప్రభుత్వం చూడిస్తున్న అన్ని విషయాలపైన రక్షణ, ఆర్థిక, రాకపోకలు సహా ఆయా విభక్తప్రాంతాల క్రొత్తప్రభుత్వ ప్రతినిధుల మధ్య.

(2) అధికారం అప్పగింత ఫలితంగా ఏర్పడదగు సమస్యలపై ఒడంబడికకు బ్రిటిష్ ప్రభుత్వానికి, ఆయా విభాగితప్రాంతాల క్రొత్తప్రభుత్వ ప్రతినిధుల మధ్య.

(3) విభాగితంకాదగు రాష్ట్రంవిషయంలో, మొత్తం రాష్ట్రానికి వర్తించదగు కార్యాల నిర్వహణ—ఆస్తి, అప్పుల విభజన, పోలీస్, ఇతరసర్వీసులు, హైకోర్టులు, రాష్ట్రీయసంస్థలు మొదలైన వాటి విషయం

సరిహద్దురాష్ట్రపు కొండజాతిప్రజలు

సరిహద్దురాష్ట్రంలో అధికారానికివాగం ప్రభుత్వమే కొండజాతి ప్రజలతో ఒడంబడికలు చేసుకోవలసి వుంటుంది.

సంస్థానాలు

పై నిర్ణయాలు బ్రిటిష్ ఇండియాకుమాత్రమే వర్తిస్తవి. భారత సంస్థానాలవల్ల 1946 మే 16 వ తేదీనాటి అమాత్యరాయబారవర్గం మెమోరాండంలో సూచించబడిన తమ విధానం ఏమాత్రంలేక యథాతథంగానే వుంటగలదని బ్రిటిష్‌ప్రభుత్వం స్పష్టపరువ గోరుచున్నది.

సత్వర వ్యవహారణ అవశ్యకత

రాజ్యాధికారాన్ని స్వీకరించడం క్రొత్తప్రభుత్వాలు తదనుగుణంగా సమాయత్తం కాగలగడానికి కొంత వ్యవధివుండాలంటే, పైనపేర్కొన్న కార్యవిధానం అంతా సాధ్యమైనంతత్వరలో పూర్తికావాలి. విభజనకు అవకాశంలేకుండా వేర్వేరురాష్ట్రాలు లేక రాష్ట్రభాగాలు ఉభయుల కోరిక నెరవేర్చినంతవరకు ఈ ప్రణాళికకు ప్రస్తుతపు రాజ్యాంగపరిషత్తుకు క్రొత్తరాజ్యాంగ పరిషత్తుకు (ఏర్పడితే) లోంగి తమ తమ ప్రాంతాలకు రాజ్యాంగవిధానాన్ని స్వతంత్రంగానే నిర్ణయించుకొనడానికి ఉపక్రమిస్తవి.

ఈ సందర్భములో అనుసరింపదగు నిబంధనలను అవి తమ ఇష్టాను సారంగా చేసుకోవచ్చు.

తక్షణ రాజ్యాధికార ప్రదానం

ఇండియా రాజ్యాధికారం సాధ్యమైనంత త్వరితంగా అప్పగింతపెట్టబడడమే తమ అభిలాష అని ప్రధాన రాజకీయపక్షాలు పదింబదిగా నొక్కిచెబుతూ వచ్చినవి. ఈ అభిలాషతో బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తున్నది. స్వతంత్ర భారతీయ ప్రభుత్వాన్ని, లేదా భారతీయ ప్రభుత్వాలను ఏర్పాటు చెయ్యడంద్వారా రాజ్యాధికారాన్ని అప్పగింత పెట్టడానికి 1948 జూన్‌ను గడువుగా నిర్ణయించి వున్నప్పటికీ, బ్రిటిషు ప్రభుత్వం అంతకంటె ముందుగానే ఈ అధికార ప్రదానాన్ని జరిపించడానికి అభిలషిస్తున్నారు. ఈ అభిలాషను కార్యరూపంలో పెట్టడానికి అత్యంత సముచితమైన ఆచరణ సాధ్యమైన చర్యను తీసుకోనున్నారు. ఈ ప్రకటన ఫలితంగా జరగదగు నిర్ణయాలకు అనుగుణంగా ఏర్పడదగు ప్రభుత్వానికి, లేదా ప్రభుత్వ ద్వయానికి ఈ సంవత్సరమే అధినివేశ ప్రతిపత్తినీయడం ప్రాతిపదికగా రాజ్యాధికారాన్ని వశపరచడానికై ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ఒక శాసనాన్ని ప్రవేశపెట్టడమే ఆ చర్య. ఈ శాసనంవల్ల భారత రాజ్యాంగ పరిషత్తులు ఆ తర్వాత తమ అధికారంలోని భారత భూభాగాలు బ్రిటిష్ కామన్వెల్తులో కలిసివుండడమా మానడమా అనేది నిర్ణయించుకోవడంలో ఏవిధంగాను అవాంతరం ఏర్పడబోదు.

గవర్నర్ జనరల్‌చే మరికొన్ని ప్రకటనలు.

పై ఏర్పాట్లను అమలు జరపడం సందర్భాన అనుసరించదగు కార్యవిధానాన్ని గురించి గవర్నరు జనరల్ ఇటువంటి అవసరమని తోచినపుడు ప్రకటనలు చేస్తూవుంటారు.

"చింతచచ్చినా పులుసు చావలే"దన్నట్లు జమీందార్లు పోతున్నా రైతులను బాధించడం తప్పలేదు

తెగిపోయిన దేవులపల్లి చెరువును బాగుజేయలేక దశబంధమని రైతులనెత్తిన మోపుతున్న వెంకటగిరి జమీంవారీ వుద్యోగుల చమత్కారపు నడవడి.

వెంకటగిరి ఎస్టేటులోచేరిన వెంకటగిరితాలూకా దేవులపల్లెగ్రామంలో గతసంవత్సరం అధికవర్షాలకు చెరువు తెగిపోయింది. అదిమొదలు యింతవరకు దాన్ని రిపేరుచేయించిన పాపానపోలేదు.

చెరువుతెగిన కారణంగా గతసంవత్సరం పంటలు లేవు. చివరకు రేషనుసప్లయిగూడాలేక యీమధ్య అల్లాడిపోయినారు ప్రజలు. చెరువు రిపేరుచేయించమని కలెక్టరుదగ్గర దరఖాస్తుపెట్టారు రైతులు. కలెక్టరు వారికి నోటీసిచ్చారు రిపేరు చేయించమని. వాయిదాపెట్టిపోయినాగూడా మెదలకుండా కూర్చొన్నారు.

తిరుగా కలెక్టరు యీకర తెలుపుతూ అర్జీయిచ్చుకున్నారు రైతులు. వాయిదామేరకుగూడా రిపేరు చేయిలేదనీ, ప్రభుత్వమే రిపేరుచేయిస్తూ అందువరకు మెట్టకిస్తు నిర్ణయించమనీ కోరారు. ఇప్పుడు యెటూ తెగులుతుతిరగక ఇప్పుడు క్రొత్తదారొకటి వెతికారు. యెప్పుడో 250 యేండ్లనాడు చెరువుతెగిపోతే ఒక రైతు బాగుచేయించినందుకు మెహనతుగా అతనికి కొంతభూమి యివ్వబడింది. అంతేగాని అది దశబంధం ఏర్పాటులోయిచ్చిన భూమిగాదు. కట్టిపున్న వాండ్లు అనాసనందదివిలే తెలుస్తుంది.

ఇప్పుడు ఆరైతుకు నోటీసిచ్చారు ఆచెరువు రిపేరు చేయించమని. ఇంతకాలం ఎస్టేటువారే చేయిస్తూ వుండి యీనాడు తప్పించుకోవడానికి, కాలహరణం చేయడానికి, యీదారి వెతికినారు.

కావున కలెక్టరువారు యీ కుంటికారణాలన్నిటిని దిగవిడిచి జమీందారు చేయా తప్పిపోయినారు కాబట్టి సదరు తెగిపోయిన చెరువురిపేరు గవర్నమెంటే వెంటనే చేయించి జమీందారువద్ద రాబట్టుకో వలసినదని కోరుచున్నాము.

—క్రిష్ణాపురిరైతు.

పెండ్లికట్నము రూ 116 లు.

కోవూరు సన్నపురెడ్డి కృష్ణారెడ్డిగారి కుమార్తె ప్రమీలంగారికిని, చెల్లోపాలెం పొన్నలూరు రమణారెడ్డి గారి కుమారుడు కోదండరామరెడ్డిగారికిని 1-6-47 తేది కోవూరులో జరిగిన వివాహ సందర్భమున జమీన్‌రైతుకు వధూవరులు యిచ్చిన రూ. 116 లు కృతజ్ఞతతో స్వీకరిస్తిమి. వధూవరులకు ఆయురారోగ్యఐశ్వర్యములు చేకూరుగాక.

—నెల్లూరు వెంకట్రామానాయుడు. మేనేజింగ్-ఎడిటర్.

జమీన్‌రైతు

సర్వజిత్ శ్రావణ బహుళ విదియ
8-8-1947 :: శుక్రవారము.

భారతస్వాతంత్ర్య నూతన ప్రణాళిక

ఢిల్లీలో ఇటీవల వైస్రాయితో మన నాయకుల సమాలోచనలు భారత స్వాతంత్ర్యం విషయంలో చారిత్రాత్మకమైనవి. ఈ సమావేశం లోనే వైస్రాయి బ్రిటీషు ప్రభుత్వ నూతన ప్రణాళికను భారతనాయకుల ముందుబెట్టి వారి అంగీకారమునుగూడ తీసుకొన్నారు. భారతదేశానికి వెంటనే అధినివేశప్రతిపత్తి, ఆతర్వాతనే ఏనిర్ణయాలుజరిగినా అనుసారాం శాన్ని నూతన ప్రణాళిక భారతప్రజానీకానికి అందజేసింది.

నూతన ప్రణాళికకు అన్ని పక్షాలవారు తమ సమ్మతిని తెలియజేశారు. కాంగ్రెస్ ఈప్రణాళికను ఒప్పుకోడం పాకిస్థాన్ సిద్ధాంతానికి లొంగిపోవడమేగదా అని కొందరు భావించవచ్చును. కాని, భారత రాజకీయాలను బాగా తరిచిచూస్తే దుర్భర పరిస్థితులకు గురియైన దేశాన్ని లేవదీసి, ప్రజానీకం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అనుభవించేట్లు కాంగ్రెస్ చేయటం మిక్కిలి ముదావహము.

జిన్నాసాహెబుకు నూతన ప్రణాళిక చక్కెర పూతతో యిచ్చిన మందుమాత్ర. 1944సం॥ లో నిరాకరించిన సూచనలనే తిరిగి నేడు జిన్నా ఒప్పుకోవాల్సివచ్చింది, ఈ ప్రణాళికకు జిన్నా తన సమ్మతినిచ్చినా, దాని అసలు ఒప్పందం భారాన్నంతా ముస్లింలీగు కౌన్సిలు మీద పెట్టాడు. దీనిమూలకంగా, సరిహద్దు రాష్ట్రంలో తన అనుచరులుచేస్తున్న అసభ్య ఆందోళనలుఅపమని, దేశంలోఅంతా శాంతి స్థాపనకు పూనమని స్వజాతి ప్రజలకు జిన్నా చెప్పడంచేత అతన్ని మేము అభినందిస్తున్నాం. ఈ ప్రణాళికను రాజీ సూచనగా మాత్రమేగాకుండా ఒక అంతిమ పరిష్కారంగా ఒప్పుకోవడంమంచిదని ముస్లింలీగును హెచ్చరిస్తున్నాం. సరిహద్దురాష్ట్రంలో, సిల్హట్ జిల్లాలో రెఫరెండం పెట్టేవిషయంలో వైస్రాయి తగిన జాగ్రత్త వహిస్తానని వాగ్దానం చేయడంతో ముస్లింలీగు కుతంత్రాలకు ఏమాత్రం తావుండదు.

శిక్కులుగూడ నూతన ప్రణాళికను తాత్కాలికంగా ఒప్పుకున్నారు. అది శిక్కులకు గొప్ప ప్రయోజనకారి కాకపోయినా. జిన్నా చెప్పినట్లు దాన్ని రాజీగామాత్రమేగాక, ఒకశాశ్వత పరిష్కారంగా ఒప్పుకోవలెనని సర్దార్ బల్దేవ్‌సింగ్ సూచించారు.

నూతన ప్రణాళికవల్ల సంస్థానాలు భారతదేశం లో ఏర్పడబోవు ప్రభుత్వం లేక ప్రభుత్వాలతో కేంద్రసంబంధాన్ని ఏర్పరచుకోవాలి; అలాకానిపక్షంలో రాజకీయ ఒప్పందాలనైనా చేసుకోవాలి. ఇంతకు మునుపే చాల సంస్థానాలు భారతరాజ్యాంగ పరిషత్తులో చేరడం వల్లను, యింకాకొన్ని దానిలో చేరబోవడం వల్లను అవి నేటి సంబంధ బాంధవ్యాలకు స్వస్తి చెప్పక ప్రజాభిప్రాయాన్ని శిరసావహించి నడచుకుంటాయని మనం జోస్యం చెప్పవచ్చును.

క్రొత్త రాజ్యాంగసభ మరొకటి ఏర్పడడంతో ప్రస్తుతంపనిజేస్తున్న ప్రజాపరిషత్తుస్వేచ్ఛకు భంగంకలిగిస్తూ ఏదైనా నిబంధనలు ఉండేది లేనిది ఈప్రణాళికవల్ల స్పష్టంకావడంలేదు. దీనిప్రకారం, రాజ్యాంగసభలోగల అస్సాం ప్రతినిధుల హోదా ఎట్టిదని విశదంకావడం లేదు. వాళ్లవిషయంలో క్రొత్తగా ఎన్నికలు జరగాల్సివస్తుందనే చెప్పవలసియుంటుంది. నేటి భారతదేశ పరిస్థితులలో ఈ నూతనప్రణాళికకన్న మనకు వేరు గత్యంతరంలేదు. 1948 సం॥ జూన్ నెలకు ముందే ఇంగ్లీషువాళ్లు మనకు అధికారాన్ని అప్పగించివెళ్లెదమని, హిందూస్థాన్ - పాకిస్థాన్ ప్రభుత్వాలకు అధినివేశ ప్రతిపత్తినాపాదిస్తామని చేయబడిన ప్రకటనలకు మేము హృదయపూర్వకస్వాగతాన్నిస్తున్నాము. మన ఇంటిపెత్తనం మనకిచ్చినప్పుడు మనల నెదుర్కొంటున్న సమస్యలను మనమే శాంతయుతంగా పరిష్కారము చేసుకోగలమనే సంతృప్తి మనకుంటుంది. స్వాతంత్ర్యం విషయంలో భారతీయులెవ్వడుగూడ ఓటమికిగాని. విదేశీయుల దయాదాక్షిణ్యాలకుగాని బలికాగూడదని తెలుసుకోవాలి.

బ్రిటీషుప్రభుత్వ నూతనప్రణాళికలో యెన్నో లోపాలున్నా, నేటి దేశవిభజన భావికాలంలో అప్పటిపరిస్థితుల కనుగుణ్యంగా మరలా ఐక్యభరత ఖండానికి దారితీయగలదనే ఆశతోనే భారతప్రజానీకం దానికి సుస్వాగతం చెప్పాలి.

—

విమర్శలు—విశేషాలు

రాష్ట్రీ ఆహారక్లిష్టపరిస్థితి:

భారత ఆహారపరిస్థితి అసంతృప్తికరంగానే వున్నది. నాలుగుకోట్లటన్నుల ఆహారపదార్థాల కొరతకుగా అంతర్జాతీయ ఆహారకౌన్సిల్ మనదేశానికి కొద్దిగా కేటాయించింది; అనుకున్నదానికంటే మనకు కేటాయించబడింది చాలాతక్కువ. ఆహారపదార్థాల కొరత ఏర్పడడానికి అసలుకారణము 1½ మొదలు 2 కోట్ల టన్నుల గోధుమనంట మర్యపరగనాడు. గుజరాతు, హైదరాబాదులలో నాశనమైపోవడమే. అంతర్జాతీయకౌన్సిల్ మనదేశానికి దాదాపు 4 లక్షల 10 వేలటన్నుల బియ్యాన్ని కేటాయించింది. కాని యింతవరకు 1 లక్ష 80 వేలటన్నులు మాత్రమే మనకు అందినవి. వాగ్దానము చేసినదానికి నిజంగా అందినదానికిమధ్య ఎంతో తేడావున్నవిషయం అలా వుండనిచ్చి ఇటీవల కేంద్ర ఆహారాధ్యక్షుడు "రాబోవుమాసాల్లో కేంద్రప్రభుత్వంమద్రాసుకింకా ఆహారపదార్థాలను కేటాయించడానికివీలుండదేమో" అందువల్ల మనకున్న వరపరాలతోనే మనపరిస్థితిని చక్కబెట్టుకోవాలి అని, మద్రాసుప్రజలను హెచ్చరించారు. కాబట్టి మద్రాసుప్రజలు తమకుతామే తోట్టరి ఆహారక్లిష్టపరిస్థితిని బాగుచేసుకోవాలి. కేంద్రప్రభుత్వం చెన్నరాష్ట్రానికి కావలసిన సహాయాన్ని అప్పుడప్పుడు చేస్తూనేవుంటుంది.

చెన్నరాష్ట్రంలో ఆహారపదార్థంకొరత ఏర్పడ్డా ప్రభుత్వానికి ప్రజలనహాకారం బాగావుంటే ఆకొరత వారు బాగా తీర్చగలరు. రాష్ట్రప్రజలు రేషను వద్దతికి యింకా బద్ధులు కావాల్సేవుంటుంది. ధాన్యం ధరల హెచ్చింపు అవశ్యకతను చక్కగా గమనించి కేంద్రప్రభుత్వానికి చెన్నరాష్ట్రప్రభుత్వం నివేదిస్తూ రాముమాత్రం కేంద్రంయొక్క అనుమతిలేంకే బియ్యం కొనుక్కొనేవాళ్లకు ధరను అధికం చేయడానికి వీలులేదని, ఆకారణంచేతనే రైతులకు యింకా బోనస్ యివ్వడానికిలేదని గూడ తెలియజేసింది. ఓయ్యం మార్కెట్టుధరను హెచ్చించక, మణుగు ఒకటింటికి 4 అణాలు అధికంగా రైతులకు యివ్వడంమాత్రం ప్రస్తుతం మద్రాసుప్రభుత్వం చేయగలిగింది. కేంద్రప్రభుత్వ ప్రకటనకు భిన్నంగా పోడానికి వీలులేదుగావున ప్రస్తుతం చెన్నరాష్ట్రంలో ధాన్యానికి యింకా ధరజాస్తిచేయడానికి వీలులేదు. కాని, సింధు ఒరిస్సాలలో తప్ప మిగతా రాష్ట్రాలలోగం ధరలకన్న మన రాష్ట్రంలో ధరలు తక్కువే గాన ఆరాష్ట్రాలతో సమానంగానన్న మన ధరలను పెంచమని కోరడం సబబుగానే యుంటుంది.

నేటి కర్తవ్యమేమి? నేటి పరిస్థితిని ఎలా ఎదుర్కొనడం? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ విషమపరిస్థితిని ఎదుర్కొనడంలో రాష్ట్రంలోగల రైతుల సహకారం ఎంతేనిఅవసరం. నేటిపరిస్థితిని తిలకించి వాళ్లు ప్రభుత్వంతో బాగా సహకరించాలి. ధాన్యంధరలను అధికంచేయమని రైతులు మద్రాసు ప్రభుత్వాన్ని మరిమరి అడుగవలసిందే. కాని వాళ్లు అధికవెలలొస్తాయి. కాబట్టి మీధాన్యాన్ని యిప్పుడు యివ్వకండి, అని చెప్పేవారి మాటలవల్ల రైతులు తప్పుత్రోవన పడకూడదు. వాళ్లు ధాన్యాన్ని యివ్వక బిగపట్టితే రాష్ట్రంలో ఆహారపరిస్థితి మరీవిషమించి రాష్ట్రంలో కొన్నిచోట్ల కొన్నిప్రాణాలు కాటకానికి ఆహుతి కావాల్సివస్తుందేమో!

ప్రస్తుతం చెన్నరాష్ట్రానికి రావల్సిన ఆహారపదార్థాలు యింకాదిగుమతికాలేదు. అందువల్ల రాబోవు నెలలలో సక్రమంగా ఆహారపదార్థాలు దిగుమతి కాకపోతే రేషన్ యింకా తగ్గించాల్సి వుంటుంది. అంతేగాక మరీక్లిష్టప్రదేశాల్లో రేషన్‌వద్ధతికే దెబ్బతగులుతుందేమో అనిపిస్తున్నది. ప్రభుత్వవిధి గూడ ఒకటున్నది. ప్రభుత్వం రైతులను యిచ్చివేయమని అడిగేటప్పుడు వారికి సరియైన ప్రతిఫలం దక్కడానికి గూడ విశ్వప్రయత్నాలు చేయాలి, విషయాలన్నిటిని పరికిస్తే, నేడు వడ్లధరకు బియ్యంధరకు గలతేడానంత మిల్లులే గుంజేస్తున్నాయి. అందువల్ల ఎక్కువ గుంజేస్తున్న ఈ లాభాన్ని కొంచెంతగ్గిస్తే కొనుగోలుదారుడికి దెబ్బ తగలకుండా రైతులకు ప్రభుత్వం ఎంతోసహాయం చేయవచ్చు.

"చెన్నపట్నం ఆంధ్రులదే":

ఇటీవల ఇరువురేగాక, రాజ్యతగలవ్యక్తులు, మంత్రులైన డా॥ సుబ్బరాయన్, శ్రీ అవినాశిలింగ చెట్టియార్‌గార్లు మద్రాసుపై తమిళులకే హక్కున్నదని బహిరంగసభలలో చెప్పడం రాష్ట్రంలో మరల అణగియున్న ఆ సమస్యను మరల తలఎత్తినట్లుచేసి వాగ్వివాదములు దిగడం అంతసబబుగాలేదు. కాని దీనికిజవాబుగా, మద్రాసు ఆంధ్రులదేనని మాజీమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు చెప్పాల్సివచ్చింది.

శ్రీ ముత్తు రంగ మొదలియార్‌గారు తిరుపతిని తమిళనాడులో కలుపుకోడానికి సాహిత్యాన్ని, మదరాసును కలుపుకోడానికి జనాభాలెక్కలను ముందు పెట్టుచున్నారు. వీటి రెంటివిషయంలో రెండు భిన్న సూత్రాలను వర్తింపజేయడంలోనే వారివాదన ఎంత అకారణభూతంవుందో మనకు బాగాతెలుస్తుంది. దక్షిణమున మధుర, తంజావూర్లవరకుగల దేశం ఆంధ్రరాజులు పాలించియుండడం చరిత్రే చెప్పుచున్నదని శ్రీ ముత్తురంగ మొదలియార్, తమిళ మంత్రులు తెలుసుకోవాలి.

మద్రాసు అరవలది అని చెప్పుకోడానికి చరిత్ర నిదర్శనలను తరిచిచూస్తే వారివాదము పరిగాదని తేలిపోతుంది. చిరకాలంగా ఆంధ్రులకు తమిళులకు యిద్దరకు చెన్నపట్నంతో సంబంధ బాంధవ్యాలు వుండడంలో ఉభయులకు చెన్నపట్నంసమిష్టి ప్రాంతంగా అంగీకరింపబడడంలో కొంత అర్థముంటుంది. భారతరాజ్యాంగ పరిషత్తు సంహాదారుడైన సర్ బి. యన్. రావుగారి సూచనలుగూడ యీవాదాన్ని బలపరుస్తున్నవి. కాబట్టి మద్రాసు తమిళులదే అని చెప్పడానికి చూపెట్టిన కారణాలకు విలువ యేమాత్రం లేకపోతున్నది.

ఈ వాగ్వివాదాలకు స్వస్తిచెప్పి వివాదవిషయాలను సరిహద్దు నిర్ణయసంఘానికి పూర్తిగా వదలివేస్తే. ఆసంఘమే చెన్నపట్నం ఎవరికిచెందాలనో, లేక ఉభయులకు దానిమీద హక్కువున్నదో అను విషయాలను నిర్ధారణచేస్తుంది. ఆ నిర్ధారణకు అందరూ బద్ధులు కావలసియుంటుంది; కాక తప్పదు.

—

వుబ్బసనివారిణి

అమోఘమయి మిక్కిలి వుపయోగకారిఅయిన ప్రపంచఖ్యాతిగల వుబ్బసనివారిణి — ఒక మోతాదులోనే యీవ్యాధిని నిర్మూలించును. 31-7-47 పున్నమినాడు తీసుకోవలెను.

వివరములకు యింగ్లీషులో యీక్రింది అడ్రసుకు వ్రాయుడు. మేనేజరు,

శ్రీ చిత్రకూట రమనాసక్,
ఆయుర్వేదిక్ ఆశ్రమం,
P. O. చిత్రకోట్ - డిస్ట్రిక్టుబాంద. (యు. పి.)

ప్రకాశంపంతులు పక్షపాతంతో ఒకవైశ్యవిద్యాధికునికి జేసిన అపకృతి

మా చిత్తూరు విలేఖరి.

చిత్తూరుజిల్లాలో శ్రీ కె. శ్రీనివాసులుశెట్టి బి. ఎ. బి. యల్. అనే వైశ్య విద్యాధికుడుగారు, కాంగ్రెస్ గోత్రీయుడు. ప్రకాశంపంతులు చేసిన త్యాగాన్నే చేశాడు., ప్రకాశంపంతులు దూరిన జైలులోనే దూరాడు, అదేకష్టాలుబడ్డాడు, అదే పరికంతం ఎక్కాడు, అదేచదువు చదివాడు.

పాపం! జైలునుండి వచ్చినతర్వాత పదరాసి పాట్లుబడ్డాడు, చివరకు దినగండం నూరేండ్లజీవితంగా గడుపుతుండినాడు.

యింతలో కాంగ్రెసుప్రభుత్వం వచ్చింది. కష్టసుఖాలు అనుభవించిన త్యాగశీలి ప్రకాశంపంతులు ప్రధానమంత్రిగావచ్చారు. కొంచెక్కినంత సంబరం వచ్చింది.

ఈ శ్రీనివాసులుశెట్టి అనే కుచేలుడు అటుకులు గోచిగుడ్డన గట్టుకొని ప్రకాశంపంతులనే కృష్ణుడి వద్దకు బోయినాడు. ఇరువురూ గాంధీజీనే పొందిన పుణ్యవద్ద రాజకీయ త్యాగశాస్త్రాన్ని అభ్యసించిన చరిత్రలు తిరుగ వేసుకున్నారు.

ఇందరికి ఉద్యోగాలిచ్చి రక్షిస్తున్నావుగదా నాకు ఓ ఉద్యోగం యిప్పించమని కుచేలుడు కృష్ణుడిని ఆశ్రయించాడు. (?) యల్. శాస్త్రికిచ్చిన పాలపుఉద్యోగాన్ని నాకొకటి ఎందైనా ... ఇతర లక్ష్యంపై సీరియస్‌గా చేసి చూపె దతానని కుచేలుడు కృష్ణుడి ఆశ్రయించాడు.

సరేనని వాగ్దానం చేశారు, మాటిచ్చారు, పేరు వ్రాసుకున్నారు, లిస్టులో యిరికించారు, వదిలేయిందని తథాస్తు దేవతలుగూడ నతో పీఠలోవలకాదు, లోరి ఉద్యోగులంతా అప్పుడే ఉద్యోగమొచ్చినట్లు గుడ్‌మార్నింగులుగూడ చేశారు.

శెట్టిగారు పూరికి. అభ్యంగనస్నానంచేసి పెద్దలు బేడలు, గుడ్డలు గిడ్డలు సదురుకొంటూ పొంచిరారు యింకిపోనుకొని సిద్ధంగా పోస్టాఫీసువంక జూస్తున్నారు.

తీరా ఆర్డరు వేయబోయే షణానికి ఏకా జిల్లా నుండి ఒక బ్రాహ్మణ పేరు దొరికినట్లు మిత్రులు తెలిపారు.

గోవిందా! శెట్టిగారిపేరు ఎగిరిపోయింది. విశాఖజిల్లా ఆబ్రాహ్మణవ్యక్తి పేరు లిస్టులోచేరి పుత్రుడై వచ్చింది.

తీరా శెట్టిగారు నిరాశించబోతే 'రతుమడింగి' చేతులు ఝాడించుకొంటూ శెట్టిగారు పూరుజేరారు అయ్యగారు ఉద్యోగంలో చేరారు.

ఆరేడు, ఏడేడు, కడకంటెడు బోయింది. మనం యింటికిచేరినాం. ఓం శాంతిశ్శాంతి!

నెల్లూరు నఖచిత్రాల్లు

— విమర్శకుడు —

కోర్టుల తీత

నెల్లూరు కోర్టులన్నీ రూన్ 10 తేది అంటే ఆషాఢ శుద్ధ పాడ్యమి గురువారంనాడు తెరుస్తారు.

హైస్కూళ్ళతీత

(1)	శ్రీ కస్తూరిదేవివిద్యాలయం	19 తేది
(2)	వి. ఆర్. హైస్కూలు, కాలేజీ	25 ..
(3)	ఎ. బి. యం. గరల్సు హైస్కూలు	29 ..
(4)	సెంటుపీటర్సు హైస్కూలు	30 ..
(5)	మిషన్ హైస్కూలు	24 తేది
(6)	జిల్లాబోర్డు హైస్కూళ్లు	20 ..

(7) సెంట్‌జోసెఫ్ గరల్సు హైస్కూలు జూలై 1. వ తేదిల్లో తెరువబడును.

మోటారు లేబర్ యూనియన్.

దీని స్థితి మరీ అధ్వాన్నం క్రిందకు వచ్చింది కాశీనాధున్న రాఘవయ్యగారు తిరిగా యీ సంఘాన్ని తన చేతుల్లో వుంచుకోవాలనే వుద్యమంలో వున్నారంట. పాత త్యాగి వలాంసాహెబ్, జనాబ్ మహబూబ్ ఖాన్‌సాహేబ్ అభ్యుదయార్థం కొత్త లేబరు యూనియన్ స్థాపించాలనే భ్రాంతితో ఏవో పద్ధతులు చేయడం. యివంతా ఏమీ సవ్యంగా వుండడంలేదు. యూనియన్‌కోసం నాయకులుగాకుండా, నాయకుల కోసం యూనియన్‌గా ఏర్పడడం విచారకరం. వలాంసాహెబు, మహబూబ్‌ఖాన్‌సాహెబు యిద్దరూవుండి మనిషికి రెండేసి రూపాయలు యిచ్చే విషయము అని కొందరు డ్రైవర్లచేత ఒక కాగితంమీద సంతకం పెట్టించారనీ, ఇంకా అది యేమిటోతే పి. సి. రెడ్డిని తీసివేసే తీర్మానమని ఆ సంతకంచేసిన కొందరు డ్రైవర్లు చెప్పారు. దీనిలో చేరని మరొక ముస్లిం డ్రైవరును విచారించగా యీ వార్త ధృవపరిచాడు. ఈ విధంగా ఒకటిచెప్పి ఒకటి చేయించడం ఉదారహృదయులైన యుఖమానికిగాని, పూర్వం కార్మికులకోసరం పనిచేసిన వలాంసాహెబుకుగాని తగనిపని.

యూనియన్ అధ్యక్షుడు ఎ. సి. సుబ్బారెడ్డి గారున్నారుగదా! ఏవిషయమైనా వారి ద్వారా న్యాయమగు పరిష్కారానికి పూనుకొనడం మంచిదని మహబూబ్‌ఖాన్ గారికి మాసలహా.

అనాధశరణాలయం.

నెల్లూరు అనాధ శిశుశరణాలయంలో జాతి మత కుల వివక్షతలులేక అనాధశిశువులనుచేర్చుకొంటుందు. 22-6-47 ఉదయం ప్రవేశపరీక్ష. అయ్యాగ్రామ మునసబులనర్తిఏకోలుతోరమ్మని కార్యదర్శికోరుతున్నారు.

ధాన్యసేకరణం.

జనవరి		592 బస్తాలు	
ఫిబ్రవరి		4603	..
మార్చి		5495	..
ఏప్రెలు		8532	..
మేనెల	వడ్లు	12025.13	..
	జొన్నలు	64	..

ధాన్యమంతా ఖరీదేస్తున్నారు. వెనకటిక్కి మళ్ళి ఆ ఏక్కుమాలిన పూరిఫావ్యం దిగుమతిచేస్తారేమో కర్మ?

ప్రకృతిసభ.

రాష్ట్రీయ ప్రకృతిసభ జూలైలో నెల్లూరులో జరుగుతుందనీ, దానికి ఆహ్వానసంఘము ఏర్పడుటకు 8 తేది సా॥ 5½ గం.కు కోఆపరేటివ్ బ్యాంకి భవనమునజరుగు సమావేశమునకు ప్రకృతిచికిత్సాభిమానులెల్లరను రమ్మని వస్వేటి విశ్వనాధరావుగారు ఆహ్వానిస్తున్నారు.

అధికార్లు.

గూడూరు తహశీల్దార్ వి. కొండయ్యనాయుడు గారిని కావలికి, కావలి తహశీల్దార్ అన్నదాత మాలెకొండ్రాయుడుగారిని గూడూరుకుమార్చినారట. స్వస్థానంనుండి నాయుడుగారిని మార్చడం ఆయన క్షేమాన్నిగోరే మామట్టుకు మాకు సంతోషమే

అధికార్లకు మా లభరు హెచ్చరిక—

లంచాలకథ యధాప్రకారమే భయంలేకుండా ధైర్యంగా సాగిస్తున్నారు. సాక్ష్యంకావద్దా అంటారేమో! అనుమానమే వాలున్నవిషయం గమనించవలెను.

ఇకమీదట వారెట్లా ధైర్యంగా తీసుకుంటున్నారో, మేమూ అట్లాటి మహనీయులకథ ధైర్యంగా ప్రకటిస్తాము. వెనుకప్రక్క మాకు ప్రజలు- ప్రభుత్వమూ

పెండ్లిండ్ల పురాణం

— చిత్రగుప్తుడు

సన్నపురెడ్డి పెండ్లి

1 లక్ష అరణం

కల్యాణమంటపంలో నిండు పేరోలగంబున కుమార్తెకు 70 వేల రూ॥ల రొక్కం చదివించారు తండ్రి సన్నపురెడ్డి కృష్ణారెడ్డి మైకాధనాఢ్యుడు ఇదిగాక 30 వేలు నగానట్రా క్రింద ముట్టినన్నది. ఇహ ప్రయాణాలు, నడతలు - నాగరకతలు, దండాలు-దస్కాలు క్రింద మరొక 15 వేలు. అప్పటికి ఒక లక్ష 15 వేలు అరణంక్రింద వధువుకు చెందినట్లు లెక్క. ఒకటే కుమారుడు, ఒకటే కుమార్తె అయినప్పుడు, ధనాఢ్యుడైన తండ్రి ఇంతమాత్రం అరణంక్రింద యివ్వడం ఆశ్చర్యమేమున్నదిలేంది. చట్టప్రకారం ఇది వరకట్నం క్రిందకుమాత్రం రాదు.

ఇక పెండ్లి - అవ్వల్‌దర్జా!

* * *

సంగీత కచ్చేరి

ఇన్విటేషన్ ప్రకారం 7 వందలు గ్రహించిన మిస్. యూ. ఎ. సుందరంగారి పాటకచ్చేరి జరిగింది.

సంగీత రసగ్రహణ, పురాతన రసికావతంస, నాగిరెడ్డి బలరామిరెడ్డిగారొక్కరు మాత్రం బహుబాగా, బహుచక్కగా, బహుమనోహరంగా, బహుమనోజ్ఞంగా, బహురసప్రవాహంగా ఉన్నదని బహూకొట్టుకొన్నారు.

తక్కిన అందరికి రుచించకపోవటానికి కారణమున్నదంటాను. ప్రొద్దస్తం యీ సంగీతం రేడియో రూపేణ కాఫీహోటళ్ళలో, సోడాదుకాణాల్లో, కిల్లీ అంగళ్లలో, పార్కులోటల్లో వద్దని మొత్తుకుంటున్నా చెవులు గింగురుమొయ్యేట్టు వినిపిస్తున్నందువల్ల వెగటుపుట్టినపోయింది. అందువల్లయిక్కడ రుచించలేదు.

అంతఉన్నది కాబట్టి, నిప్పుతాకితే చెయికాలుతుంది అవతల అంగలార్చితే లాభంలేదు. జాగ్రత్తసుమా!

మంత్రి గోపాల్‌రెడ్డి

మంత్రి గోపాలరెడ్డిగారు 7 తేది రాత్రికి నెల్లూరు చేరి 10 తేది సాయంత్రం వరకు వుంటారు.

నీటిమట్టం.

పెన్నానది ఆనకట్టవద్ద నీరు ఆనకట్టక్రింద 5. 1 అడుగులలోతున వున్నది.

నెల్లూరుచెరువులో 10¾ అడుగుల నీరువున్నది.

బజారుధరలు.

మొలగొలుకులు	పు॥ 1కి		రు 160-0-0
కేసర్లు దిలపని		..	130-0-0
రాసులు		..	185-0-0
		గ్లాకు ధర	రు 225-0-0
జొన్నలులేవు.			
పులవలు		మ 1-కి రు	18-9-0
పిల్లిపెసర		..	10-8-0
పెసలు		..	21-0-0
కందులు		..	18-0-0
మినుములు		..	20-0-0
మిరపకాయలు	దేశవాళి	మ 1-కి రు	22-0-0
		వీశ 1-కి	2-14-0
	గుంటూరువి	మ 1-కి	18-0-0
		వీ 1-కి	2-0-0
	ఉత్తరాదివి	మ 1-కి	12-0-0

ఉప్పుధర జాస్తిగా అమ్ముతున్నారు. విచారించే దిక్కులేదు.

బంగారం (మద్రాసుధర)	సా॥ 1కి	రు 72- 8-0
వెండి	తులం 1కి	1-12-0

సవరణ

హరిజన బాలుర హాస్టలు ప్రవేశ పరీక్ష విషయమున 3, 4, 5 ఫారముల విద్యార్థులకు మాత్రమే అని గత 30 తేది పత్రికలో పొరపాటుగా పడినది అది 1, 2, 3 ఫారముల విద్యార్థులకు మాత్రమే అని పాఠకులు గమనించవలెను. 15 తేది సా. 3 గం॥కు ప్రవేశ పరీక్షలు జరుపెదరు.

కాని అమ్మలమైన ఆరవనోరు, సిసీమాపాటలు గాని, హిందూస్తానీబప్పాలుగాని, రుచించే తావీలు గాని, పాడకపోవడంగూడా అరుచికి కారణమే, మరి విన్న పెద్దవరపు పిచ్చిరెడ్డిలాంటి పెద్దమనిషిన్ని, శ్రీమాన్ పత్రి రంగయ్యవంటి సకల రెడ్డియువకప్రియుడున్నూ పాడమన్న పాటపాడక పిల్లను రిజానరీ వెయ్యడంగూడా అరుచికరంగానేవున్నది. నియమనిగ్రహధురీణ పొన్నలూరు లక్ష్మీనర్సారెడ్డిగారు మాటిమాటికి ఆమెచెవులో యేదోపూరడం, ఆయన ఒక్క చిరునవ్వు నవ్వడం అదిమాత్రం ప్రసన్నవదనంద్యామే అన్నట్లు రుచించిందని యువకశ్రేష్ఠులు.

* * *

డ్యాన్సు.

ఈ పెండ్లిలో ఎక్కువ ఆకర్షణీయంగా వుండినది తిరువాన్కూరు సోదరీమణుల భరతనాట్యం.

లలిత — పద్మినుల నాట్య భంగిమలు పండిత పామర జనాదరణీయంగా వుండినవి. ఒక్క ప్రాణిగూడ పెదవి విరవలేదు. వారు ప్రదర్శించేసిన శ్రోత్రం రసవత్తరంగా వుండినంతన వ్యర్థతీరమే కనిపించలేదు, గోపికావస్త్రాపహరణం, మధురానగరిలో, కాళీతీవర్ణం, పాములవాడు, మన్మథ దృశ్యాలు మరీ రసవత్తరంగావున్నవి. ఒకసీనుకు ఒకసీనుకు మధ్య కడికమైనా విరామంలేకపోవడం, పోజింగ్, మంచి ఆర్కెస్ట్రా, యివన్నీ మెప్పవలసిన గూర్చినవి లలినయము, వృత్యము ప్రతిభావ్యితమై ప్రాచీన భారతీయ సాంప్రదాయ విజ్ఞానానికి దోహదమిచ్చినవి. తిరువాన్కూరు రాజాస్థాన నాట్యాచార్యునికి శిష్యులుకావడం. అఖిలభారత విస్తృత నాట్యవిద్యాచార్యకృత 'కల్పన' ఫిలిములో తారలుకావడము. వీరి విజ్ఞానానికి మెరుగుపెట్టినవి. ఆదృశ్యాన్నిచూచి నామట్టుకు నేను ముగ్ధుడ్నైపోయాను. ఈమధ్య యింతమాత్రపు రుచిగల సాత్వికమైన నృత్యం దర్శించలేదంటే నమ్మండి.

ఈ నాట్యదర్శనానికి నెల్లూరునుండిగూడా పొర్లబడి వచ్చారు. కాని అసందిలి అహూయమానులకే చాలదు ఇక అనాహూయులకంతా అవకాశం కలగలేదంటే ఎవరితప్పు! లాఠీచార్జి జరగలేదేగాని అంతటి ఉపద్రవంమాత్రం ప్రతిక్షణం కనిపిస్తూనే వుండినది, మొత్తానికి పోలీసులు - కొందరు కర్రపెత్తనగాండ్లు - బలగాలు. ఆప్రజాసమూహాన్ని అతికష్టకార్యక్రమాన్ని చక్కగా జరిగేట్టుచేశారు. అయినా కొన్నివేలమంది చూడలేకపోయినారు.

ఇంతా వారికిచ్చినకట్నం రు 1100 లు మాత్రమే, ఎలెక్ట్రిసిటీఏర్పాట్లు,పరికరాలు, అపీలుమర్చేపనివాళ్లు, అంతా వారితోకూడానే తెచ్చుకున్నారు. కావున వారి ఖర్చులక్రిందనే నగం అయిపోయివుంటుందిపాపం!

కస్తూరీదేవి విద్యాలయ సహాయార్థం వీరి భరతనాట్యం నెల్లూరులో త్వరలోనే వుంటుంది. కావున అప్పుడు అందరూ దర్శించవచ్చులేండి.

భోజనఏర్పాట్లు.


ఏర్పాట్లన్నీ చాలా బాగున్నవిగాని ఆ మద్రాసు వంటవాండ్లకంటె మన తమ్మగుంట బ్రాహ్మణులు గాని, పాళెము వంటవాళ్లుగాని అయితే బాగుండునని కొందరన్నారు.

బుచ్చిలోను, వెల్లోపాళెములోను, భోజనము బాగున్నది, కోవూర్నే భరతనాట్యము బాగున్నదన్నారు భోజనప్రియులైన యెల్లమంద. ఆరాత్రి పల్లీ యున్నవికాబట్టి బాగున్నదన్నారు మరొకమిత్రుడు. మొత్తానికి దర్జాగా, త్యాగంగా ఖర్చుపెట్టి పెళ్ళిచేశాననే నేనంటాను.

మరొకమాట:- ప్రతిపెళ్ళిలోను యీ వెజిటబుల్ పలావు ఆధారం తప్పటంలేదు. మనవాళ్లంతా ఒకర్నిచూచి ఒకరు చేయడమేగాని దాని ఆదిక్యాన్నిబట్టి కాదు. ఎవరైనా ఒక పెద్దరైతు దాన్నితప్పిస్తే యింకెందరూ తప్పిస్తారు. మొత్తానికి అదంత ప్రశస్తం కాదనే చాలామంది లోలోపల అభిప్రాయం.

ఒక్క పెళ్ళిపుణాలకోనే వ్రాస్తూ హానికి. ఇక సెలవు.

Just Arrived
'EBERHARD' U. S. A.
PENCILS
Trade enquiries are solicited
ELEGANT STORES
TRUNK ROAD
NELLORE



శ్రీవిస్ ఆమ్లా
తలనూనె
తలవెంట్రుకలను వృద్ధిచేయును దట్టముగాను పెంచును
MANUFACTURERS: SRIVIS PERFUMERY WORKS.
S. VISWANADHAM & Co. 44-BUNDER ST, G.T. MADRAS.

★ నూతనప్రణాళికపై ప్రముఖుల అభిప్రాయాలు ★



వైస్రాయి మౌంట్‌బాటన్

బ్రిటిష్ ఇండియా ప్రభుత్వాధికారం కొత్తగా ప్రభుత్వానికిగాని, ప్రభుత్వాలకిగాని, లేదా రాజ్యాధికారాన్ని ఇప్పుడే అప్పగించి, తగు ఏర్పాటులు జరిగినంతనే ఆ ప్రభుత్వానికి, లేదా ప్రభుత్వాలకు అధినివేశ ప్రతిపత్తి ఇవ్వవలెనని తాను చేసిన ప్రతిపాదనను బ్రిటిష్ ప్రభుత్వంవారు ఆమోదించారని, కొద్ది నెలలలోనే ఈ ఏర్పాటులన్నీ జరుగగలవని తాను విశ్వసిస్తున్నట్టు పేర్కొని, ఇవి పూర్తి అయిన తర్వాత, ఇండియామంత్రి కార్యాలయంలో పనివుండదు గనక, దానిస్థానంలో ఇండియా, బ్రిటనుల భావి సంబంధ బాంధవ్యాలకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణకు వేరే ఏర్పాటులను చేయవలసి వుంటుందని, ఇండియా ప్రభుత్వం, దేశవిభజన జరిగితే, ఇండియా ప్రభుత్వాలు, తమ మధ్యనేమి, బ్రిటిష్ కామన్‌వెల్త్‌లోని ఇతర రాజ్యాలలోనేమి తమ భావి సంబంధ బాంధవ్యాలను నిర్ణయించుకొనడానికి ఇప్పటి ఏర్పాటులు ఏమాత్రం అభ్యంతరకరం కానేరవని, భారతదేశంలోని అన్నివర్గాల యోగక్షేమాలను సంరక్షించడానికి అమోఘ్య ప్రణాళికను మించిన ఉత్తమవిధానాన్ని నిర్ణయించలేనని భావిస్తున్నానని అయితే, అమోఘ్య ప్రణాళిక విషయమైగాని, భారతదేశ సమైక్యతను కాపాడగల మరి ఏ ప్రణాళిక విషయమైగాని, ఒక సమాధానాన్ని నేను సాధించలేకపోయినానని తెలపడానికి చింతిస్తున్నాను అని చెప్పి, దేశ విభజనకు అంగీకరిస్తే, రాష్ట్రాల విభజనకూడా అనివార్యమని అంగీకరించక తప్పదని వైస్రాయి అన్నారు.

గాంధీజీ



గాంధి మహాత్ముడు, విభజించబడిన భారతదేశభాగాలు రెండూకూడా కలసి సమైక్యం కాక మానవని, తన మధ్యరవిశ్వాసాన్ని ప్రకటించారు.

ఇప్పుడిక మిస్టర్ జిన్నా అభీష్టం పూర్తిగా నెరవేరిందిగనక, బ్రిటిష్ వారితో నిమిత్తంలేకుండా ఒక పరిష్కార మార్గాన్ని అన్వేషించే నిమిత్తం కాంగ్రెసును, ఇతర రాజకీయపార్టీలనుఆహ్వానించి ఒక సమావేశం జరపవలసిందని మిస్టర్ జిన్నాకు విజ్ఞప్తి చెయ్యదానికి తాను నిశ్చయించుకొన్నాననికూడా ప్రకటించారు.

పండిట్ జవహరలాల్ నెహ్రూ



ఒకచెడు, ఒకమంచి—ఇదే బ్రిటిష్‌ప్రభుత్వపు కొత్తప్రణాళికపై పండిట్ నెహ్రూ ప్రసంగంలో చేసిన వ్యాఖ్య సారాంశము.

స్వతంత్ర, అఖండ భారతవర్షంకోసం కృషిచేసిన వారికి దేశవిభజన జరగడం అతి బాధాకరం కాక తప్పదని పేర్కొని, అయినప్పటికీ, ప్రస్తుతపు ప్రణాళికద్వారా సంపూర్ణ స్వాతంత్ర్యందిశలో మనం పెద్ద అడుగు వేయవచ్చునని,

తాము కొత్తప్రణాళికను ఆమోదించినామనిచెప్పి, ఇది దేశచరిత్రలో చాలా గొప్పసంఘటనగనక, తమ నిర్ణయాన్ని ధ్రువపరచవలసిందిగా అఖిలభారత కాంగ్రెసు కమిటీని కోరగలమని,

క్రొత్త దృక్పథంతో కొత్తకృషిని ప్రారంభించాలని, చిత్తస్థైర్యంతో, దీక్షతో దాన్ని కొనసాగింపాలి.

దౌర్జన్యకృత్యాలను నిరోధించడంలో భారతప్రభుత్వం దృఢనిశ్చయంతో వున్నారనిచెప్పి, ఇప్పుడుగాని ఇకముందుగాని రాజకీయ ప్రయోజనాలను దౌర్జన్యంద్వారా సాధించడం సాధ్యపడబోదని,

ఇంగ్లండ్‌తో భావి సంబంధ బాంధవ్యాలనుగురించి ప్రస్తావిస్తూ, గతాన్ని విస్మరించి, పరస్పర స్నేహ సహకారాలు ప్రాతిపదికలుగా వ్యవహరించగలమని ఉద్ఘోషించారు.

జిన్నా సాహెబ్

అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ జిన్నా ప్రసంగంలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రణాళికను గురించిన అంతిమనిర్ణయాన్ని జూన్ 9 వ తేదీని సమావేశం కాబోయే ముస్లింలీగ్ కౌన్సిల్ చెయ్యవలసివున్నదని, అయితే తనకు తెలిసినంతమట్టుకు ఢిల్లీలోని లీగ్ వర్గాలవారి వైఖరి ఆశాజనకంగానే కనబడుతున్నదని,

నూతన బ్రిటిష్ ప్రణాళికలోని కొన్ని ప్రధానాంశాలు అంగీకార యోగ్యంగాలేవని, దీనిని ఒక రాజీ విధానంగానో, పరిష్కార మార్గంగానో ఆమోదించడం విషయం నిశ్చయించుకోవలసి వున్నదని, ఏమైనా లీగ్ కౌన్సిల్ చెయ్యబోయే నిశ్చయాన్ని తాను ముందే అకట్టి చెప్పదల్చుకోలేదని కానన్నాళ్లం మనోధైర్యాన్ని విడవకుండా సహాయం రాష్ట్రీ ముస్లింలీగ్‌ను కోరుతూ, దేశంలో శాంతిభద్రతలకు భంగం ఆపాదించకుండా ప్రవర్తించవలసిందని అన్ని మత వర్గాలవారికి, ముఖ్యంగా భారతీయ ముస్లిములకు విజ్ఞప్తిచేశారు.

సర్దార్ బలదేవ్‌సింగ్

తాత్కాలిక ప్రభుత్వంలో రక్షణ శాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్ బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన పరస్పర వైరుధ్యంగల కోరికలను తీర్చడానికి మధ్యమార్గాన్ని అనుసరించినదన్నారు. ఇది సమాధానం పొసగదంటాడని, ఏవర్గంవారినీ, ముఖ్యంగా సిక్కులను, ఇది సంతసింపచెయ్యదంటేని బలదేవ్ సింగ్ అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటనను ఈ అభిప్రాయంతో మాత్రమే సంగ్రహించమని సలహా యిస్తూ, వెగత్యంతరము లేనందున దీన్ని ఆమోదిస్తున్నామన్నారు.

వేరుశెనగ : దాని ఉపయోగములు

కె. వి. యస్. కృష్ణమూర్తి,
రసాయన శాస్త్రోపన్యాసకుడు,
కళాశాల. నెల్లూరు.

★

వేరుశనగ ఒక ముఖ్య ఆహారపదార్థమను విషయము అందరకు తెలిసినదే. ముఖ్యముగా, మన రాష్ట్రపు పనివారలకు వేరుశెనగవంటి వుపయోగకరమైన, వుత్తమమైన తినుబండారము మరొకటి దొరకదు.

వేరుశెనగ అత్యుత్తమమైన ఆహారపదార్థములలో నొకటని మహాత్మాగాంధీగారు అనేకమార్లు సూచించుటయేకాక "హరిజన" పత్రికలో కూడ దాని విషయమే అనేక వ్యాసములు ప్రచురించిరి. వృక్షశాస్త్రజ్ఞులు, వ్యవసాయ పరిశోధకులనేకులు, ఈ చెమురు గింజల ఆహార ధర్మముల బట్టి ఇవి చాల వుపయోగకరమైన ఆహారమని చెప్పుచునేయున్నారు. వృక్షశాస్త్రం ప్రకారం వేరుశెనగమొక్క, చిక్కుడు, యంపలి, పిలి, జిలుగు మొక్కలవలెనే నత్రజనిపూరితమైనటువంటి జాతికి చెందియున్నది.

శాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం ఈ మొక్క ప్రప్రథమమున దక్షిణ అమెరికాలోనున్న బ్రెజిల్ దేశమునుండి పరదేశములకు పోర్చుగీసువారిచే తీసుకొనిరాబడినదని తెలియుచున్నది. హిందూదేశములో దీని అధికృతను జూచినచో ప్రతివారు ఆశ్చర్యపడకతప్పదు. వేరుశెనగ వ్యవసాయము మన దేశములో క్రీ. శ. 1800 ప్రాంతమున మొదలిడినదని చెప్పుదురు. అందువలన ఈ పంట మన దేశమునకు క్రొత్తదనియే కొందరి అభిప్రాయము. ఎరువు బాగావేసిన సాధారణభూమియందు ఈ పంట విస్తారముగపండును.

చమురుగింజల ఉత్పత్తిలోను వాటిని పరదేశములకు ఎగుమతి చేయుటయందును హిందూదేశము ప్రపంచములో పేరు ప్రఖ్యాతిగాంచినదని నిస్సందేహముగాచెప్పవచ్చును. కాని అన్ని గింజలలో వేరుశెనగ అగ్రస్థానము పొందుచున్నది. ఏలననగా ప్రపంచములో పండు వేరుశెనగ 6 కోట్ల టన్నులయిన ఎడల మన దేశములో మాత్రము ఏడాదికి 3 కోట్ల టన్నులు పండింపబడుచున్నది. హిందూదేశపు వేరుశెనగ ఎగుమతికి ఇతర దేశములు పోటీ సలుపుచున్నవి. అట్టిదేశాలలో పేర్కొనతగినవి పశ్చిమ ఆఫ్రికా, ఈస్టుయిండీస్.

వేరుశెనగ విత్తనములోనుండు నత్రజనిలో 100కి 90 పాళ్లు వుపయోగింపదగిన 'ప్రోటీన' పదార్థముగు నున్నది. అందువలననే వేరుశెనగ, బలవర్ధకమైన ఆహారము. సాధారణముగ వేరుశెనగపప్పును గానుగ ఆడి చమురుతీయుదురు. కాని యంత్రసాధనముంచే చమురు అధికముగ తీయబడుచున్నది. చెన్నరాజధానిలో అనేకచోట్ల ఈ యంత్రపద్ధతి నవలంభించి చమురును గింజలనుండి తీయుచున్నారు. ఈచమురు అధికముగ ఉపయోగింపబడుటయేగాక, అనేక రసాయనిక పరిశ్రమలకు మూలపదార్థమగుచున్నది. అట్టి పరిశ్రమలలో—సబ్బుతయారుచేయుట, డాల్డా మొదలగు నూతన నేతులను తయారుచేయుట, మైనపు వస్తువులపరిశ్రమ, చాల ముఖ్యమైనవి. శెనగనూనె వేరుగ అమ్మబడుటయేగాక, ఇతర విలువైన నూనెలతో కలిపికూడ అమ్మబడుచున్నది.

నూనె తీసినతర్వాత వచ్చునట్టి 'పిండి' యందురు. వేరుశెనగపిండి అత్యంత వుపయోగకరమైన మూలపదార్థము. కొన్నిపరిశోధనలకు, పరిశ్రమలకు ఈపిండియే ఆధారము. కాని ప్రస్తుతము మన దేశములో దీనిని విస్తారముగ రసాయనిక పరిశ్రమలలో నుపయోగించుటలేదు. నూనెలనుండి తీసినటువంటి పిండిలో నువ్వులనూనెపిండిమాత్రము తినుటకు తగియున్నది. సేవించుటకు రుచికరముగ నుండునుగాని అనేకులు బెల్లముతోను, పంచదారతోను కలిపితిందురు. పశువులకు నూనెపిండ్లనుపెట్టుట మన దేశములో సహజము. పత్తిపిండి ముఖ్యముగ అట్టివానిలో నొకటి. నూనెపిండ్లలో తెలికపిండి, వేరుశెనగపిండి, పత్తిపిండి, విప్పపిండి, గానుగపిండి, ఆవిశెపిండి, ఆముదపుపిండి, అవపిండి మొదలగునవి మన దేశములో విస్తారముగ దొరుకుచున్నవి. కాని వాటి ధర్మములు, వుపయోగములు పూర్తిగ ఇప్పటివరకు విశదపరుపబడలేదు. వీటి ఉపయోగములు అనేకులకు తెలియనే తెలియవు; శాస్త్రజ్ఞులలోకూడ కొద్దిమందికిమాత్రమే తెలియును. కొందరు రసాయన శాస్త్రజ్ఞులు నూనెపిండ్లలోని ఉపయోగాలను ప్రపంచానికి చాటదలచి ప్రస్తుతము పరిశోధనశాలలలో పనిచేయుచున్నారు.

1820 క్రీ. శ. పూర్వము ముఖ్యముగ వేరుశెనగ పిండియొక్క రసాయనిక స్వభావము, ధర్మములు ఎవ్వరికినితెలియవు. కాని అంతకు పూర్వమే వేరుశెనగనుండి, నకిలు వెన్న తయారుచేయుట పాశ్చాత్యదేశాలలో కొందరికి తెలిసియున్నది. వెన్న మొదలయినవాటిని తయారుచేయుటకు వేరుశెనగలోని నత్రజనిభాగము అనగా ప్రోటీన చాలముఖ్యము, ఈ ప్రోటీనపదార్థమును దృఢముగ, నిస్సందేహముగ విశదీకరించినది ఇటీవలనే. పాశ్చాత్య శాస్త్రజ్ఞులు అనేకులు ఈ శతాబ్దములో పలు విధముల పరిశోధనగావించి వేరుశెనగపిండియొక్క చరిత్రను వృద్ధిపరిచిరి. ప్రస్తుతము మనదేశమున "బోర్డు ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్" వారి ప్రోత్సాహముచే అనేక పరిశోధనాగారములలో ఉపయుక్తమైన పరిశోధనలు జరుగుచున్నవి

ఇప్పటికి దాదాపు మున్నదేండ్లక్రితము జాన్స్ జోన్సులను ఇరువురు శాస్త్రజ్ఞులు వేరుశెనగపిండి పరిశోధనలగావించి, దానిలో రెండు ప్రోటీన్లున్నవని స్పష్టముగ కనుగొని వాటి ఉపయోగములను నిరూపించిరి. అప్పటినుంచి ఇప్పటివరకును ఈ ప్రోటీనయొక్క ఉపయోగాన్ని నిరూపించుటకు అనేక రసాయనిక, వ్యవసాయ పరిశోధకులు శ్రద్ధతీసుకొనుచున్నారు. వేరుశెనగ పిండిలో 100కి సుమారు 40 భాగములు ప్రోటీనకలదు. ఇతర పిండ్లలో ఇన్ని పాళ్ళు నత్రజని. ప్రోటీన రూపకముగ వుండుట అరుదు. కావుననే వేరుశెనగయొక్క ఆహారప్రాముఖ్యత మరొకదానిలో కానవు.

ఈ ప్రోటీన పదార్థమే అనేకములగు పరిశ్రమలకు మూలాధారము. నకిలు వెన్న, పాలు తయారుచేయుట, ప్లాస్టిక్స్ అనగా రబ్బరువంటి పదార్థముల తయారుచేయుట, బ్రసులకు కావలసిన జిగురు మొదలయిన పరిశ్రమలలో ఉపయోగపడుచున్నది. ఈ ప్రోటీనునుండియే నార, నూలు, సిల్కు మొదలగువాటిని తయారుచేసి బట్టలు నేయుచున్నారు. ముఖ్యముగ ఈ ప్రోటీనునుండి, ప్లయివుడ్ మొదలగు వంటపరిశ్రమలకు కావలసిన బంకను తయారుచేయవచ్చును. యిన్ని వుపయోగములుగల 'వేరుశెనగ' ప్రస్తుతము అమెరికాలో తప్ప మరొకదేశములో పరిశ్రమలందు వుపయోగింపబడుటలేదు

పై నుదహరించిన పరిశ్రమలన్నింటికిని వేరుశెనగపిండియేగాక, అనేక రసాయనిక పదార్థములు కూడ కావలసియున్నది. అట్టి పదార్థము ప్రస్తుతము మనదేశములో లేకపోవుటయేగాక తయారుచేయుటకు తగిన సౌకర్యములుకూడలేవు. కావుననే కేవలము రసాయనిక పదార్థముల నుపయోగించి ప్లాస్టిక్సు అనగా రబ్బరువంటి పదార్థములు, సెల్యులాయిడ్, బేకలైటు, నైలాన, పర్స్పెక్సు మొదలయిన వాటిని తయారుచేయుట నంభవిశానివని. ప్రస్తుతము మన్లడను ఏలననగా వీటికి కావలసిన మూల రసాయనికములు, తదితర వస్తువులు, తయారుచేయుటకు తగిన యంత్రసామగ్రి, కావలసినంత విద్యుచ్ఛక్తి లేకపోవుటయే. కాని, ఇకముందు గవర్నమెంటువారి యుద్ధానంతర ప్రణాళికంప్రకారం, అనేకములగు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను నిర్మించినచో మనదేశమందుకూడ ఇట్టి పరిశ్రమలకు రావుగందని శాస్త్రజ్ఞుల ఏకాభిప్రాయము.

నరిహద్దురాష్ట్రంలో శాసనోల్లంఘనం విరమింప చెయ్యమని ఆ రాష్ట్రీ లీగ్ అధ్యక్షుడు ప్రకటించారు.

ధ్రువుఁడు—ప్రహ్లాదుఁడు

—శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు.

శ్రీరంగరాజ పురస్థ కోదండరామస్వామి దేవాలయములో 'పోతన భక్తబృందమువారు సప్తాహదీక్షతో జరిపిన 'మహాకవి పోతన జయంతి' సందర్భమున శ్రీ దుర్భా సుబ్రహ్మణ్య శర్మగారు గావించిన ఉపన్యాసముయొక్క సంగ్రహము. సం॥ జ. రై.

వ్యాసభగవానుఁడు ధ్రువప్రహ్లాదుల నిద్దరనైనెండ్లవాండ్రగానే మనమెదుట ప్రవేశపెట్టినాఁడు. తల్లిచేత వలంకృతుఁడై చదువుకొనుటకు గురుకులమునకుఁ బోవుచున్నవాఁడు ప్రహ్లాదుఁడు. సవతితల్లి దుత్తరంకః గుసినుఁడై యరణ్యగమనోన్ముఖుఁడైనవాఁడు ధ్రువుఁడు. ఇద్దరకును ఉపదేష్ట నారదుఁడే. ప్రహ్లాదునకు గర్భమునకనే ఉపదేశము; ధ్రువునకు పంచవర్షప్రాయమున. ప్రహ్లాదునకు తత్త్వోపదేశము ధ్రువునకు మంత్రోపదేశము 'ఓం నమో భగవతే వాసుదేవాయ' 'వాసుదేవస్సర్వమితి' యనితెలిసికొన్నవాఁడు ప్రహ్లాదుఁడు. భేదదర్శియై సవతిమాతృకృతపరాభవ మింగ సహింపలేక పాళ్ళయించుకొన్నవాఁడు ధ్రువుఁడు. ప్రహ్లాదుఁడు సిద్ధుఁడై ప్రపంచ ముద్ధరింపవచ్చిన భక్తవతంసుఁడు. దురాపమైన కోరికయును శక్తికి సాధ్యమని నిరూపింపవచ్చినవాఁడు ధ్రువుఁడు. ప్రహ్లాదుఁడు నిష్కాముఁడు. ధ్రువుఁడు సకాముఁడు. ప్రహ్లాదునిపోరువ యంతయు ప్రాగ్జన్మముల జరిగిపోయినది ధ్రువునిది మనకన్నులయెదుట జరుగుచున్నది. మానావమానాదిద్వంద్వములను సహింపుమన్న నారదునిమాట ధ్రువునకు రుచింపలేదు. ప్రతీకారచింత దుర్నివారముగా నున్నదని విన్నవించుకొన్నాఁడు ధ్రువుఁడు. కానిమ్మన్నాఁడు నారదుఁడు. ప్రతిపక్షివాసన యింతగాఢముగా నున్నచోట శమము దుర్లభ మనిచెప్పినాఁడు ధ్రువుఁడు. ఆమాటలోని సత్యము గ్రహించి యుపదిష్టవ్రతమైనమహామంత్రము నుపదేశించినాఁడు నారదుఁడు. ప్రహ్లాదుఁడు తండ్రివంటి ప్రభూతయాతనల నన్నింటి నోర్చినాఁడు. ధ్రువుఁడు పినతల్లిమాటలకే దద్దరిల్లిపోయినాఁడు. ఇట్టిది పీఠికత్రవరిపాకము. ఇక్ష్వాకుల తిబలవంతులే. ఒకఁడు స్వాయంభువుమనువునకు మనుమఁడైన, ఒకఁడు కశ్యపప్రజాపతి పౌత్రుఁడు.

ప్రహ్లాదుఁడు సోపానముల నన్నింటి దాటి హర్మ్యాగ్రము చేరిన యాత్రికుఁడు. ధ్రువుఁడు నిచ్చెనకాలు మెట్టునఁ గాలుపెట్టియున్న యాత్రికుఁడు:– అమూలుంనంనకంపె నిక్కమైన యాత్రుకుఁడువుల వలననే సాధకుల మేము పొరయఁగలదని నా తలంపు. ఇంతుమించుగా మనమందఱము సకాములమే. అట్లని సిగ్గుపడనేల? 'ధర్మావిరుద్ధోభూతేషు కామోస్మి' యని కృష్ణుఁ డనలేదా? అట్టికామము తీర్చుకొనఁగోరువారికేకదా కర్మోపాసనలు విధింపఁబడినవి. అందఱును 'జ్ఞానమున' కధికారులా? కారా? అట్లున్న వది యెంతభాగ్యము? భూలోకము నాకమైపోదా? లేపటికి? మిత్తులారా? మనమందఱము సకాములము. ఆమాట నిర్వ్యళీకముగా నంగీకరింతముగాక. న్యాయ్యమైన కామ్యములు, ధర్మమైన మార్గమునఁ దీర్చుకొని వీనిలోని విష్వారతను గుర్తించినవుడే మోక్షమునకు యత్నింతముగాక. ఈలోన "పచ్చికాయతెచ్చి పండవేయ పండునా" అన్న వేమన్నమాట నాదరింతముగాక.

వాతపిత్తశ్లేష్మములు లేకుండ శరీరము లేనట్లు. సత్త్వరజస్తమస్సులు లేనియంతఃకరణము లేదు. అందు తమఃప్రకృతి అధమము, రజఃప్రకృతి మధ్యమము. సత్త్వప్రకృతి ఉత్తమము. గుణాతీతుఁడగుటయే "యాదర్శ"మైనను. పొందుత మానవుఁడు తమస్సును దాఁటవలయును. రజోరాంత్యప్రమాదముల వలన నిర్ముక్తుఁడై యుత్థానశీలుఁడు కావలయును. ఇట్టివందకు పలాశచూపి యతనిఁ 'గర్మఠుఁ'గావింపవలయుట విధి. స్వర్గాదిబ్రహ్మలోకమువఱకుఁగల మైశ్వర్య మీయుద్దేశముచేతనే వేదమున నుగ్గడింపఁబడియున్నది. ఇతని ముక్తికుసీఁజేయ సకార్యాచరణమునకుఁ బ్రేరేంచినను తప్పుకాదు. అతఁడు మొద్దువలె నెద్దువలె మాత్రము పడియుండరాదు. పనికిఁ రావించినకుమును రియు విశ్వఁడు రాజసుఁడగును, ఇరిమాత్రము ఒక్కపుట్టువున నీచేఁబోవునదా? కాదు మనము ఏపనియుఁ జేయని దర్హమ్మల నెందఱఁ జూచుటలేదు? 'రజనస్త్రుపలందుఃఖం' - రజోగుణము వర్ధిల్లుకొలఁది ఒకరుస్వార్థపరుఁడై యెన్ని యేని కార్యములఁ గావించును. ఈదశ నున్నవాఁడే మనమునధ్రువుఁడు 'అనన్యాధిష్ఠితంబు, ప్రళయకాలమునను అనశ్వరంబు నగుమహోన్నతంబగు స్థానమును ధ్రువుఁడు. శిరా? క్షత్రకుమారక? ఉత్తానపాదునికొడుకు గోరఁదగిన యుత్తమపదమునే కోరినావు॥ భగవంతుఁడు వరమిచ్చినాఁడు. తృప్తుఁడైకొన్నాఁడు. కాని, ఉత్తరక్షణమునందే, అతని కొక్కవిచారము తోఁచినది. నేఁగోరినది యేమి? ప్రసన్నుఁడైనప్రభువును 'ఏదికావలెనన్నది కోరినావనైతినఁగదా? అయ్యో! నాబుద్ధి దురాశయముచేత దూషితమైనది. ధ్రువపదవి యెంత ఉన్నతమైననైనను, విష్ణుసాయుజ్యముంటోలె నిత్యమైనది కాదు కదా అనుకున్నాఁడు. ఇదియే సత్త్వగుణముయొక్క యావిర్భావము. రజస్సులోఁ గొన్నాళ్లు బ్రాంగితర్పలమునందరి శయిద్వారములు గనుఁగొన్నవాఁడు గాని సత్త్వ మధిగమింపనేరఁడు. ఈశ్వరము గలవాఁడుఁగాని 'బ్రహ్మవిద్య' వంకారి కానేరడు. ధ్రువుఁడు పెక్కేండ్లు రాజ్యముచేసినాఁడు ఐనను, ఆ వివరము లెవరికిఁ గావలయును?

ప్రహ్లాదుని జీవితములో ఈపరిణామ మంతయు ప్రాగ్జన్మములలోనే గడచిపోయినది తెలియుఁగుగున, అందువల్లనే నృసింహుఁడు కాంక్షుఁడై యతని 'కోరుమెద్దియైనఁగుల్ల నీవు'అని ప్రలోభింపఁగా 'కామంబు వృద్ధిపొందని వరము కృపసేయుమని నృసింహమూర్తినే యతఁడు కన్నుఁ బ్రామినాఁడు. ధ్రువుఁడన్ననో, కోరినాఁడు, కోర్కి తీర్చుకొన్నాడు. ఆవలఁ చింతించినాఁడు. మనము ప్రహ్లాదునికంటె ధ్రువునికే సన్నికర్షమున నున్నాము వృద్ధిఁజేసికోర్కులు మనమునఁ బెట్టుకొని లేవట్టునటించుటకంటెను వానిం దీర్చుకొని నిర్వేదరూపమైన సంస్కారము చిత్తమున ననివార్యముగా నుదయించినప్పుడే ఆత్మవిద్యకు నుపక్రమింపవలయునని యేతత్కాథాముఖమున వ్యాసభగవానుఁడు మనల నెచ్చరించుచున్నాఁడు. 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' అన్నసూత్రమునకు'ధ్రువప్రహ్లాదచరిత్రములు' లక్ష్యములు. ప్రహ్లాదచరిత్ర చదివినవారికి ఒక్కటే ఫలము –'నిర్భయముకల్గని లోకముచేరుట.'అట్టి భయములేనిలోక మొక్కటి యున్నదాయట్టిది. అది మోక్షమునకుఁ బర్యాయపదము. ధ్రువచరిత్రము చదివినవారికో.'కేలః కామునకుఁ దేలంబును, మనఃకామునకు మనంబును, నిష్కామునకుఁ దత్త్వవిజ్ఞానంబును" ఫలంబులు ఇక్కడను, వ్యాసభగవానుఁడు సకామనిష్కాములతారతమ్యము సూచించుట గ్రహింపనగును. పురాణముల నిట్టివిమర్శదృష్టితోఁ జదివినప్పుడే అవిప్రయోజకములు, లేకున్న –నవికాకికథలు, పిట్టకథలవలె వినోదము మాత్రమొసఁగి విరమించుచున్నవి:–

—

ఫర్నీచర్ వగైరా ఏలం

ఈక్రింది సామాన్లు నెల్లూరు దర్గామిట్టలోని నెల్లూరుక్లబ్బుయందు 8–6–47 తేదీ సా॥ 5.30 కి యేలంవేస్తారు. పాట తెగినవెంటనే సొమ్ము చెల్లించాలి వస్తువుల వివరం.

12 బగ్ ప్రూఫ్‌కుర్చీలు (బర్మాటేకువి)
2 ఫ్రిగిడేర్లు
4 కుషన్‌సోఫాకుర్చీలు
6 చేతులుండే వంపుకుర్చీలు
1 గోడగడియారం
1 ఎలెక్ట్రిక్‌సీలింగు ఫ్యాన్
1 సోడామిషన్–సిలిండరుతోచేరి
1 గ్లాసుతలుపులుగల అల్మయిరా

—గౌరవకార్యదర్శి,
నెల్లూరుక్లబ్బు.

—

కష్టజీవులు

—గోపా—

చెన్నరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘం

సైసంఘం మేనెల 28 తేది సమావేశమై రాష్ట్రంలోఅంతా ఈనెల 25 తేదినుండి సమ్మె సాగించుటకు తీర్మానించారు. మలబార్ ఉపాధ్యాయులసమ్మెకు సానుభూతిగా రాష్ట్రంలోగల ఉపాధ్యాయులందరు ఈనెల 15 తేది నిరాహారదీక్షపూనాలని రాష్ట్రసంఘం తీర్మానించింది. "ప్రాథమికోపాధ్యాయుడు" అను మాసపత్రికను ప్రకటించుటకు సన్నాహాలు చేస్తున్నారట.

నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయుల సమ్మె

ఈనెల 2 తేది నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం నెల్లూరుజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్‌గారిని దర్శించి ఈనెల 25 తేదినుండి జరుగబోవు సమ్మె విషయమై నోటీసును సమర్పించారట. 1 తేది పురమందిరమున జరిగినసభలో తీర్మానించబడిన "ఉపాధ్యాయుల కోర్కెలను వెంటనే మన్నించి, సమ్మెను అరికట్టండి" అను తీర్మానమును తంతిద్వారా మద్రాసు విద్యాశాఖమంత్రిగారికి తెలిపారు.

ఉపాధ్యాయుల జీతాలహెచ్చింపు.

3 తేది మద్రాసు జార్జికోటలో గవర్నర్ అధ్యక్షతన మద్రాసు మంత్రివర్గం సమావేశమైంది. ఇప్పుడు నెలకు రు 20 తెచ్చుకొనే ఎలిమెంటర్ స్కూల్ టీచరుకు రు 30 చొప్పున యివ్వాలని. ప్రభుత్వం రు 5 గ్రాంటు ఎక్కువయిస్తుందని. పాఠశాలంలది కాదుట మిగతాదబ్బు యిచ్చితీరాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. బోర్డుక్రింద. ప్రభుత్వక్రింద పనిచేసే ఎలిమెంటరీ టీచర్ల జీతాలుకూడ మార్చబడినట్లు. ఎయిడెడ్ పాఠశాలలలోని టీచర్లకు ఎక్కువ సహాయం చేయునట్లు. ఎలిమెంటరీ స్కూళ్లలోని సెకండరీగ్రేడ్ టీచర్లకు జీతాలెక్కువచేయబడినట్లు గూడ తెలియుచున్నది.

నెల్లూరు కళాశాలోపన్యాసకుల సంఘం

ఈనెల 2 తేది జరిగిన అవసర సర్వసభ్య సమావేశంలో ఈక్రింది ముఖ్యతీర్మానాలను చేశారు— (1) కళాశాల ప్రాంతవిద్యార్థులకు. నెల్లూరుజిల్లావారికి కాలేజి ఉద్యోగాలలో మొదటిస్థానం యివ్వవలెను. (2) ఆంధ్ర విశ్వవిద్యాలయ జీతాల కమిటీవారి సిఫారసులను వి. ఆర్. కాలేజి కమిటీవారు పూర్తిగా అమలుపర్చవలెను. (3) ప్రత్యేకంగా కొంతమంది ఉపన్యాసకులకు మాత్రమే ఇంక్రిమెంట్లు, అలవెన్సులు యివ్వటంవల్ల మిగతా అధ్యాపకులలో అలజడి కలిగించుచున్నది గాన,ఆ అలవెన్సులను. ఇంక్రిమెంట్లను ఒక నిర్ణయపద్ధతిపై ఆధారపడి చేయవలసినదిగా కోరడమైనది.

శ్రీనివాస మైకాగనిసమ్మె

గని మేనేజిమెంటుకు కార్మికులకు కూలిరేట్ల విషయమై ఏర్పడిన తగాదావల్లను, ముగ్గురుకార్మికులను పనిలోనుండి నిలిపినందువలనను 100 మంది కార్మికులు సమ్మెచేస్తున్నారు. కార్మికులు గూడూరు సబ్ కలెక్టరుగారివద్దకు రాయబారంపోగా వారు త్వరలోనే సమ్మెవిషయం రాజీపెట్టుతానని చెప్పారట.

నెల్లూరుజిల్లా విద్యుచ్ఛక్తికార్మికులు

చెన్నరాష్ట్ర లేబర్‌కమీషనర్ కార్మికులకు మేనేజిమెంటుకు ఏర్పడిన తగాదాలో ఉదీర్చిన రాజీసూచనలను మేనెల 1 తేదినుండి అమలులో పెట్టవలసియున్నా వాటిని యింతవరకు ఎలక్ట్రిక్‌కంపెనీవారు అమలుజరపలేదట.

• • •

ఎలక్ట్రిక్‌కంపెనీ బిల్లుకలెక్టరు నారాయణరావును మేనేజిమెంటువారు పనిలోనుండి తొలగించారు.

చేనేతకార్మికుల స్థితిగతుల విచారణ

చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికుల వేతనాలు, ఆర్థికపరిస్థితులను విచారించి నివేదించుటకు మద్రాసు ప్రభుత్వం పచ్చయప్పకళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి. వి. నారాయణస్వామినాయుడుగారిని నియమించింది.

నెల్లూరుపట్టణ దర్జీలయిక్కట్లు.


బట్టతునకలు కొద్దిమంది దర్జీలకుమాత్రమే పంచిపెట్టి మిగతావారికి ఏమీయివ్వడంలేదని, నూలుపుండు పికటిబజారులో అమ్మకం విపరీతంగా జరుగుచున్నదని నవ్వల దర్జీసంఘం ప్రకటిస్తున్నది.

—

ఉజ్వలమైనసతీత్వము



వండలడి.గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయరోగ నివారిణి.



అరుణ యిరుబదేళ్లను పోగొట్టి, పరిపూర్ణ స్త్రీత్వమును ప్రసాదించగల స్వయం సంపూర్ణమగు ఔషధము. అట్టి దానిని విడువక సేవించినట్లయితే, మిమ్ము ఆరోగ్యవంతులను జేయుటయేగాక, మీ జీవన పరమావధియగు ఆనందా నందమును తప్పక యొసగును.

ఆయుర్వేదాశ్రమం,లిమిటెడ్.
టి-నగర్.. ..మద్రాసు.

EASTERN. 378.

WHEN NEXT AT MADRAS
ONCE STAY AT
MODEL LODGE.
185, Govindappa Naick Street
FOR
A Model meal and living.

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణి డిపో.
మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, దుర్రవాతం, దద్దు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించినది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7–0–0.
ప్యాకింగ్ పోష్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య.
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
183 కాకర్లవారిపేట, నెల్లూరు.

ఇదే అదును! * *
నూతన గృహనిర్మాణమునకు కావలసిన కలపసామాను యుద్ధకారణంగా యింతకాలము లభ్యము కాలేదు.
కాని నేడు
* మైసూరు టేకు
* బలహార్‌షా టేకు
* రోజూవుడ్డు
అంతసామాను సరసమైన ధరలకు యిస్తాము.
అక్కన వెంకయ్య & సన్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయసభ

1 తేది టౌన్‌హాల్లో జయప్రదంగా జరిగింది.

25 తేది నుండీ సమ్మె ప్రారంభిస్తారట.

నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ మహాసభ 1 తేది నెల్లూరు పురమందిరమున "జమీన్‌రైతు" ప్రధాన సంపాదకులైన శ్రీ పెళ్లకూరు గోపాలకృష్ణారెడ్డిగారధ్యక్షతన అతివైభవంగా జరిగింది.

ప్రాథమికోపాధ్యాయుల కనీస వేతనం రు 50 వుండాలని. రైల్వేకార్మికులవలెనే వీరికిగూడ రు 26 కరువుభత్తెము ఇవ్వాలని. వివిధ మేనేజిమెంట్లకు స్వస్తిచెప్పి ప్రభుత్వమే ప్రాథమికవిద్యను స్వయంగా నిర్వహించాలని. నిర్బంధోచిత ప్రాథమికవిద్యను రాష్ట్రమంతటా వెంటనే ప్రభుత్వం ప్రవేశపెట్టాలని. ఉపాధ్యాయుల పిల్లలకు ఉచితవిద్యాబోధన మున్నగు సౌకర్యాలు కలుగజేయాలని. ప్రస్తుతపు దారిద్ర్యాలవల్ల విద్యాభివృద్ధికి చక్కగా తోడ్పడడంలేదని. ప్రభుత్వం విద్యాభివృద్ధి విషయంలో కంకణంగట్టుకొని, విద్యాభివృద్ధి ప్రణాళికలను చక్కగా కొనసాగింపవలెనంటే అధ్యాపకుల క్లిష్టపరిస్థితులను కొంతైనా బాగుచేయుగల క్రొత్తజీతాల నియమావళిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని నాటి సభాధ్యక్షులైన రెడ్డిగారు ఉద్ఘాటించారు.

శ్రీ కె. యస్. సుందరరాజారావుగారు మహాసభను ప్రారంభిస్తూ, ప్రభుత్వం ఉపాధ్యాయులవిషయంలో యింతవరకు చిన్నచూపు చూచిందనియు, ప్రాథమిక విద్యానిర్వహణము ప్రభుత్వంక్రిందకు రావాలని, వారి కోర్కెలను నెరవేర్చుకొను పోరాటంలో అన్ని మేనేజిమెంట్లక్రిందనున్న ప్రాథమికోపాధ్యాయులు ఏకమై పోరాడాలని చెప్పారు.

జిల్లా అన్ని ప్రాంతాలనుండి 400 లకు పైగా ఉపాధ్యాయులు మహాసభకు వచ్చారు.

చెన్నరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయసంఘ గౌరవాధ్యక్షులు శ్రీ పెళ్లకూరు చంద్రశేఖరరెడ్డి. మద్రాసు శాసనసభాసభ్యులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య. నెల్లూరుజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ మన్నేపల్లి హనుమంతరావు. శ్రీ ముత్తరాజు గోపాలరావు. ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ రామసుబ్బయ్యగార్లు ఉపాధ్యాయుల కోర్కెలను బలపరచుచు, ప్రభుత్వం వెంటనే వారికితగిన సహాయం చేయాలని ఉపన్యసించారు. కనీస విద్యాయోగ్యతలుగల ప్రాథమికోపాధ్యాయుని కనీసవేతనము రు 50 వుండాలని, కరువుభత్తెం రు 26 లు యివ్వాలని, జిల్లా, రాష్ట్ర సంఘాలను ప్రభుత్వం గుర్తించాలని, గర్భవతులైన ఉపాధ్యాయినులకు జీతంతో మూడునెలలు సెలవు ఇవ్వాలని, ఉపాధ్యాయుల పిల్లలకు ఉచితవిద్య మున్నగు సౌకర్యములు కలుగచేయాలని, రు 18 లు కరువుభత్తెం 1944 సం॥నుండి యివ్వాలని, వివిధ మేనేజిమెంట్లను రద్దుచేసి ప్రభుత్వమే ప్రాథమికవిద్యను నడపాలని, ఉపాధ్యాయులు ఎన్నికలలో పాల్గొనుటకు హక్కు ఇవ్వాలని, చెన్నరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘం వారి ఆదేశానుసారంగా ఈనెల 25 తేదినుండి సమ్మె సాగించాలని మున్నగు ముఖ్యతీర్మానాలు చేశారు.

సాయం కాలం 6 ఘం॥లు పురవీధులగుండా తమ కనీసకోర్కెలనినాదాలు చేస్తూ ప్రాథమికోపాధ్యాయులందరు దాదాపు ఉత్సవమును తీసుకెళ్లుచుండగా పురజనులు తమ సానుభూతిని అప్పటి కప్పుడే తెలియచేశారు. ఆ తర్వాత బహిరంగసభలో చెన్నరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘకార్యదర్శి శ్రీ రామస్వామిగారు ఉపన్యసిస్తూ, ఈనెల 25 తేది రాష్ట్రంలోఅంతా జరుగబోవు సమ్మెకు అందరూ సిద్ధంగావుండాలని, తమ పోరాటంలో యేత్యాగము చేయుటకైనా వారు వెనుదీయగూడదని, మందారు టీచర్లకు సానుభూతిగా ఉపాధ్యాయులందరు ఈనెల 16 తేది నిరాహారదీక్ష పూనాలనిచెప్పారు.

జిల్లాసంఘానికి శ్రీ వి. వాసుదేవరావు. శ్రీ టి. సుబ్బయ్యగార్లు అధ్యక్షకార్యదర్శులుగా, 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

— మావిలేఖరి

పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ముల విముక్తులచేస్తుంది. దిగులు పడవలసినపనిలేదు. వారంమందు రు. 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు

(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు

రంగారాయపురం రైతులదుస్థితి

(11-పేజి తరువాయి)

లోనూ; కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసాయిటీలోనూ: రంగారాయపురం ప్రజలు చేరుటకు అవకాశం కలుగజేస్తూ వారికి వాటిపరిపాలనా విధానంలో కొంతవరకూ అవకాశం యేర్పరుచుటకు, వాటి వార్షిక ఎన్నికలు త్వరలో జరిపించుటకు వుత్తరవులు జారీ చేయించ వలెననిన్నీ.

5. విద్యాహీనతలోనూ, అజ్ఞానాంధకారంలోనూ, మునిగియున్న యీ గ్రామంలో ఒక ఎయిడెడ్ యెలిమెంటరీ పాఠశాల స్థాపించుకొనుటకు వుత్తరవులు జారీ చేయించ వలెననిన్నీ.

గుళ్ల సీతారాంపురం రైతులు ముఖ్యంగా శ్రీరావు సత్యనారాయణరావుగారు వారి అనుచర బృందము రంగారాయపురం రైతులపై దినదినం జరిపించుచున్న అక్రమ చర్యలను వెంటనే పరిష్కరించుటకు ప్రభుత్వం, బొబ్బిలి జమీందారుగారు పూనుకొని త్వరలో తగిన చర్య తీసుకొనవలెనని తిరిగి మనవిచేయుచున్నాము; లేనియెడల పరిస్థితులు చెయిజారి మిక్కిలి విషమ పరిస్థితులు యేర్పడగలవు.

బస్ సర్వీసుల గోల

కలువాయిబస్సు

నేను తే 27—5—47 దీ కలువాయి టపాలుబస్సులో నెల్లూరులో వుదయం 8-30 గంటలకు వచ్చి స్టాండుమీదనుండి 10 గం టలకు బయలుదేరే స్పేర్‌బస్‌లో ఎక్కితే రాత్రి 8-30 గం. లకు కలువాయి చేరింది. టపాల్ బస్సే యీ విధంగావుంటే ఇక సాధారణబస్సుల గతి ఏవిధంగా వుందో దేముడికే ఎరుక.

ఎ. సుబ్రహ్మణ్యం.

ప్రయాణీకుడు.

రైతాంగ విద్యాలయ ప్రారంభోత్సవం



శ్రీ కందుల ఓబులరెడ్డిగారు

చిత్తూరుజిల్లా దిగువమాఘంతవగిరిలో బ్రహ్మాండ సన్నాహములతో యేర్పరచిన ఆంధ్ర రైతాంగవిద్యాలయం, ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారిచే ప్రారంభింపబడింది.

రెండువందలమంది విద్యార్థులు హాజరయ్యారు ఐదువందలమంది వాలంటీర్లు ఐదువేలమందిప్రజలు అఖండస్వాగతమిచ్చారు.

శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ఆంధ్ర రా కాం. ఉపాధ్యక్షులు. శ్రీ పొంకం రామచంద్రారెడ్డి. ఆం. రా. కాం. కార్యవర్గసభ్యులు. శ్రీ శ్రీరాములురెడ్డిగారు చిత్తూరుతాలూకా కాంగ్రెసుఅధ్యక్షులు. శ్రీ పి. రాజగోపాల్‌నాయుడుగారు చిత్తూరుజిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సోము రామరెడ్డి జిల్లా రైతుకాంగ్రెస్ కార్యదర్శి) ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

శ్రీ కందుల ఓబులరెడ్డిగారు త్రివర్ణపతాకాన్ని యెగురవేశారు. శ్రీ కె. నరసాగారు స్వాగతపత్రం చదివారు. శ్రీ సోము రామరెడ్డిగారు నాయకుల్ని ప్రజలకు యెరుకపరచారు. శ్రీ యం. జేకబ్ వెంకమ్మగారు జాతీయగానం చేశారు.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడుగారు ఆంధ్రరైతాంగ విద్యాలయ విజయాన్ని కాంక్షిస్తూ శ్రీ ఆచార్యరంగాగారు, శ్రీ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులుగారు పంపిన సందేశాలను చదివారు.

శ్రీ కందుల ఓబులరెడ్డిగారు సన్మానపత్రానికి సమాధానంచెబుతూ, 48 జూన్‌లో బ్రిటిష్‌ప్రభుత్వం పోతున్నదనియు దేశాన్ని రక్షించుకోడానికి ఆర్థిక రాజకీయ, సాంఘిక, నైతిక, వైజ్ఞానిక రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకరావడానికి చాలినంత శక్తి ఇవ్వడమే విద్యాలయ ముఖ్యోద్దేశమని సూచిస్తూ, వివిధజిల్లాలనుండివచ్చిన విద్యార్థులు యిక్కడి సహజీవనమును ఆదర్శంగా వుంచుకోవాలని చెప్పారు. ఇంత వ్యయప్రయాసలకోర్చి విద్యాలయాన్ని యేర్పరచిన జిల్లా రైతుకాంగ్రెస్‌వారికి ధన్యవాదాలర్పించారు.

విద్యాలయానికి ప్రిన్సిపాలుగా శ్రీ పి. తిమ్మారెడ్డిగారు వుండటం అదృష్టమన్నారు.

గాంధీగారి అహింసా సిద్ధాంతాన్ని ఆచరణలో వుంచి, రైతు కూలీ ప్రజారాజ్యంకోసం అందరూ త్యాగంచేయాలంటూ రంగాగారి ఆశయాలను ఆదర్శంగా వుంచుకోవాలంటూ విద్యార్థుల కర్తవ్యాలను గురించి ఉపన్యసించారు.

శ్రీ పి. తిమ్మారెడ్డిగారు. ఆచార్య రంగాగారు పల్లెసీమల్లో రత్నాలవంటి ప్రజాసేవకుల్ని సృష్టించారనియు. నేడు కాంగ్రెస్‌లో పదవుల వ్యామోహం ప్రబలిపోయిందనియు, ప్రతి విద్యార్థియు వాస్తవిక ప్రజాసేవకుడు కావలయుననియు రంగాగారి రైతు కూలీ ప్రజారాజ్య ఆశయాలను విమర్శించడం విచారకరమనియు డాక్టర్ పట్టాభిగారివంటి దేశనాయకులు రైతులనుగురించి ప్రకటించిన ప్రకటన రైతులకు నిస్పృహ కల్గిస్తున్నదని, దానిని ఆయన సవరించుకోగలరని ఆశిస్తున్నాననిచెబుతూ విద్యాలయ నిర్వాహకులకు కృతజ్ఞతను తెలుపుతూ ఉపన్యాసాన్ని ముగించారు.

శ్రీ పొంకల రామచంద్రారెడ్డిగారు, శ్రీ పి రాజగోపాలునాయుడుగారు శ్రీ శ్రీరాములురెడ్డిగార్లు ఉపన్యసించాక శ్రీ నారాయణరెడ్డిగారి (ఆం. రా. కాం కార్యవర్గసభ్యులు) మరణానికి సానుభూతితెలుపుతూ సమావేశం ముగింపబడింది.

రాత్రి కాంగ్రెస్ బుర్రకథ (శ్రీ టి రాఘవరెడ్డి, బెల్లా, ఎల్లమంద, చీమకుర్తివారలచే)చెప్పబడింది.

21 తారీఖున శ్రీ గోరాగారు నిర్మాణ కార్యక్రమాలగురించి విపులంగా ఉపన్యసించారు.

22 తారీఖున శ్రీ కందుల ఓబులరెడ్డిగారు మార్క్సిజం, రైతు కూలీ ప్రజారాజ్య ఆశయాల గురించి ఉపన్యసించారు.

23 తారీఖున శ్రీ వెంకటసామినాయుడుగారు (అనంతపురంజిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు) సాంఘిక విధానంగురించి, శ్రీ గోరాగారు నిర్మాణ కార్యక్రమ ఆచరణ విధానాలగురించి. 24 తారీఖున శ్రీ పి. రాజగోపాల్‌నాయుడుగారు ఆర్థిక ప్రణాళికలగురించి, శ్రీ పి తిమ్మారెడ్డిగారు గ్రామముల నిర్మాణంగురించి మాట్లాడారు.

25 తారీఖున శ్రీ ఎ. కె స్వామి బి. ఏ. గారు సహకారసంఘములు, శ్రీ పి రాజగోపాల్‌నాయుడుగారు వ్యవసాయాభివృద్ధి. 26 తారీఖున శ్రీ రామయ్య చౌదరి బి. ఎ. ఎల్ టి. చరిత్రముగురించి, శ్రీ కె. నరసాగారు జర్నలిజాన్నిగురించి. రాత్రి (26-5-40) శ్రీ అప్పికట్ల రామమూర్తిచౌదరి హరికథ (స్వతంత్ర పోరాటం) చెప్పారు.

27 తారీఖున శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ప్రపంచంలోని పార్టీలగురించి, శ్రీ యన్. జి. రంగనాయకులునాయుడుగారు (అంతర్జాతీయ వ్యవసాయమహాసభకు వెళ్ళివచ్చిన భారతీయ ప్రతినిధులలోఒకరు)తనయొక్క అనుభవాలగురించి ఉపన్యసించారు.

— మా ప్రత్యేకవిలేఖరి

పసిపిల్లలకు

అజీర్ణము మరిరి లివరుజబ్బులు వచ్చును. ఆపైన పాండువు, కామెర, వాపు, మొదలగు దారుణవ్యాధులు కల్గును. లివరువచ్చినతర్వాత అదిపోగొట్టుకొనుటకుమందులువెతకుటకన్న బిడ్డల కజీర్ణము రాకుండ చేసికొనుటయే మంచిది. అందుకు

బాలసఖి

వాడుడు. ఇది అజీర్ణము, ఆకలి కాకుండుట మలబద్ధము, పిటివలన కలుగు జబులు, జ్వరము మొదలగు వ్యాధుల పోగొట్టి, బిడ్డలకు మంచిఆగ్ని, ఉత్సాహము, ఆరోగ్యము, బలము నొసంగును. సీసా 2—0—0

సి. ఆర్. గోపాల్‌బ్రదర్సు,

ట్రంకురోడ్డు :: :: నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును.

శతకరూ రత్నప్రభ లేహ్యం

ఆంధ్రదేశ మునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

రైతులోకం :—

రంగారాయపురం రైతుల దుస్థితి

నేటి నాగరికతా యుగం లో కోటిమానవులను హింసించుట, వారి అత్యున్నతకి సామాన్య పౌరస త్వపు హక్కులకూ కూడ భంగంకలిగేటట్లు కొందరు స్వార్థపరులు ప్రవర్తించుచున్నారంటే అదిమెంతయూ విచారకరమైన విషయం, సహింపరాని సంగతి. ప్రజాప్రభుత్వం సాగుచున్న యీ రోజులలో కూడా అక్కడక్కడ ఇట్టివి జరుగుచుండుట విచారకరమైన విషయం.

రంగారాయపురం గుళ్ళ సీతారాంపురంకు మధుర గ్రామమైయున్నది; కస్బా గ్రామమునూ ఈగ్రామమున్నూ, గుళ్ళ సీతారాంపురములోని శ్రీ సీతారామస్వామి దేవస్థానమునకు చెందిన జిరాయితీ గ్రామములైయున్నవి; ఈ దేవస్థానమునకు శ్రీ బొబ్బిలి జమీందారుగారు హెరిడిటరీ మేనేజింగుట్రస్టీ అయ్యున్నారు; యీ గ్రామం అనగా రంగారాయపురం జనాభా సుమారు 450; సుమారు 250 ఎకరముల పరిమితిగలదు.

యీ గ్రామస్థుల దరినున్న పుల్లిలచూమిడివల్లి ఎస్టేటువారి తాలూకు పుల్లిగ్రామం దాపడు 40 ఎకరముల భూముల (పూర్తిగా మెట్టభూముల) సాగు చేయుచున్నారు. ఈ భూములకు రు 200 ల వరకు శిస్తుల చెల్లించుచున్నారు;

రంగారాయపురం గ్రామం తాలూకు మెట్టభూములపైని పండే పంటలు ముఖ్యంగా వేరుశనగ అయ్యున్నది.

యిక యీ గ్రామం రైతులు, కూలీలు యావత్తు జనాభా పల్లం పంటలపైనే పూర్తిగా ఆధారపడవలసి యున్నది.

యీ పల్లం భూములు, చెరువుల పూర్తిగా వర్షాధారంపైని ఆధారపడినవై యున్నవి అందుచేతరచు పంట నష్టం సంభవించుచుండును. నాలుగు సం॥లకొక సమ్మాయు పంటపండుట దుర్లభము.

యించుమించుగా ప్రతి రైతూ, కూలీయున్నూ ఋణభారంతో నున్నారు: వేయేల, దరిద్రం, ఋణభారం, శిస్తుభారం వీర్కలేమి యీ గ్రామంలో తాండవించుచున్నవి.

యిది యిటులుండగా కస్బా గ్రామమైన గుళ్ళ సీతారాంపురం గ్రామం ముఖ్యముగా ఆ గ్రామములోని పెద్దరైతులు యీ రంగారాయపురం రైతులపై తమ అధికారమును చెలాయించుచూ, వీరి అజ్ఞానమును చేతకాని తనమును అవకాశంగా తీసుకొని వీరిని అన్నివిధముల హింసించుచున్నారు.

గుళ్ళ సీతారాంపురంలో కో-ఆపరేటివ్ స్టోర్సు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసయిటీలు కలవు; కో-ఆపరేటివ్ స్టోర్సులో యీ గ్రామంవారు ముగ్గురు మాత్రమే సభ్యులుగా కలరు; క్రెడిట్ సొసయిటీతో వీరికెట్టి సంబంధములేదు.

కాస్బా గ్రామంవారు యీ గ్రామం రైతులవద్దనుండి యీ పంపుకొని, ఆ వంతాకిని కంట్రిబ్యూషను వసూలు చేయుటలో వెనుదీయలేదు; అన్నిటికి యీ గ్రామప్రజలు తలవొగ్గుచునే యున్నారు. యీ గ్రామమునకు చుట్టుప్రక్కల మైలుదూరముపైగా బడులుకలవుగాని, యీ గ్రామంలో విద్యాసౌకర్యం యేమీలేదు.

విద్యాసౌకర్యం కొరకు యీ గ్రామం ప్రజలు సుమారు 3 సంవత్సరాలనుండి విరంతర ఆందోళన చేయుచున్ననూ, ఒక ఎయిడెడ్ యెలిమెంటరీ పాఠశాల అయిననూ స్థాపించుకొనుటకు యీ గ్రామం ప్రజలు నోచుకొనలేదు యీ గ్రామంకు ప్రత్యేకం గ్రామ కమిటీలేదు. రేషను వస్తువులందివో ప్రత్యేకం యేమున్నీలేదు. ఏవ వీటివిషయమై యెట్టి ఆందోళన చేసిననూ అరణ్యరోదన మైనది. కస్బా గుళ్ళ సీతారాంపురంకు యీ గ్రామంకు కలిసి ఒక కమిటీ యున్నది. దానిలో యీ గ్రామంకు ప్రాతినిధ్యంలేదు.

ఈగ్రామం రైయితు జమీా రైతులగుటను స్వతహాగా వారికుండవలసిన బాధలు అనగా సర్వేసెటిల్మెంటు లేనందున, జాయింటుపట్టాల వికటీయనందున చెరువులమొదలగు సీటివసతుల వసరుల మరమ్మతుల సక్రమంగా చేయబడపోవుట పంటలు పోయిననూ శిస్తురిమీషన్ యివ్వబడపోవుట, సాలాసరు రహదారులు, రస్తాలు, ఫంతలు, గోర్లలు సక్రమంగా లేకపోవుట మొదలగు బాధలటుండ సుమారు ఒక సం॥రం నుండి గుళ్ళసీతారాంపురం రైతుల కొందరితో ముఖ్యంగా పెద్దభూస్వామి బన శ్రీ రావు సత్యనారాయణరావుగారు పురవురాయుడయ్యగారితో తగాయిదాలు పుట్టినది, ఈగ్రామం రైతులు అనేక యీతిబాధలకు ప్రయప్రయాసలకు గురియగుచున్నారు. రంగారాయపురం రైతులకు కోర్టాగాళ్ళేమంటే కణుగులవాని చెరువుకు సంబంధించినవగుటను యీసమస్య నానాటికి సదరు రైతులకు చావు బ్రతుకు సమస్యగాయేర్పడినది.

కణుగులవాని చెరువు తూర్పు కొమ్ముగట్టు గుళ్ల సీతారాంపురం రైతులు ఆక్రమంగాకొట్టినది లగాయితు, అందుకు రంగారాయపురం రైతులు వప్పుకొనందునా. నీటిముంపు తీయుటకు నిరాకరించినందునా గుళ్ల సీతారాంపురం రైతులు, అందులో ముఖ్యంగా శ్రీ రావు సత్యనారాయణరావు పురవురాయుడయ్యగారు యీ క్రిందిబాధలు పెట్టుచున్నారు.

1. చిరకాలంనుండి కణుగులవాని చెరువు గర్భంలోని తమ్మవనైరా మొక్కలను చెల్లను అనుభవించుచున్న రంగారాయపురం రైతులను ఆటంకపరుస్తూ చెరువులోని నీటిమాత్రమే వాడుకొనుటకు రంగారాయపురం రైతులకు హక్కుకలదని చెప్పుచూ, దరి భూములలోని గుళ్ల సీతారాంపురం రైతులందే వాటి ననుభవించే హక్కుకలదని చెప్పుట.

2. రంగారాయపురం నుండి సీతారాంపురం. తలతంప గ్రామములకు వెళ్లే రస్తాలుగుండా మనుష్యలను పశువులను, బళ్లను పోనీయకుండా ఆటంకపరుస్తూ యేదో నెపంపయిని రంగారాయపురం పశువులను బందిల దొడ్డిలో పెట్టుట

పి. పుండరీకాక్షాచారి,
ఉపాధ్యక్షుడు, ఆం. రా. కిసాన్ కాంగ్రెస్.

3. సీతారాంపురం కో-ఆపరేటివ్ స్టోర్సులో ఆహారం, కిర్సనాయిలు, బట్టలు, పంచదారవగైరా రేషను వస్తువులను రంగారాయపురం రైతులకు సక్రమంగా పంచియివ్వకుండుట.

4 కొంతమందిని బెదిరించుకుని అక్రమమైన దావాలను కేసులను బనాయింపు చేయుట.

యీ సంవత్సరం యింతవరకూ వర్షములులేక పశువుల త్రాగుటకు నీరు యెచ్చటనూ లేనందున, దగ్గరలో నున్న తలతంపర కోనేటికి రంగారాయపురం రైతులు కణుగులవాని చెరువు గర్భంగుండా పశువులను తోలుచుంటే శ్రీ రావు సత్యనారాయణరావుగారి కంబార్లు, వారి అనుచరబృందం ఆటంకపరచుచున్నారు. రాజ మార్గములగుండా సంతలకు వగైరాలకు తోలుకొని పోవుచుండగా వాటిని త్రిప్పివేసి బందిలదొడ్లలో పెట్టుచున్నారు. శ్రీ సత్యనారాయణరావుగారు స్టోర్సు ప్రెసిడెంటుగా యెంతసిరంకుశంగా ప్రవర్తించుచున్నారో, ఒక సం॥కు పైగా జరగవలసిన వార్షిక సమావేశం, స్టోర్సు నూతన డైరెక్టరు మండలి యెన్నికలను యెటుల యిష్టం వచ్చినటుల వాయిదా వేయుచున్నారో, వారు వదవీ వ్యామోహంతో మిగిలిన డైరెక్టర్లను లేయిలోవి చెనుకుని, రూల్సుకు వ్యతిరేకంగా స్టోర్సు వ్యవహారములు యెటుల నడుపబడుచున్నవో ప్రస్తుతం స్టోర్సు కో-ఆపరేటివ్ సొసయిటీస్ ఆక్టు 38 వ సెక్షను క్రిందవిచారణజరుపబడుచుండుటే నిదర్శనము. యీ విషయములో కో-ఆపరేటివ్ డిపార్టుమెంటువారు త్వరలో తగు యేర్పాట్లు పుత్తరవులు జారీచేసెదరని ఆశించుచున్నాను.

రంగారాయపురం గ్రామస్థులపై అక్రమమైన కావేషపహించి శ్రీ సత్యనారాయణరావుగారు పెంపాగుండవలన గ్రామస్థుడు శ్రీ మక్కరామినాయుడు అనే ఆసామిని లేవదీసి శ్రీ యినమల లక్ష్మన్నాయుడు అనే ఆసామిపైని దావావేయించినారు.

రంగారాయపురం గ్రామం పేరల అప్పలస్వామి అనే ఆసామీని చేరదీసి చెయిలోపు చేసుకొని రంగారాయపురం గ్రామస్థుల కొందరిపైని క్రైండోవరు కేసు బనాయింపు చేసినారు. దావాలు తంటాలవలన అవపునరంగా మిక్కిలి బీద ప్రజలైన రంగారాయపురం రైతులకు రు 4000ల వరకూ ఖర్చు సంభవించుట, దావాలలోనూ తంటాలలోనూ తిరుగుటవలన కొంత పంటనష్టం, ప్రయాస కలుగుట సంభవించినది. యీ సందర్భంలో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసయిటీకికూడ శ్రీ సత్యనారాయణ రావుగారే అధ్యక్షులగుటను, దానివలనకూడ రంగారాయపురం ప్రజలకు యెట్టిలాభం, సదవకాశం జరుగలేదని, జరుగబోదని తలంచుట పొరపాటుకానేరదు.

యీ గ్రామం రైతులను చులకనగా చూస్తూ వారిలోకవ అవకాశంగా తీసుకుని వారినటుచులకు యిప్పుడేకాదు, పూర్వంనుండీ గుళ్ల సీతారంపురం లోని పెద్దలు యెప్పటికప్పుడు తయారగుచునే యున్నారు. యీ పెద్దల మనః ప్రవృత్తి చుట్టుప్రక్కల గ్రామముల ప్రజలపైగూడ యుంటె;

నీటి తగాయిదాల విషయమై బొబ్బిలి యెస్టేటు వారికి, పుద్యోగస్తులకు రంగారాయపురం రైతులు యెంతమొర పెట్టుకున్ననూ లాభం లేకపోయినది. ప్రస్తుతం బొబ్బిలి యెస్టేటు రాజాంతాలేదారు దేవస్థానం యక్సుపూవర్ వైజరు శ్రీరావు సీతారామస్వామిగారికి కూడ కణుగుల వాని చెరువు గర్భంలోని ముంపుపు భూములలో భూములుండుటను, శ్రీ రావు సత్యనారాయణరావుగారు, సదరు సీతారామస్వామిగారు, దాయాదులగుటను యెస్టేటులో రైతులకు న్యాయందొరికే సూచనలగు పడుటలేదు. అవసరమైతే యెస్టేటు పుద్యోగులు శ్రీరావు సత్యనారాయణరావుగారి పక్షంలోనే సహాయంచేస్తారు. కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకార్యదర్శి (దీనికి శ్రీ సత్యనారాయణరావుగారు అధ్యక్షులు) అప్పటి దేవస్థానం రెవిన్యూ ఇన్స్పెక్టరు శ్రీ వి. లవ్వల నరసింహాచారి గారు శ్రీ రావు సత్యనారాయణ రావుగారు యితర సీతారాంపురం రైతులతరఫున పోలీసువారు దాఖలుచేసిన కేసులో సాక్ష్యమిచ్చినారు. (ఈ కేసు కొట్టివేయబడినది.)

కణుగులవాని చెరువు గర్భంలోని భూముల ముంపుడు భూములని చెప్పుటకు అనేక నిదర్శనము లున్నవి.

యింక మిగిలిన యీతి బాధలగురించి రంగారాయపురం రైతులు హొంఆరాం రెవిన్యూ ఇన్స్పెక్టరుగారికి, పాలకొండ తహస్సీలుదారువారికి, పార్వతీపురం సబుకలెక్టరుగారికి, పాలకొండ వియోజక వర్గంనుండి యెన్నుకోబడిన శ్రీ పాలవలస సంగం నాయుడు M. L. A. గారికి, తుదకు అప్పటి రెవెన్యూమంత్రి శ్రీ కళావెంకటరావు గారికి వర్జీనమ్మకు వారికి మహజర్లు సమర్పించుకొనిరి. కాని పర్యవసానం యేమిటైనదీ తెలియదు. ఒక్క రెవెన్యూ ఇన్స్పెక్టరుగారు మాత్రం యీ గ్రామం వచ్చి రంగారాయపురం ప్రజల యిక్కట్లు కొంతవరకునూ తీర్చుటకు దర్యా తీసుకుందుమని చెప్పిపోయిరి. వారుకూడ యేమి దర్యా తీసుకొన్నారో యింతవరకూ తెలియదు. శ్రీ రావు సత్యనారాయణరావుగారు బలవంతులు, ధనవంతులు, యెస్టేటు, ప్రభుత్వ పుద్యోగస్తులతో, ముఖ్యంగా రెవెన్యూ, పోలీసుపుద్యోగస్తులతో అత్యంత స్నేహం. పరుకుబడి పుండుటచే తమకు యెట్టి న్యాయం జరుగలేదని రంగారాయపురం రైతులు చెప్పుచున్నారు.

కాబట్టి ప్రభుత్వంవారు, బొబ్బిలి జమీందారువారు సమగ్రమైన విచారణ జరిపి, రంగారాయపురం రైతుల కా॥ యీ క్రింద విదారించిన కనీస కోర్కెలను, హక్కులనైననూ, రక్షించగలరని ఆశించుచున్నాము.

1. కణుగులవాని చెరువు గర్భం, నీటి హక్కులను సదరులకు అసందిగ్ధంగా డిక్లేర్ చేసి వాటిలో యెన్నడూ గుళ్లసీతారాంపురం రైతులు జోక్యం కలుగచేసుకోకుండా పుత్తరవులు జారీచేయించవలెనసిన్ని.

2. రంగారాయపురం ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా యేర్పాటుచేసి, ప్రత్యేకం గ్రామకమిటీ నిర్మయించి, సదరు గ్రామం కా॥ రేషను వస్తువుల పంపకం ఆ కమిటీకే వప్పగింత చేయించవలెనసిన్ని. ఒకవేళ అట్లు యేర్పాటు చేయుటకు వీలుకాని పక్షంలో, గుళ్ల సీతారాంపురం రంగారాయపురం గ్రామములకు యేకంగానున్న కమిటీలో రంగారాయపురం గ్రామస్థులకు తగిన ప్రాతినిధ్యం యిచ్చి, సదరు ప్రతినిధులకు రేషను వస్తువుల పంపకం, రంగారాయపురం గ్రామం పంట అజమాయిషీ వగైరాలను వప్పగింత చేయవలెనవిన్నీ.

3 రంగారాయపురంగ్రామం రైతులు, ప్రజలు, పశువులు, రహదారులు వగైరాలకు యెట్టి ఆటంకం లేకుండా అందరితోపాటు సమానంగా వాడుక చేసుకొనుటకు అడ్డుకలుగ చేయుచున్న గుళ్ల సీతారాంపురం రైతులు ముఖ్యంగా శ్రీరావు సత్యనారాయణరావుగారు వారి అనుచర బృందమును వారించుచూ పుత్తరవుల జారీ చేయించవలెనసిన్ని (లేనియెడల వ్యవసాయంకు దెబ్బతగులును).

4. గుళ్ల సీతారాంపురం కో-ఆపరేటివ్ స్టోర్సు

—తరువాత 10 వ పేజీలో

★ ★ ఆషామాషీ ★ ★

—కోలనార్

'కోపంలోగూడ సత్యమునే పలించావు' అని పోతన సినిమాలో భార్యను అభినందించాడు.

సత్యహరిశ్చంద్రుడు అన్ని యుగాలలోనూ వుండారు - వారు అందరి అభినందనలు పొందుతారు. తాత్కాలికముగా, స్వార్థచింతనముదృష్ట్యా, కష్టదాయకంగా, నష్టకరముగ కనిపించినా, సత్యమును వీడని వారే సర్వజన ప్రీతిపాత్రులౌతారు.

యే కాలంలోనైనా సత్యము సత్యమే.

చంద్రమౌళిగారి పర్యటన, గుంటూరులో జరపదానికి లారీలలో లాఠీసాయంపహారాగాని, సభలో గల్లా ప్రయత్నాలుగాని రెండూ సంతోషదాయకంగాలేవు.

• • •

"నైజాం, కాశ్మీర్ రాజుల రాజ్యాలు మార్చుకోవాల"ని అఖిలభారత సంస్థాన ప్రజామండలి రాత్కాలికార్యదర్శులు డాక్టర్ పట్టాభిగారి ఛలోక్తియుతమైన హితోక్తి!

'దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులేనోయ్' అన్నారు అప్పారాయ పండితుడు!

రాజ్యాలు మార్చుకోవటమంటే యీ మనుషులను మార్చుకోవటమేగా?

రాజాలే నష్టకా అవిపిస్తున్న యీ రోజులలో ప్రజల ప్రసక్తిలేకుండా 'రాజ్యాలు' మార్చుకోవాలని 'సంస్థాన ప్రజాపతి' ఛలోక్తిగానైన హితోక్తిచేయటం మంచిదిగాదు.

• • •

గుంటూరుజిల్లా కాంగ్రెసు జనరల్ బాడీ మీటింగు జరిపించాలని రిక్విజిషన్ మీటింగునోటీసు యిచ్చారట 29 మంది సభ్యులు సంతకాలతో!

ఇది బలాబలాలకు తొలిపరీక్షట! రెండోది రాష్ట్ర కాంగ్రెసు సంఘం మీదకుదాడి జయిదుచేరటమట! దీనికి ప్రయత్నములు జరుగుతున్నాయటలేండి."జిల్లా బోర్డుల, మునిసిపాలిటీలకు కాంగ్రెసు అభ్యర్థులను సెలెక్టుచేయటం కార్య సంఘాంచేతుల్లోగాక, ముగ్గురో, అయిదుగురో వుండే సెలెక్ బోర్డుకు కివ్వాలట! ఈ మార్పు తీసుకరావటానికి రిక్విజిషన్ సంతకాలు జరుగుతున్నాయట!

డెమొక్రసీ, డెమొక్రసీ అని పైకి అంటూనే, ముగ్గురో, ఐదుగురో వ్యక్తులచేతులలోనే అంతా అధికారం వుండాలనటం యే డెమొక్రటిక్ సూత్రమో!

బహుశా యిదృష్టితోనే గాబోలు 1939 లోనే డాక్టర్ ప్రస్తాని పట్టాభి పునచేశముపైనే, అంతవరకు అమలులోవున్న సెలక్ బోర్డులను రద్దుచేసి వర్కింగ్ కమిటీకే ఆ బాధ్యతలు నిర్వహించాలని శాసించారు. అదే నీతానికి సరియైన ధర్మశాసనం. తాత్కాలికంగా నాకు పువయుక్తంగా లేనంతమాత్రాన యెల్లరకు ప్రయోజనకరమగు ధర్మశాస్త్రాన్ని యెలా తిరస్కరించటేనో. అన్నీ యిదిగూడ, కాపీ బజారుపోతరు ఫుస్తాంపే ఆస్పిరిట్ సర్వించుటలేదు.

★ సరిపడని సంగతులు ★

- ఆంధ్రవిద్యార్థి కాంగ్రెస్‌లో విచ్ఛిన్న శక్తులు
- బి అండ్ సి సమ్మెలో అభివృద్ధి నిరోధకశక్తుల ప్రాబల్యం
- ఉపాధ్యాయుల ఆందోళనపద్ధతి మారవలెను

యస్. యస్. ఆర్.

ఏలూరులో గత నెల 4 తేదీ జరిగిన ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గసమావేశముకో 400 మంది విద్యార్థి ప్రతినిధులచేత ఎన్నుకోబడ్డ వి. వి. యం. శివశంకర మనే కార్యవర్గ సభ్యుడ్ని తొలగించ మని ప్రతిపాదించడం అనుచితం. ఆ జిల్లా విద్యార్థి కాంగ్రెస్ అతడ్ని తీసివేయమన్నదని వారివాదన. అసలు నంద్యాల సమావేశములో జిల్లాలవారిగా, జిల్లాల ప్రతినిధులచేత కార్యవర్గం ఎన్నుకోబడలేదు. మహాసభకు వచ్చిన ప్రతినిధులందరిచేత ఆ కార్యవర్గం ఎన్నుకోబడ్డది. అందుచేత శివశంకరం ఒక కార్యవర్గ సభ్యుడైయున్నప్పుడు ఒక జిల్లా విద్యార్థి కాంగ్రెసు అతడ్ని తీసివెయ్యమని ఎట్లా సూచించగలదు? దాన్నిబట్టి శివశోలి కార్యవర్గసభ్యుడైనవాడ్ని తొలగించమని యస్. వి. యస్. ప్రసాదరావుగారు ప్రతిపాదించడంలో ఔచిత్యమెంతమాత్రముందో ఆలోచించండి. అది విరావముగా ఆలోచించనిదే ఏ చర్య తీసుకోనుటకు వీలుపడదని అధ్యక్షుడు న్యాయదృష్టితో అంటే, ఆ కార్యవర్గంమీద కోపపడి బయటకు వెళ్ళిపోయి ఆరుగురు సభ్యులతో (అసలు కార్యవర్గంలో 26 మంది సభ్యులున్నారు.) ఒక పోటీకార్యవర్గాన్ని ఏర్పరచడంలో వారి విచ్ఛిన్నకర మైనకి ప్రవృత్తులవుతున్నారేగాని, వారి కెంతమాత్రము సంఘపురోభివృద్ధిమీద కాంక్షవున్నట్లులోచదు. పదవులకొరకు ప్రాకులాడడమేవారి విధానంగా తోస్తున్నదిగాని విద్యార్థి హక్కులకోసం పోరాడడమనే ఆలోచన వారికేకోశానవున్నట్లు కనిపించదు. సంఘాన్ని అభివృద్ధి పరచి దేశం క్లిష్టదశలోవున్న యీ సమయంలో ప్రజలలో అశాంతి ప్రబలి, ప్రజలకు రక్షణలేని యీ తరుణంలో వారికి ఎలా సహాయపడదామనే పట్టుదలకు బదులు చిల్లర జగడాలతో సంఘంలో చీలికలుతెచ్చి, సంఘాన్ని ఛిన్నాభిన్నం చేస్తూ వ్యక్తిస్వార్థపరత్వతకు పాటుబడుటలో పట్టుదం జూపుతున్నారు. యిది మన జాతీయ విద్యార్థి జీవితానికే కళంకమయినపని.

ఊరకనే చీలిపోవడమేగాదు - ప్రత్యేకంగా మహాసభనుగూడా తెలంగిలో జరుప ప్రయత్నాలుచేశారు. యీ చీలికలసంగతి ఏమీబయటపెట్టకుండా తృతీయ మహాసభలు తెలంగిలో జరుగుతవని పత్రికల్లో ప్రకటనలు చేస్తే చాలామంది విద్యార్థులు మభ్యపోయి అదే అసలు విద్యార్థికాంగ్రెస్ అనుకుంటారనుకొన్నారు. ఆపోటీ బూటకపు కార్యదర్శి శర్మ యీ విధంగా ప్రకటనలు చేయడం విద్యార్థులను, ప్రజలనుకూడా వచ్చిమోసం చేయడమవుతుంది గాని పెద్దమనిషితన మనిపించుకోదు.

యింతటితో గాకుండా రికార్డులు తెమ్మని కార్యదర్శి కృష్ణాగారిపై దౌర్జన్యచర్యలు జరుపబూనారు, శర్మతదితర విచ్ఛిన్నకులు. యివి రాజకీయాంలో పనిచేసేవారు చేయవలసినపనిగాదు. యివి రౌడీ చర్యలవుతవిగాని, సంఘసేవకులు చేయాల్సిన పనులుగావు.

యీమధ్య యింకొక ప్రకటన ముదుకోలులో జారి ఆశ్చర్యంవద్దాను ఆ శర్మ మోసానికి. 1-6-47 తేది ముదుకోలులో రాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ ఆఫీసు ఎల్లవల్లెనుండి తెనాలికు మార్చబడిందని, ఉత్తరప్రత్యుత్తరాలు తెనాలికు వ్రాయాలని ప్రకటించారు. ఎల్లవల్లె ఎ. ఎస్. ఆర్. కృష్ణా (కార్యదర్శి)గారి స్వగ్రామం తప్పితే యీ బూటకపు కార్యదర్శి శర్మగారికేమీ సంబంధంలేదు. ఎల్లవల్లెనుండి యీ మధ్యనే ఆఫీసు గుంటూరుకు మార్చినట్లు కృష్ణాగారు ప్రకటించారు. టి కె ఆర్. శర్మ విద్యార్థులను మోసంచేసి ఉత్తరప్రత్యుత్తరాలను జరపాలని ఎల్లవల్లెనుండి తెనాలికు మార్చినట్లు ప్రకటించారు. యిటువంటి మోసగాళ్ళను, సంఘద్రోహులను యింకా విద్యార్థికాంగ్రెసులో వుంచితే కీడుతప్పదు. కాబట్టి వారిని వెంటనే తొలగించి సంఘగౌరవం కాపాడటం విద్యార్థికాంగ్రెస్ విధియైవున్నది.

విద్యార్థిసోదరులు యీ మోసపు చర్యలను గుర్తించి, తెనాలిలో ఆఫీసులేదని, ఆశర్మ కార్యదర్శిగారని, ఆ గంగిరెడ్డిఅధ్యక్షుడు గాదని తెలుసుకొన కోరుచున్నాను. యీ విషయమై రవీంద్రవర్మగారి ప్రకటన స్థలాంతరమున చూడగలరు.

• • •

మద్రాసు బకింగ్‌హామ్ కర్నాటిక్ కార్మికుల సమ్మె యిప్పటికి 83 రోజులు జరిగింది. ప్రభుత్వం ఒక రాజీపద్ధతిని సూచించినా యింకా జరుగుతూనేవున్నది. సభలు, సమావేశాంలో ప్రసంగించగూడదన్న ఆంక్షనిషేధాలను ధిక్కరించి బహిరంగసభలో ప్రసంగించడం, అరెస్టుగావడం అందరకు తెలిసిందే. యీ మధ్య వారి రౌడీ చర్యలు, వారవలంభించే విధానంచూస్తే సమ్మె చేయు కార్మికులు నిజంగా వారి హక్కులకోసం పోరాడుతున్నారా, లేక ప్రభుత్వాన్ని అపకీర్తిపాలు చేయాలని సమ్మెచేస్తున్నారా అని అనుమానమేస్తున్నది. ప్రభుత్వం ఒక రాజీపద్ధతి సూచించిన తర్వాతగూడా సమ్మె ముగించకుండడంలో ఏమాత్రం వారు విజ్ఞత ప్రదర్శించడంలేదనే చెప్పాలి. ఆ సంఘాధ్యక్షుడు సుసర్ల సూర్యప్రకాశరావుగారి ప్రకటనచూడండి యదార్థం బయటపడుతుంది. సమ్మె కొనకు ఎవరో అభివృద్ధి నిరోధకుల ప్రోత్సాహంపై జరుగుతున్నదని స్పష్టమవుతున్నది. సూర్యప్రకాశరావుగారు సమ్మెముగించి పనిలోచేరమని కార్మికులను కోరుతూ 2 తేది యీ ప్రకటనచేశారు. "కార్మికులలోని దుర్భరస్థితిని అవకాశంతీసుకొని యీ సమ్మె కాలనిర్ణయంలేకుండా యింకా సాగుతూనేవుండేలాగ చేయడానికి ప్రయత్నిస్తున్నారు.........మనం ప్రభుత్వపరతులను ఆమోదించనమీదట సమ్మెనుసాగించడం నిరర్థకం-హానికరంకూడా. మనం ఎటూ నిర్ణయించుకోలేకపోవడం మూలంగా ప్రజలుకూడా మనపట్ల సానుభూతికోల్పోతున్నారు........మిమ్ములను సమ్మెసాగించవలసిందని సలహాలయిచ్చే వారిమాటలను మీరు పాటించకండి. అలామీకు సలహాచెప్పేవారెవరూ ప్రజానీకానికి బాధ్యతవహించరు" అని ఆయన ప్రకటించారు. యింకాగూడా సమ్మెముగించకపోతుంటే తన అధ్యక్షస్థానానికి రాజీనామా యిస్తానన్నారు. యీప్రకటనే చెప్తుంది వారు యింకా సమ్మెచేయడంలో ఎంతన్యాయముందో. యిప్పటి సమ్మెల స్వరూపాలంతా యీ విధంగా వుంటున్నవి. వీటినణచేమార్గంలేదా?

• • •

యీ మధ్య నెల్లూరులో జిల్లా వుపాధ్యాయుల మహాసభ జరిగింది. ఆరోజు సాయంత్రం వుత్సవం గూడా వుండినది. ఆరోజ్ల పొరుగువారు పెద్దగా కేకలు వేస్తూ ఆ వుపాధ్యాయులు వుత్సవంతో వెళ్ళుతుంటే మన విద్యా విలువ ఎంత అధోగతిపాలవుతున్నదో అనిపించింది. వుపాధ్యాయులంటే పల్లెల్లో చాలా గౌరవంగాచూడబడతారు. గ్రామల్లో చదువుకున్నవాడంటే సాధారణంగా బీదవంతులే వుంటారుగాబట్టి వారంటే ప్రజలకు గౌరవమెక్కువ. అలాంటప్పుడు ప్రతిపల్లెనుండి ప్రజలనుండి ఆందోళనచేయించవచ్చు. దానికి ఎక్కువ విలువ, ఎక్కువబలం వుంటుందిగాని. జిల్లాలో ఎక్కడో ఒక దగ్గరచేరి రచ్చలు రాపిళ్లచేయడం ఏమంతపలుబుగా కనిపించడంలేదు. వీరు యీ విధంగా ప్రవర్తించినందువల్ల అసలు విద్యంటేనే చులకనగాచూడబడుతుందేమోనని నాభయం. అంతేగాని వారిపట్ల వారి వుద్యమంపట్ల సానుభూతివుండదనిగాదు. ప్రతిపల్లెనుండి (సమ్మెబెదిరింపులేకుండా) ఆందోళన లేవదీస్తే ఎక్కువ ఫలితముంటుందని, వారికష్టాలు వెంటనే నెరవేరగలవని ఆ విధానాన్ననుసరిస్తే గౌరవప్రదంగావుంటుందని, ఆ పద్ధతిని అనుసరించమని కోరుతున్నాను.

రాష్ట్రవిద్యార్థి కాంగ్రెసు వ్యవహారాలు

అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. రవీంద్రవర్మగారు ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ వ్యవహారాలపై ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసు ఏలూరు కార్యవర్గ సమావేశమునందును తదనంతరము కొంతమంది కార్యవర్గసభ్యుల ప్రవర్తన నాకు మిక్కిలి ఆశ్చర్యము కలిగించినది. అట్టిచర్యలు నాకు చాలా బాధాకరము. ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసు ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ ఎ. ఎస్. ఆర్. కృష్ణగారి రిపోర్టుమూలంగా, ఏలూరు సమావేశములో అధ్యక్షులవారి రూలింగుకు అసమ్మతిగా 6 గురు సభ్యులు వాకౌట్ చేసి మరల ఒకచోట సమావేశమై తమకయిష్టమైన కార్యనిర్వాహకుల నెదిరించి వేరే కార్యనిర్వాహకుల ఎన్నుకున్నట్లు తెలియుచున్నది. ఆ 6 గురు సభ్యులు అధ్యక్షునిగాఎన్నుకొన్న శ్రీ గంగిరెడ్డిగారు నాకేసమాచారమును తెలియచేయలేదు. అయినప్పటికి ఇరుపురివాదనలు వినవిచ్చగించి ప్రధానకార్యదర్శిగారికిన్ని ఏలూరు సంఘటనలలో ప్రముఖపాత్ర వహించినట్లు తెలియవచ్చిన శ్రీ యస్. వి. యస్. ప్రసాదరావుగారికిన్ని 21 వ తేదీకిముందుగా కలుసుకొనవలసినదిగా తంతులుపంపియుంటిని ప్రధాన కార్యదర్శిగారుమాత్రము వచ్చినారు. కాని యస్ వి యస్. ప్రసాదరావుగారు రానంగీకరించినప్పటికివచ్చియుండలేదు. కావున నేను రాష్ట్రఅధ్యక్షుల రూలింగు తప్పొప్పులమునుగూర్చి ఆలోచించదలచలేదు. వారు తప్పుగాదలచిన అధ్యక్షుని రూలింగును వారే సరిదిద్దుటకు ప్రయత్నించిన విధానమే ప్రస్తుతసమస్య. ప్రస్తుత కార్యనిర్వాహకులపై వారికి తదితర ఫిర్యాదులనేకములుండవచ్చును. అయినప్పటికి కార్యకారుక సేవకులైనవారు ఈవిషయమును అఖిలభారత విద్యార్థికాంగ్రెస్ కార్యవర్గముకుగాని లేక అధ్యక్షులకుగాని తెలియపరచియుండవలసినది. అట్లుగాక సక్రమ విధానమునను సరించుటకు బదులుగా సర్వహక్కులను భుక్తముచేసుకొని ఇచ్చవచ్చినట్లు వ్యవహరించుటకేమాత్రము అధికారములేదు. శ్రీ గంగిరెడ్డి టి. కె. ఆర్. శర్మ మున్నగువారు తెలంగిలో మరియొక మహాసభను జరుపనుద్దేశించుచున్నట్లు తెలియుచున్నది. నా వుద్దేశము ప్రకారము వారు అవలంభించు విధానము నిబంధనావళికి వ్యతిరేకము. విద్యార్థి సంఘము విచ్ఛిత్తికి మార్గము. కాన గుంటూరులో జరుగబోవు మహాసభలకు నేనధ్యక్షత వహించదలిచియుండుకుంటిని. రాష్ట్రములోని వివిధజిల్లా స్థానికసంఘములనుండి మహాసభ ప్రతినిధుల ఎన్నికల విషయమై ఎట్టి ఫిర్యాదులైనను కార్యాలయమునకు చేరినవాయని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని అడిగి తెలుసుకొనియుంటిని. వారు గుడివాడ, బందరు బెజవాడ నుండి మాత్రమే ఫిర్యాదులు వచ్చినవని తెలిపియుండిరి. ఈ ఫిర్యాదులు నాకుగాని రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గమునకుగాని రాష్ట్రమహాసభలకు ముందుగా తెలియపరచవచ్చును. నేను ఫిర్యాదులను న్యాయముగా విని వారికి న్యాయము చేకూర్చగలనని హామీయిచ్చుచున్నాను. కాన తెలంగి మహాసభలను మానుకొని గుంటూరు మహాసభలకు హాజరు కావలసినదిగా మరల నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వారనుసరించిన వక్రవిధానము సరిదిద్దుకొనుట కిదియే మార్గము. అర్థరహితమైన అట్టి చీలికలు విద్యార్థి వుద్యమాభివృద్ధికి ఎంత హానికరమో గమనించవలసినదిగా నేను విజ్ఞప్తిచేస్తున్నాను. సర్వకాల సర్వావస్థలయందు మనమందరము ఒక్కటిగా మెలగాలి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యవర్గ సమావేశం 20 తేదీ దిగువమాఘంలో

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సమావేశం తే 20-6-47 పగలు 10 ఘంటలకు చిత్తూరుజిల్లా దిగువమాఘంలో ఆంధ్రరైతాంగ విద్యాలయమందు జరుగును.

చర్చనీయాంశములు.

(1) మునిసిపల్ యెన్నికలు (2) జిల్లాబోర్డుల రద్దు వాపసువిషయం (3) రాష్ట్రసంఘ సభ్యత్వ రాజీనామాలు (4) దేశీయకాంగ్రెసు సత్యాగ్రహం (5) కార్యదర్శి ప్రవేశపెట్టు యితరవిషయాలు.

కందుల, ఓబులరెడ్డి.
ప్రధాన కార్యదర్శి.

షరా: దిగువమాఘం వెళ్లుటకు చిత్తూరులోదిగాల. రైల్వేస్టేషన్‌వద్ద 19, 20 తేదులందు వాలంటీర్లు వుందురు.

వార్తలు.

పశుసంపద నభివృద్ధిపరచుటకు ప్రతి పల్లెలో పశువుల అభివృద్ధికేంద్రాన్ని స్థాపించ ప్రభుత్వం ఆలోచిస్తున్నదట.

• • •

"ఆంధ్రవిద్యార్థి"అనే పక్షపత్రిక తెనాలినుండి జూలైలో ఎ. ఎస్. ఆర్. కృష్ణాగారి అధ్యక్షతన, కొనరాజు అమ్మయ్యగారి సంపాదకత్వాన వెలువడుతుంది. ప్రజాస్వామిక రైతుకూలీ ప్రజారాజ్యాశయాన్ని విద్యార్థి ప్రపంచంలో ప్రచారంచెయ్యడమే యీ పత్రిక ప్రధానోద్దేశమట.

• • •

యిటీవల మద్రాసు మంత్రులు నెలకు 15 వందల రూపాయలు తీసుకొంటుండినారు. యీ మంత్రివర్గంలో ఒక్కొక్కరు 850 రూపాయలు తీసుకొనుటకు నిశ్చయించారు.

• • •

మద్రాసు శాసనసభాసమావేశం ఆగస్టు ఆఖరులో జరుగుతుందట.

మద్రాసు కార్మికసంఘాధ్యక్షుడు, మద్రాసు బి. అండ్ సి. మిల్లుల సమ్మెనాయకుడైన శ్రీ ఆంథోని పిళ్లై నిషేధాజ్ఞను ఉల్లంఘించి బహిరంగసభలో ఉపన్యసించిన నేరానికి అరెస్టు చేయబడినారు.

మంత్రులకు సలహాలు

సరిగ్గాపనిచేయడంలేదని కొన్ని గ్రామసంఘాలను రద్దుచేస్తున్నారు. దాగా సేవుఁదికాని అట్టిసంఘ కార్యవర్గాన్ని వెంటనే యెన్నికలద్వారా భర్తీచేయడం ఉత్తమపద్ధతి.

• • •

జిల్లాబోర్డులు, మున్సిపాల్టీలలో పాతఅధ్యక్షులే తిరుగా రావాలనే భ్రమతో యెన్నో అనవసరకార్యాలు చేస్తుంటారు. కావున అలాటి అవకాశంలేకుండా వుండాలంటే ఒకదఫా అధ్యక్షులుగావచ్చినవారు మరుటరంలో రాకూడదు అని చట్టంసవరించడంమంచిది.

• • •

కోఆపరేటివ్ ప్రాతిపదికపై సమిష్టి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, కనీసం తాలూకాకొక గ్రామమైనా మచ్చుకు ఏర్పాటుచేస్తే బాగుంటుంది.

• • •

రైతులవద్ద కొనుగోలుచేసేధాన్యానికి ముమ్మందు ఎప్పుడైనా బోనసుయిచ్చేయడం. వెనక జనవరి 1 నుండి అమ్మిన వారికిగూడ బోనసు యివ్వబడును అని ప్రకటిస్తే అధికార్ల ప్రమేయమేలేకుండా ధాన్యం సులభంగా విడుదల కాగలదు.

• • •

పెద్దప్రాజెక్టుల సంగతి అలావుంచి, చెరువులు కాల్వలు సంవత్సరమునకు యింతమొత్తం అని వీటి పనులక్రింద ఆలాట్‌చేస్తూ పని చేయిస్తే అధికాహార ఉత్పత్తికి ఉపకరిస్తుంది.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Poodurari St. & 99 Thipparajavari St., Nellore